ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 118 పేజీలు: 12 వెల: 6.50

పిఓకె ప్రజలు మనవాళ్లే: రాజ్‌నాథ్

ట్రంప్‌నకు న్యూయార్క్ కోర్టు షాక్!

9లో

# సీమను రతనాలసీమ చేస్తా

- పది రోజుల్లో కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభం
- 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి
- బిసిలే పార్టీకి వెన్నెముక
- మహానాడు ముగింపు సభలో సిఎం చంద్రబాబు



కడపలో మహానాడు ముగింపు సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

రాయలసీమను రతనాల సీమగా మార్చి రాష్ట్రానికి మణిహారంగా మారుస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. గత పాలకులు రాయలసీమను రాజకీయ అవసరాలకు వాడుకున్నారని విమర్శించారు. కడపలో గురువారం మహానాడు ముగింపు సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నామని చెప్పారు. సీమ అభివృద్ధికి తమ వద్ద పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని ఇందులో భాగంగానే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేసి, కడపలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి హార్టికల్చర్ హబ్‌గా మార్చి అన్ని విధాల అభివృద్ధి చెస్తామని హామీ ఇచ్చారు. పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని మొదటి దశలో రూ 4500 కోట్లతో పనులు పూర్తి చేస్తామని తద్వార మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ముందు చూపుతోనే ఇక్కడ త్రాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని తమ హయాంలోనే ప్రాజెక్టులన్నీ పూర్తి చేశామని పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి సీమలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని స్పష్టం చేశారు.
2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని తాము గెలిచిఉంటే రాష్ట్రానికి ఇలాంటిపరిస్థితి వచ్చేదికాదని అభిప్రాయ పడ్డారు. అభివృద్ధి అనేది వైకుంఠపాళి కాకూడదని అన్నారు. జగన్ పాలనలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వారికి అండగా ఉంటామని వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టుతీసుకొచ్చి వైఎస్సార్సీ నేతలు భూదందాలకు పాల్పడ్డారని తాము అధికారంలోకి వచ్చాక చట్టాన్ని రద్దు చేశామని వచ్చే మహానాడు నాటికి భూసమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపుతామని హామి ఇచ్చారు. ఉగ్రవాదం అనేది చాలా ప్రమాదకరం అని ఆర్థిక ఉగ్రవాదులు అంతకంటే ప్రమాదం అని దీని వలన నష్టపోతామని సిఎం తెలిపారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని జగన్‌పై నిప్పులు చెరిగారు. అన్న క్యాంటిన్‌లను మూయించి పేదల పొట్టకొట్టిన వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఉద్యోగులను అవమానాలకు గురిచేసి వారి పిఎఫ్ డబ్బులను కూడా ఇతర అవసరాలకు మల్లించాడని ధ్వజమెత్తారు. అటవీ భూమలు ఆక్రమించడంతో పాటు ల్యాండ్, శ్యాండ్, మైన్స్‌ను దోచేశారని ఓబులాపురం ఘనులను దోచిన మాఫియా జైలులో ఉందని తెలిపారు.
ఎన్నో సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకెళుతున్నామని విధ్వంసం అయిన రాష్ట్రాన్ని నిలబెట్టి అభివృద్ధి సంక్షేమం సంపద దృష్టిపైనే దృష్టి పెట్టానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు జనసేన, బిజెపి కూటమి ఏర్పాటు చేసి ముందుకెళుతున్నామని పాలన ఎలా ఉండాలో చెప్పిన కేస్ స్టడి తమ పార్టీది అయితే, పార్టీ ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహారణ వైఎస్సార్సీ ఒక కేస్ స్టడి అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి అమ్మడి ఆడబిడ్డలపై అఘాయిత్యాకు పాల్పడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. అహంకారంతో విర్రవీగిన వారికి గత ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని ఎద్దేవ చేశారు. అందు వల్లనే 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు షేర్‌తో విజయం సాధించామన్నారు. బిసిలు పార్టీకి వెన్నుముఖగా ఉన్నారని వారి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పి4 విధానం ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని 2029 నాటికి జీవో పాలసి ద్వారా అందరికి ఇండ్లునిర్మించి అన్ని అవసరాలు తీరుస్తామని

>>2

# అభివృద్ధిలో బెంగాల్‌కూ భాగస్వామ్యం

## - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,మే 29:** అభివృద్ధిచెందిన దేశంగా భారత్ శరవేగంగా రూపాంతరం చెందుతోందని, బెంగాల్ భాగస్వామ్యం కూడా ఇందుకు అత్యవసరమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మౌలికవనరులు సమకూర్చడంలో పెట్టుబడులు కీలక పాత్రపోషిస్తాయన్నారు. బెంగాల్ అభివృద్ధి భారత్ భవిష్యత్తుకు దిక్సూచి వంటిదన్నారు.
నగరంలో సిటీగ్యాస్ పంపిణ ఈప్రాజెక్టు ఒక పైప్‌లైన్‌ప్రాజెక్టు వంటిదని, ఇంటింటికీ ప్రభుత్వ పథకాల డెలివరీ వంటిదని మోడీ అన్నారు. బెంగాల్‌లో గురువారం అనేక ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. భారత్‌లో చౌకధరలకే స్వచ్ఛ ఇంధనం సులువుగా లభిస్తుందన్న వాదనకు మరింత మద్దతు పెరుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. నగరంలో గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకుగాను ఆలిపుర్దౌర్‌లో సిజిడి ప్రాజెక్టు నిర్మాణానికి భూమిపూజచేసారు. ఈ ప్రాంతంలో సాంస్కృతి వారసత్వం పరిఢవిల్లుతున్నదని, ప్రాచీన కాలంనాటి సాంప్రదాయాలు ఇక్కడ మనకు కనిపిస్తాయన్నారు. భూటాన్‌తో ఆలిపుర్దౌర్ సరిహద్దును పంచుకుంటున్నదన్నారు. అస్సాం కూడా మరోవైపు సరిహద్దుతో ఉందని, ప్రకృతి అందాల గని జల్పాయిగురి, కూచ్‌బెహార్ వారసత్వ సంపదవంటివి ఈ ప్రాంతంలో కీలకమన్నారు.
ఈ ప్రాంతం సందర్శించడం తనకులభించిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. బెంగాల్ అభివృద్ధి భారత్ భవిష్యత్తుకు పునాది వంటిదని అన్నారు. ఈ ప్రయాణంలో ఇపుడు కీలక ప్రాజెక్టులతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సిటీగ్యాస్ ప్రాజెక్టు గ్వారా ఆలిపూర్దౌర్, కూచ్‌బెహార్‌లలో 2.5 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ గ్యాస్ అందుతుందని, ఎల్పీజీ సిలిండర్ల కొనుగోలు ఇక ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ రవాణాలోకూడా ఇపుడు సిఎన్‌జి కీలకంగా మారిందని అన్నారు. దీనివల్ల కాలుష్యం తగ్గుతుందని, సంపూర్ణ ఆరోగ్యం సమకకూరుతుందని, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని మోడీ అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వలయోజన కింద మిలియన్లకొద్దీ నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పొగచూరు పొయ్యిల

>>2



## రెడ్‌బుక్ పేరు చెపితేనే వణికిపోతున్నారు

### - నారా లోకేష్

**కడప మే 29 ప్రభాతవార్త బ్యూరో:** రెడ్‌బుక్ పేరేత్తితేనే వైఎస్సార్సీ నేతలు వణికి పోతున్నారని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. నకిలి మద్యంతో వేల కోట్ల రూపాయలు దోచేయడంతో పాటు 30 వేలమందిని బలి తీసుకున్నారని మండి పడ్డారు. మహానాడు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ టిడిపి పార్టీ లేకుండా చేస్తామన్నారు. అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తప్పు చేయకున్న సిఎం చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టారని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం

>>2

## సిట్ కస్టడీని అనుమతించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కాం కేసులో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్‌అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పను సిట్ కస్టడీకి ఎసిబి కోర్టు అనుమతించింది. రేపటి నుంచి రెండు రోజుల పాటు సిట్ అధికారులు కేసిరెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పను విచారించనున్నారు. వారిని న్యాయవాది సమక్షంలో విచారించాలని కోర్టు తెలిపింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఎసిబి కోర్టులో

>>2

## వంశీకి మళ్లీ షాక్

### బెయిల్ తిరస్కృతి

### 12 వరకూ రిమాండ్

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట లభించింది. వంశీని రెండోసారి పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా. ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది నూజివీడు కోర్టు. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వంశీని రెండోసారి కస్టడీకి ఇవ్వాలంటూ హనుమాన్ జంక్షన్ పోలీసులు కోర్టును కోరారు. మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో విచారణ జరిగింది.

>>2


# ఊరా వాడా యోగా

## ఆరోగ్య స్వర్ణాంధ్రకు యోగాంధ్ర

## 26 జిల్లాల్లో 26 ఇతివృత్తాలు

## ప్రధాన కార్యదర్శి యోగానంద్

**విజయవాడ, మే29, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ బిఆర్‌టిఎస్ యోగాంధ్ర స్ట్రీట్‌లో విజయవంతంగా పోలీస్ యోగాంధ్ర ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా ముందడుగేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపును ఇచ్చారు. ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టిఆర్‌జిల్లా అధికారయంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బిఆర్‌టిఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సిఎస్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నట్లు తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతోపాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువ చేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లుతెలిపారు. థీమ్ యోగాంధ్రలో భాగంగా గురువారం విజయవాడ బిఆర్‌టిఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఇదేస్ఫూర్తితోయోగాంధ్ర విజయవంతానికి కృషిచేద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.



యోగముద్రలో విజయానంద్

**రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్రకు విశేష స్పందన:కృష్ణబాబు**

ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నెతెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు అన్నారు. దాదాపు అన్నిజిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని

>>2

# రాష్ట్రంలో 10 పారిశ్రామిక పార్కులు

## పిపిపి పద్ధతిలో అభివృద్ధికి ప్రతిపాదనలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 10 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశ్రామికవేత్తల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతంలో ఏపీఐఐసీ వద్ద అందుబాటులో ఉన్న భూముల్లో వాటిని ప్రతిపాదించింది. విశాఖ-చెన్నై(వీసీ), హైదరాబాద్-బెంగుళూరు (హెచ్‌బీ) పారిశ్రామిక కారిడార్లకు సమీపంలో కొన్ని పార్కులను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా కల్పించే మౌలిక సదుపాయాలను వినియోగించుకునేలా అనకాపల్లి, కర్నూలు జిల్లాల్లో కొన్ని పార్కులను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. గుత్తేదారుల ఎంపికకు ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) ప్రకటన జారీ చేసింది.
మొత్తం 4,012.46 ఎకరాలను పార్కుల కోసం ప్రతిపాదించింది. ఆసక్తి ఉన్న సంస్థలు జూన్ 6 లోగా బిడ్‌లు దాఖలు చేసుకోవాలని గడువు నిర్దేశించింది.గుత్తేదారుల సంస్థల నుండి వచ్చే స్పందన మేరకు...పార్కు అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ప్రయోజనంలో పెట్టుబడి పెట్టిన వారికి,ఎపిఐఐసి ఎంత ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఎపి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల పాలసీ నిబంధనలకు అనుగుణంగా డెవలపర్లకు ప్రోత్సాహకాల చెల్లింపు ఉంటుంది. ఒప్పందంలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా భూముల అభివృద్ధి, గోదాములు, స్కిల్,శిక్షణా కేంద్రాల వంటివి గుత్తేదారు సంస్థ కల్పించాలి. మన రాష్ట్రంలో ఉన్న పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే నెట్‌వర్క్‌లను అనుసంధానించడం పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసే పార్కులకు అక్కడి నెట్‌వర్క్‌ను వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రతిపాదించింది. నగరి దగ్గర ప్రతిపాదించిన పార్కు కోసం తమిళనాడులోని తిరుత్తణి రైల్వే స్టేషన్‌తో పాటు, చెన్నై పోర్టును వినియోగించుకోవాలన్నది ఆలోచనగా సమాచారం.మొత్తం ప్రతిపాదించిన 10 పార్కుల్లో...ఒకటి రెండు మినహా మిగిలిన వాటికి రైలు,రోడ్డు,పోర్టులకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసింది.
ప్రాజెక్ట్‌కు మార్కెటింగ్ ప్రచారాన్ని కల్పించాలి. ఎపిఐఐసి ఆదేశించింది.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిర్వహణ కల్పించాలి.ప్రాజెక్టును వినియోగించుకునే వారి నుండి వసూలు చేయాల్సిన ఫీజులు, ఛార్జీలు,భూములు కేటాయించినందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేసే భాధ్యత వారిపైనే ఉంటుంది.



# బంగాళాఖాతంలో అల్పపీడనం

## రెండు రోజులపాటు భారీ వర్షాలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఓవైపు రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించగా, మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది, భారీ వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదలు, కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. నేడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీవర్షాలు, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు,నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో మోస్తారువర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలుకురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదల అవకాశం ఉంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు తక్షణంగుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేసారు.
ఎపిలోని పలుప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు వాయుగుండం ప్రభావంతో.. మరో 24 గంటల్లో ఉత్తర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అల్లూరి జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రెండురోజులపాటు భారీవర్షాలతో పాటు.. గంటకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీస్తాయని వెల్లడించింది. ఎపిలోని 10 జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# రాజధాని మాస్టర్ ప్లాన్‌కు కొత్త చిక్కులు

## గత భూసేకరణ ప్రకటనలు రద్దు, ఆ భూములపై హక్కులు లేని ప్రభుత్వం

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి పరిధిలో మాస్టర్‌ప్లాను అమలుకు కొత్త చిక్కులొచ్చాయి. సమీకరణ కింద ఇవ్వని భూములను సేకరణ పద్ధతిలో తీసుకుంటామని ఇచ్చిన నోటిఫికేషన్లో ఉన్న గ్రామాల వారీ ప్రకటనలను గత వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రద్దు చేసింది. అలా రద్దయిన భూములు సుమారు 1,500 ఎకరాల వరకూఉన్నాయి. ఇవన్నీ ఎక్కువ శాతం ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే ప్రాంతంలోనే ఉన్నాయి. వాటిల్లో పనులు చేపట్టాలంటే రైతుల అనుమతికావాలి. దీనిపై సిఆర్‌డిఎ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. ఒకసారి నోటిఫికేషన్ వెనక్కు తీసుకున్న తరువాత మరలా అదే సర్వే నెంబరుకు నోటిఫికేషన్ ఇవ్వడం అంత తేలికైన విషయం కాదు. రైతులు కోర్టుకు వెళితే ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. 2015 జనవరి ఒకటోతేదీనుండి రాజధాని పరిధిలో భూ సమీకరణ ప్రక్రియను అప్పటి టిడిపి ప్రభుత్వం చేపట్టింది. దీన్ని పలువురు రైతులు వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో 2015 జూన్ నాటికి మొత్తంరాజధాని గ్రామాల పరిధిలో 4,410 ఎకరాల వరకూ పూలింగుకు ఇవ్వలేదు. దీంతో ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టంలో సెక్షన్ 11/1కింద సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిపై రైతులు కోర్టును ఆశ్రయించారు.
2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేయడంతో అక్కడ పనులు నిలిచిపోయాయి. 2024 ఫిబ్రవరి 28న అన్ని గ్రామాల్లోనూ భూసేకరణ ప్రకటనలు వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఉపసంహారణ లోనూ గ్రామంలో సేకరణ ప్రకటన ఇచ్చిన అన్ని భూములను కాకుండా కొన్నిటిని మినహాయించింది. లింగాయపాలెంలో 98.57 ఎకరాలకు నోటిఫికేషన్ ఇస్తే అక్కడ51.06 ఎకరాలను మినహాయించింది. వెంకటపాలెంలో 66.11 ఎకరాలు సేకరణ తీసుకుంటామని ప్రకటించినా 39.83 ఎకరాలకు ఉపసంహారించుకుంది. అన్ని గ్రామాల్లోనూ ఇదేపరిస్థితిఉంది. అయితే అంతకు ముందు సేకరణ ప్రకటనలోఉన్న కొన్ని భూములను రైతులు వెనక్కుతీసుకున్నారు. కొన్ని భూముల్లో అప్పటి సిఆర్‌డిఎ అధికారులు వ్యక్తిగత కారణాలను అడ్డుపెట్టుకున్నారు. సేకరణ ప్రక్రియలో ఉన్న భూములను పూలింగుకు ఇస్తామంటే అమ్మకానికి అనుమతి ఇచ్చారు. అలా కొనుగోలు చేసినవారు పూలింగుకు ఇచ్చేశారు. మిగిలిన భూముల్లో కొంతవరకు సేకరణ నుండి ఉపసంహరిస్తూ లింగాయపాలానికి 50, వెంకటపాలానికి 47 నెంబరుతో లోకల్ విత్‌డ్రా గెజిట్ ఇచ్చారు. దీనిలో 2013 భూసేకరణ చట్టంలో సెక్షన్ 19(1) ఫారం 7 ప్రకారం గ్రామాల వారీ సేకరణ వెనక్కు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## తేజశ్వని ట్రిపుల్‌ఐటి ప్రవేశానికి అనుమతి



**విజయవాడ.మే29,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పరీక్షల మార్కుల కౌంటింగ్‌లో జరిగిన తప్పిదంతో తొలుత ఫెయిల్ అయి రీకౌంటింగ్‌లో పాసైన విద్యార్థిని ఈమని తేజస్వినికి ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభించింది. బాపట్ల జిల్లా కొల్లూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈమని తేజస్వినికి జవాబు పత్రాల మార్కుల లెక్కింపులో జరిగిన పొరపాటుతో సోషల్ సబ్జెక్ట్‌లో 23 మార్కులే వచ్చాయి. దాంతో ఆమె ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోలేకపోయింది. అనంతరం జరిగిన రీకౌంటింగ్‌లో ఆ విద్యార్థి సోషల్ సబ్జెక్ట్‌లో 96 మార్కులుసాధించి మొత్తం 575మార్కులు తెచ్చుకుంది. ఐదింటిలో 90 పైనే మార్కులుఒక సబ్జెక్ట్‌లో తేజస్విని ఫెయిల్ అయింది.ఆమె రీకౌంటింగ్‌కు

>>2

30-05pg2exHMNWJQE.qxd:30-05pg2exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1





కడప మహానాడు ముగింపు రోజున జరిగిన భారీ బహిరంగసభలో వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆశీసులైన మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు

# ఊరా వాడా యోగా

>> జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు.

భూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకొని, రోజువారీ జీవితంలో యోగాతో అనుసంధానమై సుసంపన్న జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. యోగాచరణను ఏ ఒక్క రోజుకో పరిమితం చేసుకోకుండా జీవితాంతం ఓ మంచి అలవాటుగా కొనసాగించాన్నారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ యోగాసనాల కార్యక్రమాలు జరుగుతున్నాయని, బిఆర్‌టిఎస్ యోగా స్ట్రీట్‌లోనూ థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పాత్రికేయులు, యోగా శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వాహన చోదకులు తదితరులతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో యోగాలో భాగంగా గాంధీ హిల్‌పై యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగిలిన పర్యాటక ప్రాంతాల్లోనూ నిర్వహిస్తామని.. ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.

ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పోలీసు శాఖ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గురువారం బిఆర్‌టిఎస్ యోగా స్ట్రీట్‌లో దాదాపు అయిదువేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులతో నిర్వహించిన పోలీసు యోగాంధ్ర విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

**కనులవిందుగా కళాత్మక యోగా:**

కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్వాసపై ఏకాగ్రత అనేది సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందంటూ యోగా, ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఓం శాంతి బ్రహ్మకుమారీలు యోగా ఔత్సాహికులతో ధ్యాన సాధన చేయించారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, ఎపిఎస్‌పి ఐజీ రత్నకుమారి, డిసిపి కెజివి సరిత, విజయవాడ ఆర్‌డిఒ కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా.వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాకో మోడల్ రూఫ్‌టాప్ విలేజ్

## ప్రధాన కార్యదర్శి యోగానంద్

**విజయవాడ, మే 29: ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే నెల జూన్ చివరి నాటికి డిస్కాములు, నెడ్ క్యాప్ కలిపి మొత్తం 3 లక్షల సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ సిఎండిలను ఆదేశించారు. గురువారం సిఎస్ క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్రంలోని డిస్కాముల సిఎండిలు పృథ్వీ తేజ్ ఇమ్మడి, పి పుల్లా రెడ్డి , కె సంతోష రావు, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబుతో పాటు రాష్ట్రంలోని సిఇలు/ఎస్ఇలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం అమలు తీరు గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె విజయానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గారి సహకారంతో రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో దేశంలో ముందంజలో ఉంచడంలో విజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఏడాది చివరినాటికి రాష్ట్రంలో 20 లక్షల రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలనీ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తోందన్నారు. డిస్కంలు, నెడ్కాప్ కలిసి ఈ జూన్ 2025 నాటికి మొత్తం మూడు లక్షల కనెక్షన్లను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఒక్కో డిస్కం 75,000 కనెక్షన్లు, నెడ్కాప్ మరో 75,000 కనెక్షన్ల బాధ్యత తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తక్షణమే పంపించాలని ఆదేశిస్తూ, వారంలో ఒక్కరోజు ఈ పథకం పురోగతిని సమీక్షిస్తామన్నారు. పిఎం సూర్య ఘర్ పథకం ప్రకారం ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 2 కిలోవాట్ల రూఫ్ టాప్ సోలార్ యూనిట్‌లు ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. వెనకబడిన తరగతుల కులాల వారికి (బిసి) కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.60,000, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనంగా రూ.20,000 సబ్సిడీ కలిపి మొత్తం రూ.80,000 మంజూరవుతుందని , దీని వల్ల రూ.1.20 లక్షల సోలార్ రూఫ్ టాప్ సిస్టం పై పెద్ద మొత్తంలో ప్రోత్సాహకర సాయం లభిస్తుందన్నారు. ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తెలిసేలా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్‌మోడల్ గ్రామంగా చేయాలన్నారు. మొత్తం 26 గ్రామాలను ఎంపిక చేసుకుని సోలార్ రూఫ్ టాప్ ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు పిఎం సూర్యఘర్ పోర్టల్లో 12.12 లక్షల దరఖాస్తులు నమోదైనట్లు పేర్కొన్నారు. ఎపిఇపిడిసిఎల్ 85,711, ఎపిసిపిడిసిఎల్ 5.34 లక్షలు, ఎపిఎస్పీడిసిఎల్ 5.92 లక్షల దరఖాస్తులు నమోదయ్యాయని తెలిపారు. నిర్ణయించిన సమయానికి ముందే లక్ష్యాలను సాధించేందుకు డిస్కంలు కృషి చేయాలని కె విజయానంద్ ఆదేశించారు. రాష్ట్రంలోని 5.87 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఈ పథకం కింద నమోదైనట్లు ఆయన తెలిపారు. వీటికి 1,174 మెగావాట్ల సామర్థంతో, ఏడాదికి 1,743 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం కలిగిన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతి లబ్దిదారుకు 2 కిలోవాట్ల రూఫ్టాప్ సోలార్ వ్యవస్థ 6 నెలల్లో ఏర్పాటుచేసి, 5 సంవత్సరాల పాటు ఉచితంగా నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు. పిఎం సూర్యఘర్ పథకాన్ని వేగవంతంగా అమలు చేయాలని సూచిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పునరుత్పాదక ఇంధన రంగాభివృధి కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం చేకూర్చేలా కృషి చేస్తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు.





# ఏసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌కు మంత్రి అభినందనలు

**విజయవాడ, మే29 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన తెలుగు క్రీడాకారిణి జ్యోతి యర్రాజీని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. యర్రాజీ 12.96 సెకన్లలో లక్ష్యం ఛేదించిన గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గర్వకారణం ఉంది. జ్యోతి విజయం తెలుగు క్రీడాకారులకు గర్వకారణం, యువతకి స్ఫూర్తి. అన్నారు. పరుగుల రాణి జ్యోతి యర్రాజీ ఇంకెన్నో విజయాలు సాధించాలన్నారు. తెలుగు తేజం జ్యోతి నిరంతర శ్రమకు ఫలితంగా ఈ గోల్డ్ మెడల్. దక్కిందన్నారు. ప్రభుత్వం ఆమెకు నిరంతరం అండగా ఉంటుందన్నారు. 'ఎక్స్' వేదికగా ఆమె ఈ విషయం వెల్లడించారు.

## 'పది' మూల్యాంకనం తప్పులపై

# సిఎం అసహనం

## బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** టెన్త్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకనంలో పలు చోట్ల తప్పిదాలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. అభియోగాలకు తగినట్లుగానే ఒకటి,రెండు చోట్ల ఈ విషయం వెల్లడి కావడం పట్ల సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసారు.ఇప్పటికే ఈ తప్పిదాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇదే అంశంపై తాజాగా 'ఎక్స్' పదో తరగతి మూల్యాంకనంలో ఒకటి, రెండు చోట్ల తప్పిదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసారు.ఈ వ్యవహారంలో మూల్యంకన అధికారులుతో సహా బాధ్యులపై విచారించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బాధిత విద్యార్థులు నష్టపోకుండా చూడాలని సూచించారు.బాధిత విద్యార్థులు నష్టపోకుండా చూడాలని సూచించారు.

ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో పలువురు విద్యార్థులు నష్ట పోయేలా ఉండటం సరికాదన్నారు. రీవాల్యూయేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థుల మార్కుల్లో వ్యత్యాసం కనిపించడాన్నితీవ్ర తప్పిదంగా ముఖ్యమంత్రి పరిగణించారు. నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ ప్రవేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

తప్పిదానికి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే నివేదికను సమర్పించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థాత్మక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాకు చెందిన ఈమని తేజస్వినికి సాంఘిక శాస్త్రంలో 23 మార్కులు రావడంతో ఆమె రీకౌంటింగ్ జరిపితే 96 మార్కులు వచ్చాయన్నారు.ఆమె అభీష్టం మేరకు నూజివీడు ట్రిపుల్ ఐటి అవకాశం కల్పిస్తాయన్నారు.చిన్న తప్పిదాలే విద్యార్థుల భవిష్యత్తును నాశం చేస్తాయన్నారు.

# వంశీకి మళ్లీ షాక్

>> గతంలో ఇదే కేసులో రెండు రోజుల పాటు వంశీని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారని వంశీ తరపు న్యాయవాది వాదించారు. కస్టడీకి తీసుకున్న సమయంలో వంశీ అస్వస్థతకు గురయ్యారని, దీంతో విచారణ సరిగా జరగలేదని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం రెండు రోజుల్లో ఏం విచారణ చేశారో చెప్పాలని పోలీసులను ఆదేశిస్తూ నేటికి విచారణను వాయిదా వేసింది. ఈరోజు మరోసారి విచారణకు రాగా.. గతంలో ఒకసారి ఇదే కేసులో రెండు రోజుల పాటు కస్టడీకి ఇవ్వటంతో తాజా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీకి మరోసారి రిమాండ్ పొడిగించింది కోర్టు. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నేటితో (గురువారం) వంశీకి రిమాండ్ ముగిసింది. దీంతో వంశీని వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరుపర్చారు. ఈ క్రమంలో వంశీకి జూన్ 12 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. నూజివీడు కోర్టులో వంశీ మరో పిటిషన్ వేసారు.ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించడానికి అనుమతి ఇవ్వాలని వల్లభనేని వంశీ పిటిషన్‌లో కోరారు. అనారోగ్యంతో బాధ పడుతున్న కారణంగా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై ఈరోజు విచారణ జరిపిన కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 2కు వాయిదా వేసింది.

**వంశీకి ముందస్తు బెయిల్‌ను హైకోర్టు మంజూరు**

వల్లభనేని వంశీకి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. మైనింగ్ కేసులో ముందస్తు బెయిల్‌ను ఇచ్చింది. కాగా, వల్లభనేని వంశీ మెడికల్ బెయిల్ పిటిషన్‌పై కూడా హైకోర్టు విచారణ జరిపింది. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వంశీ నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది.

# రతనాల సీమ చేస్తా

>> హామి ఇచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలుకల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అమరావతిలో క్వాంటం వ్యాలి, వైజాక్‌లో గూగుల్, టిసిఎస్, బిహెచ్ఈఎల్, ఎన్టీపిసి వంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలు రాబోతున్నాయని వాటి ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువ శక్తికి అవకాశం ఇస్తే అబ్బుతాలు చేస్తారని నమ్ముతున్నట్లు సిఎం చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ నరేంద్రమోడి ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఈసందర్భంగా కడప జిల్లాకు వరాలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసారిచంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చెనాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టీజీ భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటెడ్ చైర్మెన్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీకి సిఎం

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 30న ఢిల్లీ వెళ్లనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం అక్కడకు చేరుకొని సాయంత్రం 4.30 నుండి 5.30 వరకు హోటల్ తాజ్‌ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు.ఆయన ఈ క్రమంలో కొందరు మంత్రులను కలిసే అవకాశం ఉంది. టిడిపి పార్లమెంటరీ పార్టీ నిర్వహించి, ఎంపీలకు మహానాడు విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపే అవకాశం ఉంది.

# వణికిపోతున్నారు

>> హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని అన్నారు. జూన్ నెలలో తల్లికి వందనం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. మిషన్ రాయలసీమ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పార్టీలో కార్యకర్తలే అధినేత అని అహంకారం పక్కన పెట్టాలని పార్టీ నేతలకు లోకేష్ సూచించారు. 2014లో కష్టపడి రాష్ట్రాన్ని నడిపించాము, 2019లో ఒక సైకో సిఎం కావడంతో రాష్ట్రం ఇబ్బంది ల్లోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని కడప సాక్షిగా తాను సందించే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జగన్‌కు సవాలు విసిరారు.

తల్లిని చెల్లిని గెంటేసింది ఎవరు? బాబాయిని లేపేసింది ఎవరు? ఎర్రబటన్ నొక్కి ప్రజల బటన్‌లు నొక్కింది ఎవరు? నకిలి మద్యంతో ప్రజల ప్రాణాలు తీసింది ఎవరో చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. రెడ్‌బుక్ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆనాడే చెప్పినట్లు గుర్తుచేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఏ సమస్య వచ్చిన నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని పార్టీ కార్యకర్తలకు లోకేష్ హామి ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 30-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
చవితి రా.9.29
పునర్వసు రా.9.34
వర్జ్యం తె.5.27-7.02
దు.ఊ.8.10-9.45, 2) మ.12.32-1.24
శుభసమయం : ఉ.7.15-7.50
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. శ్రమ పెరుగుతుంది. ఖర్చులు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:**వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు, పదవీయోగం.

**కన్య :**దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తాయి.

**తుల :**సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:**ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**మకరం:**ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం.

**మీనం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఢిల్లీ లోక్‌నాయక్ ఆసుపత్రిలో జనిటిక్స్ వార్డు ప్రారంభించిన సందర్భంగా రోగికి పండ్లు అందజేసిన ఢిల్లీ సిఎం రేఖా గుప్తా

# విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో కొప్పర్తి నోడ్

## ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌ను విశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా గుర్తిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ యాక్ట్‌లో భాగంగా ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. కడప జిల్లాలోని 6 మండలాల్లో విస్తరించిన కొప్పర్తి పారిశ్రామిక నోడ్ లోని 6740 ఎకరాల ప్రాంతాన్ని ఇక నుంచి విసిఐసి కారిడార్‌లో భాగం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ పారిశ్రామిక నోడ్ ద్వారా రూ. 17,310 కోట్ల పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆవకాశం ఉన్నట్టు ప్రభుత్వం అంచనా వేసింది. అలాగే 1.76 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

# బెంగాల్‌కూ భాగస్వామ్యం

>> నుంచి వారికి విముక్తి లభించిందన్నారు. 2014లో కేవలం 14 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్లుమాత్రమే ఉన్నాయని, ఇపుడు అవి 31 కోట్లకు పెరిగాయన్నారు. ఎల్పీజీ పంపిణీదారులు కేవలం 14వేలమంది మాత్రమే ఉండేవారని ఇపుడు 25 వేలకుపైగా పంపిణీ ఏజెన్సీలున్నాయన్నారు. ఊర్జాగంగా ప్రాజెక్టు ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రస్తావించిన మోడీ గ్యాస్ ఆధారిత ఆర్థికవ్యవస్థను కూడా మనం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి ద్వారా భారత్ ప్రపంచంలోనే అందుబాటుధరల్లో స్వచ్ఛ ఇంధనం అందించే దేశంగా నిలుస్తోందని ప్రకటించారు.

# 'డోజ్'నుంచి తప్పకుంటున్న ఎలాన్‌మస్క్!

**వాషింగ్టన్, మే 29:** ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో, అమెరికా ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎలాన్ మస్క్ సంచలనం నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షుడు ట్రంప్ పాలకవర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగిగా నాషెడ్యూల్ ముగిసింది. ప్రభుత్వంలో వృథా ఖర్చులను తగ్గించే అవకాశం నాకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల ట్రంప్ ప్రభుత్వం రూపొందించిన బిల్లుపై ఎలాన్ మస్క్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు విరుద్ధంగా ఉందని ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇప్పటి వరకు డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని పేర్కొన్నారు. ట్రంప్ రూపొందించిన ఈ బిల్లులో పన్నుకోతలు, ఇమ్మిగ్రేషన్ అమలు వంటి పలు అంశాలు ఉన్నాయి. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎలాన్ మస్క్ త్వరలోనే ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అవి ఫేక్ వార్తలంటూ ఎలాన్ మస్క్ గతంలో కొట్టిపారేశారు.

అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన డోజ్ విభాగానికి ఎలాన్ మస్క్‌ను సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ఈ డోజ్ విభాగం పని చేస్తుంది. ఆ తర్వాత వివిధ శాఖల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఉద్యోగులను తొలగించే ఈ క్రమంలో మస్క్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ట్రంప్ యంత్రాంగాన్ని ఎలాన్ మస్క్ వెనకుండి నడిపిస్తున్నారనే ఆరోపణలుకూడా వచ్చాయి. ఈ నేపథ్యం లోనే శ్వేతసౌధం స్పందిస్తూ ట్రంప్ సలహాదారుడిగా మాత్రమే మస్క్ ఆ బాధ్యతలు చూస్తున్నారని వెల్లడించింది.

# పాక్‌లో అణుపరీక్షల వార్షికోత్సవ ర్యాలీ

## నిర్వహించిన పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్..

**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో లష్కరే తోయిబా ఉగ్రవాది, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరీ పాల్గొన్నాడు. దేశ అణుపరీక్షల వార్షికోత్సవం సందర్భంగా పాకిస్థాన్ మర్కజీ ముస్లింలీగ్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. లాహోర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాన్‌తో కలిపి అతడు వేదిక పంచుకోవడం గమనార్హం. ఈ ర్యాలీలో భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కసూరీ మాట్లాడుతూ తనను పహల్గాం ఉగ్రదాడికి మాస్టర్‌మైండ్‌గా నిందించడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాను అని వ్యాఖ్యానించాడు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్హాబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని చెప్పాడు. ఇదే ర్యాలీలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్‌సయీద్ కుమారుడు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాల్గొన్నారు. అతడు కూడా భారత వ్యతిరేకతను పెంచేలా ప్రసంగించాడు.

# అనుమతించిన ఎసిబి కోర్టు

>> సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో నిందితులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మూడు రోజులు.. అలాగే ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై వాదనలు పూర్తికావడంతో ఎసిబి కోర్టు నేడు తీర్పును వెల్లడించింది. నలుగురు నిందితులను రెండు రోజులపాటు కస్టడీకి అనుమతించింది. రేపు, ఎల్లుండి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు సిట్ అధికారులకు అనుమతించింది. ఎపి లిక్కర్ స్కాంపై పూర్తిగా దర్యాప్తు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అతడు చెప్పిన వివరాలు ఆధారంగా తర్వాత విశ్రాంతి ఐఎఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సిఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు బాలాజీ గోవిందప్పను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అయితే, వీరిని తమ విచారణకు అప్పగించాలంటూ సిట్ అధికారులు ఎసిబి కోర్టును ఆశ్రయించారు. అయితే, ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని సిట్ అధికారులు ఒకసారి కస్టడీకి తీసుకుని విచారించారు. అయితే, మరోసారి అతడిని తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో నిందితులను రెండు రోజుల కస్టడికి అనుమతించింది.

# తేజశ్వని ట్రిపుల్‌ఐటి ప్రవేశానికి అనుమతి

>> పెట్టుకోగా 96 మార్కులు వచ్చాయి. ఈ అంశం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో జిల్లా విద్యాశాఖాధికారులు వెంటనే స్పందించారు. వారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి జ్యోతి నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి విషయాన్ని వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నెల 20తో ఆ సంస్థలో ప్రవేశానికి దరఖాస్తుకు గడువు ముగిసినా బాధిత విద్యార్థినికి అవకాశం కల్పించారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాల కారణంగా ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోలేకపోయిన విద్యార్థులు జూన్ 2, 3 తేదీల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సవరించిన మార్కుల మెమోతో పాటు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతిస్తున్నట్లు వెల్లడించారు.

మార్కుల తప్పిదాలకు బాధ్యులైన సహాయక పరీక్షల అధికారి, ప్రత్యేక సహాయకులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 64,251 పునఃపరిశీలన దరఖాస్తులు రాగా, అందులో 2,112 రీకౌంటింగ్‌కు వచ్చాయన్నారు. వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిశీలిస్తున్నామని తెలిపారు. జూన్ 1కి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. మూల్యాంకనం సమయంలో 4 వరసల మార్కుల నమోదు విధానంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వరసలను చేర్చకపోవడంతో తప్పులు జరిగినట్లు గుర్తించామని ఆయన వివరించారు. ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో పలువురు విద్యార్థులు నష్టపోయేలా ఒకటి, రెండు చోట్ల జరిగిన తప్పిదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. రీ వాల్యూయేషన్, రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థుల మార్కుల్లో వ్యత్యాసం కనిపించడాన్ని తీవ్ర తప్పిదంగా ఆయన పరిగణించారు. నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రవేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తప్పిదానికి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంస్కరణలు తీసుకురావాలని చెప్పారు.

3rd ONG 30-05Pg3exHMNWJQECV.qxd:30-05Pg3exHMNWJQECV.qxd 01/01/01 10:17 AM Page 1



# భగవద్గీత సారాంశాన్ని పిల్లలు, యువతకు అర్ధవంతంగా అందించాలి



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో భగవద్గీత సారాంశాన్ని పిల్లలు,యువతకు అర్ధవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒజె.శ్యామలరావు అధికారులకు సూచించారు. హిందూ ధర్మం విశిష్టత,ధార్మిక, ఆధ్యాత్మిక ,మానవీయత,నైతిక విలువల గురించి యువతకు తెలియజేసేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మతమార్పిడులకు అడ్డుకట్టవేసేలా ధార్మిక కార్యక్రమాలను తయారుచేయాలని ఇఒ ధార్మికప్రాజెక్టుఅధికారులకు తెలిపారు. గురువారం సాయంత్రం పద్మావతిఅతిధిగృహంలో హెచ్‌డిపిపి, శ్రీనివాసకల్యాణంప్రాజెక్టు, అన్నమాచార్యప్రాజెక్టు,ఎస్వీరికార్డింగ్‌ప్రాజెక్ట్, పురాణ ఇతిహాస్ ప్రాజెక్ట్, ఎఫిక్‌స్టడీస్ తదితర ప్రాజెక్ట్ అధికారులతో సమీక్షసమావేశం ఇఒ శ్యామలరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేలా ప్రణాళికలు తయారుచేయాలన్నారు. విద్యార్థుల్లో దైవభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ,ఉమ్మడికుటుంబ వ్యవస్థ తదితర అంశాలపై యువతకు శిక్షణ ఇచ్చేలా ఇప్పటినుండే ప్రణాళికలు సిద్దం చేయాలన్నారు. రాష్ట్రంలో భజనమందిరాలు ఇప్పటివరకు ఎన్ని పూర్తయ్యాయి, చివరిదశలో ఎన్ని ఉన్నాయో సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హిందూ ధార్మిక ప్రచార పరిషత్ ద్వారా ఇప్పటివరకు అమలుచేసిన కార్యక్రమాలను సమీక్షించుకుని మరింత నాణ్యంగా,అందరికీ అందుబాటులో ఉండే విదంగా కార్యక్రమాలను అమలుచేసేందుకు కార్యాచరణ తయారుచేయాలన్నారు. పచ్చదనాన్ని మరింత పెంచేలా శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరిగి వెళ్ళు భక్తులద్వారా గ్రీనరీని ప్రోత్సహించే విధంగా 'శ్రీవారి వననిది"ద్వారా ఒక మొక్కను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. టిటిడి వెబ్‌సైట్‌లోని ప్రత్యేక యూట్యూబ్ ఛానల్‌లో తాళ్ళపాక అన్నమాచార్య సంకీర్తనలు అన్నిటినీ ఒకేచోట ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య సంకీర్తనలలో ఇప్పటికే బాగా పాపులర్ అయిన వాటిని ముందుగా పొందుపరచిన ,దశలవారీగా అన్ని సంకీర్తనలను అందులో పొందుపరచాలని ఇఒసూచించారు. 32వేల అన్నమయ్య సంకీర్తనలలో 14,932 సంకీర్తనలు లభ్యమయ్యాయన్నారు. అందులో ఇప్పటివరకు ఎన్ని సంకీర్తనలు రికార్డుచేశారనేది తెలుసుకున్నారు. అన్నమయ్య కీర్తనలు ప్రత్యేక వెబ్‌సైట్ పేజీలో అప్‌లోడ్‌చేసిన కీర్తనలు గురించి సమాచారం రాబట్టారు. టిటిడి ముద్రించిన పుస్తకాలను బుక్‌స్టాల్స్‌లో లభ్యం అయ్యేలా చూడాలని ఇఒ శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిటిడిజెఇఒ వీరబ్రహ్మం, డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్, ప్రత్యేక అధికారి రాజగోపాల్, అదనపు కార్యదర్శి శ్రీరామ్‌గోపాల్, అన్నమాచార్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, డైరెక్టర్ లత, డిపిపి ప్రత్యేక అధికారి బిఆర్ రామానందతీర్థాచార్యులు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణకు నోడల్ అధికారిగా కృష్ణబాబు

## పలువురు ఐఏఎస్,ఐపిఎస్ అధికారులకు వివిధ భాధ్యతలు

**విజయవాడ,వేం28,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోడీ హాజరుకానుండటంతో... ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ భాధ్యతలను పలువురు ఐఎఎస్,ఐపీఎస్ అధికారులకు అప్పగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం కార్యక్రమానికి నోడల్ అధికారిగా..వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు వ్యవహరిస్తారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి కార్యక్రమ ఇన్చార్జిగా విశాఖ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్,కార్యక్రమ షెడ్యూల్ రూపకల్పన తదితరాలు జీఏడీ ముఖ్య కార్యదర్శి(ప్రోటోకాల్)ముకేష్‌కుమార్ మీనా,విద్యాశాఖ పరంగా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్,సాంకేతిక అంశాలకు సంబంధించి ఐటీశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్,కోచ్‌లు,అథ్లెట్లు,యోగా ట్రైనర్లను సమీకరించడం వంటి భాధ్యతలు క్రీడలు,యువజన సంక్షేమ శ్యాఖ కార్యదర్శి వినయ్‌చంద్‌కు అప్పగించారు. ప్రచార కార్యక్రమాలకు పౌర సంబంధాల శాఖ కమీషనర్ హిమాన్షు శుక్లా,వైద్యపరమైన సహకారం కోసం ఆరోగ్య శాఖ కమీషనర్ వీరపాండ్యన్,వైద్య విద్య డైరెక్టర్ నరసింహం,సెకండరీ హెల్త్ సంచాలకులు సిరి,ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్,బీంచ్ రోడ్,యోగా దినోత్సవ వేదిక నిర్వహణ భాధ్యత వీఆర్ఆర్‌డీఏ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్‌కు,వేడుకకు వచ్చే ప్రజలకు తగిన సదుపాయాలు కల్పించే భాధ్యత బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు మల్లిఖార్జునకు,ఆహారం,త్రాగునీరు వంటివి కల్పించే బాధ్యత ఏపీఎస్‌సీఎస్ఎల్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్‌కు ఇచ్చారు.సారిశుద్ద్యం లైటింగ్,సుందరీకరణ భాధ్యతలు జీవీఎంసీ కమీషనర్‌కు,ఎయిర్‌పోర్ట్ అడ్మినిస్ట్రేషన్ అంశాలు విశాఖ ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌కు,హెలిప్యాడ్ వంటివి ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్‌కు అగ్నిమాపక యంత్రాలు,పరికరాలు సమకూర్చడం వంటివి రాష్ట్ర విపత్తు,అగ్నిమాపక శాఖ డీజీకి,సెక్యూరిటీ ప్రొటోకాల్,భద్రతా ఏర్పాట్లు విశాఖ పోలీస్ కమీషనర్‌కు,రహదారుల పనులు ఆర్ అండ్ బీ ఈఎన్‌సీకి,వీవీఐపీ ప్రొటోకాల్ వామనాలు,ప్రజలు వేడుకకు హాజరయ్యేందుకు వాహనాలు సమకూర్చే భాధ్యతను రవాణా శాఖ కమీషనర్ మనీష్‌కుమార్ సిన్హాకు కేటాయించారు. పోలీస్ నోడల్ ఆఫీసర్‌గా లా అండ్ ఆర్డర్ అదనపు డీజీ మధుసూధనరెడ్డి,జిల్లా స్థాయిలో విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంకబ్రతబాక్చి తదితరులకు భాధ్యతలు అప్పగించారు. 'యోగాంధ్ర-2025 క్యాంపయిన్ యాక్షన్ ప్లాన్'కు సంబంధించి రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు.

# విజయవాడ -ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనులు ప్రారంభం

**విజయవాడ,వేం28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ -ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనులు ప్రారంభమయ్యాయి, ఆ దిశలో అధికారులు కాయ్యచరణ చేపట్టారు, ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 30 కి.మీ పొడవులో హైవే పనులు జరగనున్నాయి. దీనికోసం మొత్తం 329.30 ఎకరాల భూసేకరణ చేపట్టాలనేది ప్రతిపాదన. ఇప్పటికే 243.67 ఎకరాలు అధికారులు సేకరించారు. మరో 85.63 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనిలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అధికంగా ఉండడంతో వాటి సేకరణ ప్రక్రియను పూర్తి చేసి మిగిలిన ప్రైవేటు పట్టా భూములపై దృష్టి సారిస్తామని అధికారులు చెప్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం, జి. కొండూరు, విజయవాడ గ్రామీణ మండలాల్లో కలిపి 9,86,125 చ.మీ. భూసేకరణ చేస్తున్నారు. దీనిలో గంపలగూడెంలోని తునికపాడులో 36,704.98చ.మీ. సేకరిస్తున్నారు. ఆ తర్వాత జీ కొండూరు పరిధిలోని సున్నంపాడు, దుగ్గిరాలపాడు, గడ్డమనుగు, మునగపాడు, కొండూరు, పేత్రంపాడు, గంగినేనిపాలెం, తెలదేవరపాడు, చెరువుమాధవరం, పినపాక, కవులూరు మీదుగా విజయవాడ రూరల్ మండలంలోకి ఈ హైవే ప్రవేశిస్తుంది. ఈ గ్రామాలన్నింటిలోనూ భూసేకరణ జరుగుతోంది. విజయవాడ సమీపంలోని రాయనపాడు, పైడూరుపాడు మీదుగా వచ్చి జక్కంపూడి వద్ద వెస్ట్ బైపాస్‌కు ఈ రోడ్డును కలుపుతారు. ఈ 3 ప్రాంతాల్లోనూ భూసేకరణ చేపడుతున్నారు.,విజయవాడ నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా ఖమ్మం నుంచి చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తయితే ఈ ప్రాంతం అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. ఖమ్మం విజయవాడ మధ్య ప్యాకేజీ 01లో వీ వెంకటాయపాలెం నుంచి బ్రాహ్మణపల్లె వరకు 25 కి.మీ, ప్యాకేజీ 02లో బ్రాహ్మణచర్ల నుంచి రెమిడిచర్ల వరకూ 28 కి.మీ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించాక రెమిడిచర్ల నుంచి జక్కంపూడి వరకూ చేపట్టాల్సిన ప్యాకేజ్ 03 పనులే చాలా జాప్యం జరిగాయి. భూసేకరణ ఆలస్యంగా జరగడంతో పనులు ప్రారంభం కాలేదు. మిగిలిన భూసేకరణను త్వరగా పూర్తి చేయలంటూ కలెక్టర్ లక్ష్మీశ తాజాగా అధికారులను ఆదేశించారు. ఖమ్మం - విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు 3 ప్యాకేజీల్లో చేపడుతుండగా ఇప్పటికే 2 ప్రారంభమయ్యాయి. ఖమ్మం నుంచి ఎన్టీఆర్ జిల్లా మీదుగా 3వ ప్యాకేజీ పనులు ఆరంభించాల్సి ఉంది. దీని కోసం మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేస్తే పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే పనులను మేఘా సంస్థ దక్కించుకుంది. ఖమ్మం జిల్లాలోని రెమిడిచర్ల నుంచి మొదలయ్యే ప్యాకేజ్ 03 గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు గంపలగూడెం మండలంలోని తునికిపాడు నుంచి ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తాయి. ఇక్కడి నుంచి ప్రస్తుతం భూసేకరణ జరుగుతోంది.

273.73ఎకరాల ప్రైవేటు భూములు: మొత్తం 329.30 ఎకరాల భూములు 30 కి.మీ రహదారి కోసం అవసరం. వీటిలో 273.73 ఎకరాలు ప్రైవేటు పట్టా భూములు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 243.67 ఎకరాలను అధికారులు సేకరించారు. ప్రస్తుతం మరో 30.6 ఎకరాలు మాత్రమే సేకరించాల్సి ఉంది. ఇవికాకుండా ప్రభుత్వ భూములు 32.74 ఎకరాలు, అసైన్డ్ భూములు 22.83 ఎకరాలు సేకరించాలి. మొత్తం 85.63 ఎకరాల భూసేకరణ పూర్తి అయితే ఈ హైవే పనులకు పూర్తి స్థాయి అవకాశం చిక్కుతుంది.

# జూన్ నుండి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ

## రాష్ట్రంలో బియ్యం మాఫియా అనేది లేకుండా చేసేందుకే : మంత్రి నాదెండ్ల మనోహర్



ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బియ్యం మాఫీయా అనేది లేకుండా చేసేందుకే జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేపడుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 29,760 రేషన్ డిపోల ద్వారా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకుల పంపిణీ జరుగుతుందన్నారు. విజయవాడ మధురానగర్ లోని 218వనెంబరు రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ ట్రయల్ రన్ అధికారులు నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరభ్ గౌర్ లు ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును పరిశీలించారు. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో వేల కోట్లు దుర్వినియోగం అయ్యేలా చేశారని మంత్రి మండిపడ్డారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో యుండియు వాహనం ఎపుడు వస్తుందో వెళుతుందో తెలియని దుస్తితి ఉందని దీంతో కార్డుదారులు రేషన్ కోసం వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉందని ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేది నుండి 15వ తేది వరకు ఉదయం 8 నుండి మద్యహ్నం 12 వరకు సాయంత్రం నాలుగు నుండి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చుని చెప్పారు.65 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారికిగా సిద్ధం చేశామని వారికి 1 నుండి 5వ తేదిలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాం తాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొం దవచ్చని చెప్పారు.రేషన్ దుకాణాలలో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్తయాప్ను రూపొం దించిందని చెప్పారు. ఈ యాప్లో డీలర్ వివరాలు ఫోటోతో సహా వస్తాయన్నారు. యంఎల్‌ఎస్ పాయంట్ నుండి సరుకు ఎంత వచ్చింది. కార్డుదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు, రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.

# హైకోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,వేం29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్‌లో ఖాళీగా ఉన్న,నూతనంగా అవసరమైన ఉద్యోగాల భర్తీకి నిర్ణయించింది.హైకోర్టుల్లో ఖాళీగా ఉన్న 245 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ కేటగిరిలలో రెగ్యులర్ బెస్‌లో 242 పోస్టులు అలాగే కాంట్రాక్ట్ పద్దతిలో 3 పోస్టులను భర్తీ చేయనుంది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీలో ఉద్యోగ నియమాకాలు నెమ్మదిగా ఊపందు కుంటున్నాయి. ఇప్పటికే 16,347 పోస్టులతో ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ 2025 విడుదల చేసిన సంగతి తెలిసిందే. అలాగే.. రాష్ట్రంలోని పలు జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై ఇటీవల కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1620 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే..తాజాగా, ఏపీ హైకోర్టులో ఖాళీగా ఉన్న 245 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చు.



మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారిని కలిసిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ

**విజయవాడ,మూ28,ప్రభాతవార్తప్రతినిధి శ** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిని సూర్యకుమారి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంలో ఇరువురూ మహిళా కమిషన్ కు సంబంధించిన విధివిధానాల గురించి చర్చించారు.ఈ సందర్భంలో సూర్యకుమారి ఆంధ్రప్రదేశ్ లోని పరిశ్రమలలో పనిచేయుచున్నటువంటి మహిళా కార్మికులకు సంబంధించి వారి పని ప్రదేశంలో ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, మొదలగు సమస్యల పట్ల స్పందించుటకు అంతర్గత ఫిర్యాదులు కమిట్ీలు ఏర్పాటు చేయవలసిందిగా ఛైర్‌పర్సన్ కోరటం జరిగింది. మహిళా కమిషన్ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక మొదలగు అంశాలపై చర్చలో ప్రస్తావనకు వచ్చింది.

# నాయుడు పేటలో ప్రేమజంట ఆత్మహత్య ..

**నాయుడుపేట మే 29 ప్రభాతవార్త;** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఓ లాడ్జిలో జమ్మల సుబ్రమణ్యం(35),శిరీష(29)అనే ప్రేమజంట అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది.పోలీసుల సమాచ్చారం మేరకు వివరాలిలా ఉన్నాయి .దొరవారిసత్రం మండలం కుప్పారెడ్డిపాళెం గ్రామానికి చెందిన జమ్మల సుబ్రమణ్యం,శిరీషలు కలిసి నాయుడుపేట పట్టణంలోని లాడ్జిలో రూమ్ తీసుకొన్నారు.సాయంత్రమైన రూమ్‌లోనుండి ఎవరు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన లాడ్జి సిబ్బంది తలుపులుతీసి చూసేసరికి రూమ్‌లో ఆ ప్రేమ జంట అనుమానాస్పదంగా ప్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెంది ఉండటాన్ని గుర్తించి నాయుడుపేట పోలీసులకు సమాచారం మిచ్చారు. పోలీసులు లాడ్జివద్దకు చేరుకొని మృతదేహాలను పరిశీలించారు.అనంతరం పంచ నామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

# బీహార్ ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 29,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి బీహార్ మధ్య రాకపోకలు సాగించే రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శనివారం చర్లపల్లి నుంచి దానాపూర్‌కు బయలుదేరే నెంబర్ 07419రైలును ఈ నెల 31నుంచి జూన్ 28వరకు ప్రతి సోమవారం దానాపూర్ నుంచి చర్లపల్లికు బయలుదేరే నెంబర్ 07420రైలును జూన్ 2నుంచి 30వరకు పొడిగించారు. ప్రతి బుధవారం చర్లపల్లి నుంచి పాట్నాకు బయలుదేరి వెళ్లే నెంబర్ 07255రైలును జూన్ 4నుంచి జూలై 30వరకు పొడిగించడంతో పాటు, ప్రతి శుక్రవారం చర్లపల్లి నుంచి పాట్నాకు బయలుదేరే నెంబర్ 07256రైలును జూన్ 6 నుంచి ఆగస్టు 1వరకు ప్రతి సోమ, బుధవారాల్లో పాట్నా నుంచి చర్లపల్లికు బయలుదేరే నెంబర్ 03253రైలును జూన్ 2నుంచి జూలై 30వరకు అలాగే ప్రతి ఆది,సోమవారాల్లో దానాపూర్ నుంచి బెంగళూరు బయలుదేరే నెంబర్ 03251రైలును ప్రతి మంగళ,బుధవారాల్లో బెంగళూరు నుంచి దానాపూర్‌కు బయలుదేరే నెంబర్ 03252రైలును జూన్ 3నుంచి జూలై 1వరకు ప్రతి మంగళవారం దానాపూర్ నుంచి బెంగళూరుకు బయలుదేరే నెంబర్ 03259రైలును జూన్ 3నుంచి 24వరకు ప్రతి గురువారం బెంగళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 03260రైలును జూన్ 5నుంచి 26వరకు ప్రతి శనివారం యశ్వంత్‌పూర్ నుంచి గయాకు బయలుదేరే నెంబర్ 06563ప్రత్యేక రైలును జూన్ 21నుంచి 28వరకు ప్రతి సోమవారం గయా నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నెంబర్ 06564రైలును జూన్ 23నుంచి 30వరకు పొడిగించారు.

# తిరుమల సమాచారం

## జూన్ 2నుండి బ్రహ్మోత్సవాలు

### - గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలోని తిరుపతిలో శ్రీగోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 2వతేదీ నుండి 10వతేదీ వరకు కన్నులపండువగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా గురువారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 6.45గంటలకు స్వామి సన్నిధితోబాటు ఆలయప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు,పైకప్పు,పూజాసామాగ్రి, తదితర వస్తువులను నీటితో శుద్ధిచేశారు. అనంతరం నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు,గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ,.కిచిలీగడ్డతదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణంచేశారు. భక్తులను దర్శనానికి అనుమతించారు. గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు జూన్ 1వతేదీ ఆదివారం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం,అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.జూన్ 2వతేదీ సోమవారం ఉదయం ధ్వజారోహణం,రాత్రి పెద్దశేషవాహనం, 4వతేదీ ఉదయం సింహవాహనం, 6వతేదీ రాత్రి గరుడవాహనం, 7న రాత్రి గజవాహనం, జూన్ 9న ఉదయం రథోత్సవం, 10న ఉదయం చక్రస్నానంతో ముగుస్తాయి.

## వెంకన్న దర్శనానికి కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుమల,వేం29ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు చేరుకుంటున్న సమయంలో కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా కొనసాగుతోంది. వారాంతంలోనేగాక సాధారణరోజుల్లోనూ తిరుమలలో భారీగా భక్తులు ఉంటున్నారు. గురువారం ఉదయానికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి భక్తులు వెలుపల రెండు కిలోమీ ఎటర్లు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 18గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు.గదులు దొరకని భక్తులు ఆరుబయట, పార్కుల్లో, షెడ్లలో తలదాచుకుని విశ్రాంతి పొందుతున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 25వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. ఆలయ ద్వారం వద్ద భక్తుల రద్దీ విపరీతంగా ఉంది.

# చీటి కడితే బంగారం ఇస్తా! పత్తాలేకుండా పోయిన జిత్తులమారి

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త తరహా చీటీ పాటల పేరుతో పలువురు సామాన్య మధ్య తరగతి జనాన్ని నిలువున ముంచి పత్తా లేకుండా పోయాడో జిత్తుల మారి. చీటీలో చేరి పాడుకున్న వారికి బంగారం బిస్కెట్ ఇస్తానంటూ ఆశ చూపి నిలువునా చీట్టీదారుల కొంపముంచావు. తాము మోసపోయామంటూ బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. విజయవాడ, అయోధ్యనగర్‌కు చెందిన ముచ్చర్ల శ్రీనివాస్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్ 1లో నివాసం ఉంటున్నారు. గతంలో శ్రీనివాస్ పచ్చళ్ల వ్యాపారం చేసేవారు. స్థానికులతో మంచిగా పరిచయాలు ఏర్పడ్డాయి. పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుండడంతో స్థానికులంతా నమ్మారు. చీటీలు వేసి అందరికీ సకాలంలో సొమ్ము చెల్లించేవాడు. అనంతరం బంగారం బిస్కెట్ల పేరుతో పలు రకాల పథకాలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. బంగారం ధర రోజు రోజుకు పెరుగుతోందని, తాను తక్కువ ధరకే బంగారం ఇస్తానని ఆశ చూపాడు. ఒక్కొక్కరు ప్రతి నెలా 5 గ్రాముల బంగారం ధర ఎంత ఉంటే అంత సొమ్ము కట్టాలంటూ చెప్పుకొచ్చాడు. ఇలా 25 మంది కడితే మొత్తం వచ్చిన 125 గ్రాములకు పాట పెడతానని, పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం బిస్కెట్ కొని ఇచ్చేస్తానని నమ్మబలికాడు. పాట పాడుకున్న వారు, తర్వాతి నెల నుంచి 5 గ్రాములతో పాటు అదనంగా మరో 3 గ్రాములకు చెల్లించాలని అన్నాడు. అంటే మొదటి నెలలో పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం వస్తే, రెండో నెలలో పాట పాడుకున్న వారికి 128 గ్రాముల బంగారం వస్తుంది. అదేవిధంగా మూడో నెలలో పాడుకున్న వారికి 131 గ్రాములు, ఇలా ఎక్కువ బంగారం వస్తుండటంతో చాలా మంది బంగారం కోసం డబ్బులు ఇస్తున్నారు తప్ప, ఎవరూ పాట పాడుకోవడం లేదు. ఇలా అందరి బంగారం మొత్తం అతడి వద్దే ఉండిపోయింది. స్కీమ్ చివరి దశకు చేరుకోవడంతో, అందరికీ పెద్ద మొత్తంలో బంగారం ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో నష్టం వస్తుందని భావించిన అతడు ఒక్కసారిగా బోర్డు తిప్పేశాడంటూ బాధితులు అంటున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X@SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-వేలం ప్రకటన నం. BZA-04-2025-26**
**తేది: 28.05.2025**

PUB/0620

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు 18 సంవత్సరాలు పై వయసు భారత జాతీయులు మరియు కంపెనీలు/సంస్థలను IREPS: www.ireps.gov.in యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా డివిజన్‌లో SLR లీజింగ్ మరియు NFR ప్రకటన కాంట్రాక్ట్‌ల కొరకు ఇ-వేలానికి ఆహ్వానిస్తున్నారు.

ఇ-వేలం షెడ్యూల్ ఈ క్రింద వివరించబడింది. వేలంలో ఆఫర్ చేయబడిన ఆస్తుల వివరాలు IREPS వెబ్‌సైట్‌లో వీక్షించవచ్చును.

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | వేలంలో ఆఫర్ చేసిన లాట్స్ యొక్క సం.లు | వేలం షెడ్యూల్ తేదీ మరియు తెరిచే సమయం |
|---|---|---|---|
| 1 | SLR లీజింగ్ | రైలు నం 12078 - (FSLR1) | 02.06.2025 10.00 గం.ల వద్ద |
| 2 | | రైలు నం 12713- (FSLR1) | |
| 3 | | రైలు నం 12718- (FSLR1), (FSLR2) | |
| 4 | | రైలు నం 12743-(FSLR1) | |
| 5 | | రైలు నం 12744 - FSLR1) | |
| 6 | | రైలు నం 12749- (FSLR1), (RSLR1) | |
| 7 | | రైలు నం 12787 - (FSLR1), (RSLR1) | |
| 8 | | రైలు నం 12795- (FSLR1) | |
| 9 | | రైలు నం 17208 (FSLR1), (RSLR1) | |
| 10 | SLR లీజింగ్ | రైలు నం 17210-(FSLR1), (FSLR2), (RSLR1) | 03.06.2025 10.00 గం.ల వద్ద |
| 11 | | రైలు నం 17211- (FSLR1) | |
| 12 | | రైలు నం 17219 (FSLR1), (RSLR1) | |
| 13 | | రైలు నం 17221- (FSLR1) | |
| 14 | | రైలు నం 17225 (FSLR2) , (RSLR1) | |
| 15 | | రైలు నం 17231- (FSLR1), (RSLR1) | |
| 16 | | రైలు నం 17247 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| 17 | SLR లీజింగ్ | రైలు నం 17250 - (FSLR1), (FSLR2), (RSLR1) | 04.06.2025 10.00 గం.ల వద్ద |
| 18 | | రైలు నం 17255 - (FSLR1), | |
| 19 | | రైలు నం 17330 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| 20 | | రైలు నం 17644 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| 21 | | రైలు నం 17655 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| 22 | ఇతర NFR ప్రకటన | దక్షిణ సెక్షన్ యొక్క ప్యాకేజ్-E లొకేషన్‌ల క్రింద ప్రత్యేకంగా నిర్దేశించబడిన ఏరియాల వద్ద ప్రకటనల ప్రదర్శన కొరకు కాంట్రాక్ట్. (కృష్ణా కెనాల్-విజయవాడ డివిజన్ యొక్క గూడూరు సెక్షన్) ఈ క్రింది స్టేషన్‌లలో గూడూరు, వెంకటాచలం, వేదాయపాలెం, పడుగుపాడు, బిట్రగుంట, నెల్లూరు, కావలి, ఒంగోలు, సింగరాయకొండ, చీరాల, బాపట్ల, నిడుబ్రోలు, తెనాలి, దుగ్గిరాల మరియు పెదవడ్లపూడి స్టేషన్‌లు. | 02.06.2025 15.00 గం.ల వద్ద |
| | | పాకేజ్-G (విజయవాడ డివిజన్ యొక్క బ్రాంచ్ లైన్) క్రింద స్టేషన్ భవనం లోపల ప్రత్యేకంగా నిర్దేశించబడిన ఏరియాలలో ప్రకటనల ప్రదర్శన కొరకు కాంట్రాక్ట్. మధురానగర్ - మచిలీపట్నం, గుడివాడ - భీమవరం, కాల్దరి మరియు భీమవరం టౌన్-నర్సాపురం) | |

1. ఇ-వేలంలో పాల్గొనటానికి డిజిటల్ సిగ్నేచర్ పొందటం బిడ్డర్ యొక్క బాధ్యత. 2. SBI లో, బిడ్డర్‌కు కరెంట్ అకౌంట్ ఉండవలెను. మరియు అది IREPS లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌తో లింక్ అయి ఉండవలెను. 3. ఇ-వేలంలో పాల్గొనటానికి ఒన్ టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి దానివలన భారతీయ రైల్వేల యొక్క ఏ డివిజన్ యొక్క ఏ వేలంలో అయినా పాల్గొనటానికి ఎటువంటి భూ ప్రదేశాలు హద్దులు ఉండవు. 4. పైన పేర్కొన్న ఇ-వేలం తేదీలపై టైమ్ స్లాట్స్ IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో అందుబాటులో ఉన్నాయి. దయచేసి వాటిని గమనించి ఆ ప్రకారం వేలంలో పాల్గొనండి.

ఇ-వేలం సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఏ అవరోధానికైనా రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. బిడ్డర్లు ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకొని, పాల్గొనటానికి IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) యొక్క హోమ్ పేజ్ యొక్క లెఫ్ట్ నేవిగేషన్ బార్‌లో అందుబాటులో ఉన్న లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మేన్యువల్‌లో వీక్షించవలసినదిగా సూచించడమైనది.

A0766 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# విస్తరిస్తున్న అవయవ వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇదిఅది అని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు ఖాజేసే ఘరానా కార్యక్రమం గతంలో వెలుగుచూసింది. ఆ మధ్య నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన ఆశ్చర్యమే కాదు ఆవేదన కలిగించింది. రోజువారి నిరుపేద అయిన వ్యక్తికి ఏకంగా నలభైఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులను భోంచేసేందుకు రంగం సిద్ధం చేశారు. స్థానిక పోలీసులకు సందేహాలు తలెత్తడంతో మొత్తం కథ బయటపడింది. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసిదాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనే జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. మరొక పక్క కిడ్నీల వ్యాపారం చాపకింద నీరులా విస్తరిస్తున్నది. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసికిడ్నీలు అమ్మేఇద్దరు వ్యక్తులు గతంలో పోలీసులకు పట్టుపడ్డారు. ఇటీవల హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఏకంగా ఒకఆస్పత్రిలో కిడ్నీలు మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో అందిన సమాచారం మేరకు అధికారులు చేసిన ఆకస్మిక దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇతర రాష్ట్రాలతోనే కాదు పొరుగు దేశాలతో ఈ నేరాలకు సంబంధం ఉన్నట్లు తెలియడంతో ఈ కేసును నేరపరిశోధనా విభాగానికి అప్పగించారు. కిడ్నీఅమ్ముకొన్న వ్యక్తి కంటే మధ్యవర్తులకే లాభదాయకంగా ఉండడంతో గతంలో కిడ్నీ అమ్మిన వ్యక్తే ఈ వ్యాపారానికి దళారీగా మారిపోయాడు. కిడ్నీగ్రహీత నుంచి అరవై లక్షల వరకు వసూలు చేసుకుంటే కిడ్నీ ఇచ్చిన వ్యక్తికి ఐదు, పదిలక్షలే ఇస్తున్నట్లు దర్యాప్తులో తెలిసింది. మిగిలింది డాక్టర్లు, అందరి కంటే అగ్రభాగం దళారీకే చెందుతున్నట్లు బయట పడింది. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీవ్యాధులు దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుకమిట్లాడుతున్నట్లు అంచనా. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాలిసిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్న వారికి సినియార్టీని బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ వసతులు కానీ లేవు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశిస్తూ మరణం కోసం ఎదురు చూస్తున్నారు. నరక యాతనను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణ గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ అందుబాటులో లేదని చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయసంగతమైన మార్గం అవుతుంది.


తిరుక్కురళ్

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.


ఆండర్సన్

# ప్రజావాక్కు



### ప్రకటనల వ్యవస్థను ఏర్పాటు చేయాలి

**మనదేశంలో** నదులు, చెరువులు, జలపాతాలు, సముద్రాల వద్ద అనేక మంది నీట మునిగి మరణిస్తున్నారు. ఇందులోపిన్నలు, పెద్దలు, వృద్ధులు అందరూ ఉంటున్నారు. అవగాహనాలోపం, తగు జాగ్రత్తలు పాటించకపోవటం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి నివారించతగిన మరణాలు. ఈత రాకుండా లోతైన నీటిలోకిదిగటం అతిప్రమాదకరం. అన్నీతెలిసి కూడా కొందరు నీటిలోకి దిగి సాహసాలకు ఒడిగడుతుంటారు. సరదా కోసం చేసే పని వారి తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు క్షోభనుమిగులుస్తున్నాయి. ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనల పట్ల ప్రజలలో అవగాహన తేవాలి. నీరు ఉండే అన్ని పర్యాటక ప్రదేశాలు, పుణ్యతీర్థాల వద్ద నిరంతరం మైకు ద్వారా జాగ్రత్తలు, హెచ్చరికలు తెలిపే ఆటోమేటిక్ ప్రకటనల వ్యవస్థను తప్పని సరిగా ఏర్పాటు చేయాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ఆందోళనకరంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య!

**ఇటీవల** కాలంలో మనం గమనించగలిగిన ఒక ముఖ్యమైన సామాజిక సమస్య ట్రాఫిక్ సమస్య. ఇది కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ తీవ్రతరమౌతుంది. ఈ మధ్య కాలంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి కుటుంబంలో కనీసం రెండు వాహనాలు ఉండటం సహజమే అయిపోయింది. కానీ ఈ పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, రోడ్ల విస్తీర్ణం, ట్రాఫిక్ నియంత్రణవిధానాలు పెరగకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా

### టీచర్ల బదలీ షెడ్యూల్ గడువు పెంచాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల బదలీల కోసం రూపొందించిన ట్రాన్స్ఫర్ అప్లికేషన్ సాఫ్ట్వేర్‌లో అనేక సాంకేతిక లోపాలు ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయులకు రావాల్సిన స్టేషన్ పాయింట్లు సర్వీస్ పాయింట్లు సరిగ్గా రావడం లేదు. ముఖ్యంగా రీఅపోర్షన్ గురవుతున్న ఉపాధ్యాయులకు పాత స్టేషన్ పాయింట్లు రావడంలేదు. టీచర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బదిలీల షెడ్యూల్ గడువు పెంచాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### విద్యావ్యవస్థపై రాజకీయ నాటకం

**రాష్ట్రంలో** రాజకీయ నాయకుల పిల్లలు విదేశాలలో చదువుతారు. కానీ వీళ్ల మన ఎడ్యుకేషన్‌ని మారుస్తాం అని బూటకపు మాటలు చెప్తారు. మనం కూడా అదే నమ్ముతాము. ఎందుకని వాళ్ల పిల్లల్ని మన ప్రాంతంలోనే చదువుపించరు. అంటే విద్య వ్యవస్థను వారు మార్చరు అనే భావనతోనే కదా! ఎందుకని ఇన్ని విన్యాసాలు పదవుల కోసమేకదా ! పార్టీలకు అతీతంగా ఏ ఒక్క రాజకీయ నాయకులు ఎందుకు చేయడం లేదు. వారు చేర్పించిఅందరిని ఇన్స్పైర్ చేయచ్చుకదా. ఇలా ఐన మన విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయచ్చు. ఉదాహరణకి ప్రస్తుత కాలంలో ఒక మహిళా జడ్జి గారు ప్రభుత్వ దవాఖానలో ఒక బిడ్డకి జన్మనిచ్చింది. ఇలా ఒక పెద్ద స్థానంలో ఉన్న వ్యక్తులు చేస్తే బాగుంటది. పేరుకు విద్యావ్యవస్థకి కొన్ని వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం కామన్ అయింది ఈరోజుల్లో. ఏరాజకీయ పార్టీదైన ఇదే పరిస్థితి.

-సునీల్ కుర్రే, ఆరేపల్లి, భూపాలపల్లి

### హిందీ నిర్బంధం

**భారతదేశం** భాషా వైవిధ్యానికి నిలయం. ఇటువంటి దేశంలో హిందీని తప్పనిసరిగా విద్యా భాషగా ప్రవేశపెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ యత్నాలు భాషల సమానత్వానికి విరుద్ధంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తమిళనాడు, దీనికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ఎప్పటి నుంచో ద్విభాషా విధానాన్ని (తమిళం, ఆంగ్లం) అనుసరిస్తూ, హిందీని తిరస్కరిస్తోంది. ఇటీవల సీఎం స్టాలిన్ నేతృత్వంలో హిందీ నిర్బంధానికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయడం ఈ అసంతృప్తికినిదర్శనం. త్రిభాషాసూత్రాన్ని అమలుచేయలేదని కేంద్రం తమిళనాడుకు రూ.573 కోట్ల విద్యానిధులను నిలిపి వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇజ్రాయెల్‌ను మందలించాలి

**ఎంత** చెడ్డ మనిషికైనా ఎంతో కొంతమంచితనం ఎక్కడో హృదయాంతరాలలో ఉంటుందంటారు మనపెద్దలు. ఇజ్రాయెల్‌లో ఆదేశ ప్రధానమంత్రి రూపంలో ఉన్నాడు. ఆకలిగొన్న వారికి ఆహారం తీసుకొస్తున్న వాహనాన్ని తన సైనిక బలంతో ఆపివేయడంవలన ఆకలిబాధ భరించలేక అనేకపసిప్రాణాలు గాలిలో కలసిపోయాయి. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా స్వల్పంగా మందలించడంతో కడుపు నిండని ఆహార పదార్థాలను అందించడానికి ఒప్పుకున్నాడట. కరుడుగట్టిన మూర్ఖుడు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ అగ్రరాజ్యంగా అవతరించాలి!

***మీడియాలో వచ్చిన యు.యస్.డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్టులోని విశేషాల వల్ల ఏ విధంగా భారత్ తన ఆయుధ సంపత్తితోపాటు న్యూక్లియర్, కన్వెన్షనల్, అన్ కన్వెషనల్ యుద్ధనైపుణ్యాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో పెంపొందించుకోవాల్సో సంపూర్ణంగా తెలుసుకోవటానికి సహాయపడినట్లుగానే భావించాలి. భారత్ ఆర్థికవ్యవస్థను ఇతర దేశాలకు అందనంతగా పెంచుకొని ప్రపంచంలో నాలుగవస్థానం తెచ్చుకుంది. ఈ పరిణామం వల్ల భారత్ అగ్రదేశంగా ప్రపంచం యావత్తూ లెక్కించే స్థాయికి చేరుకుంది. అందుకనే చైనా, పాకిస్థాన్‌లతోపాటు అమెరికా కూడా దెబ్బతీసే ప్రయత్నాలు ముందు ముందు తలపెట్టే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థ అభివృద్ధేకాదు, రాజకీయంగా కూడా ఈ దేశాలతో సమానంగా ఎదిగే దిశగా ఆపరేషన్ సిందూర్‌తో ముందడుగు వేసింది.***


రావులపాటి సీతారాంరావు

ప్రపంచంలోని ఆర్థికవ్యవస్థలలో భారత్ నాల్గవస్థానానికి ఎగబాకటం అద్భుత పరిణామం అని చెప్పకతప్పదు. నాలుగు ట్రిలియన్ డాలర్లుగా మన ఆర్థికవ్యవస్థ ఎదగటం అందరికీ గర్వకారణం. జపాన్‌ను అధిగమించి నాల్గవ స్థానాన్ని ఆక్రమించుకోవటం నిజంగా ప్రభుత్వం ఆర్థిక ప్రయోగాలలోవెలువర్చిన నేర్పరితనం, పనితీరు, ఇతర దేశాలకు విస్మయాన్ని కలిగిస్తుంది. అమెరికా, చైనా, జర్మనీల తర్వాత భారతదేశం అగ్రస్థానాల జాబితాలో చోటు చేసుకుంది. రాజకీయంగా అందుకనే భారత్ ఎత్తుగడల పరిశీలన అవసరం. చైనాను భారత్‌కు ప్రథమ శత్రువుగా బైటికి చెప్పకపోయినా, ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత్ ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో అని విదేశీ డిఫెన్స్ ఏజెన్సీలు కూడా అంచనాలు వేస్తున్నాయి. అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (డి.ఐ.ఏ) 2025 వరల్డ్ వైడ్ థ్రెట్ ఎసెస్‌మెంట్ జరిపింది. ఆ ఎసెస్‌మెంట్‌లో భారత్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలిబుచ్చింది. 'ఇండియా చైనాను ప్రథమ శత్రువుగా భావిస్తున్నది. పాకిస్థాన్‌ను ఒక సెక్యూరిటీ ప్రాబ్లెం'గా చైనాకు అనుబంధంగా ఉండే దేశంగానే అనుకుంటున్నది. అందుచేత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, దేశానికి అనుసరించే విదేశాంగ విధానం, డిఫెన్స్‌లక్ష్యాలు, ప్రపంచ నాయకత్వాన్ని సాధించే విధంగా చైనాను సమర్థవంతంగా ఎదుర్కొనే రీతిలో, న్యూఢిల్లీ మిలటరీ పవర్‌ను పెంచుకొనే తీరులో ఉంటాయి అని ఈ మధ్య విడుదలయిన వారి రిపోర్టులలో పేర్కొనటం భారత దేశం గమనంలోకి తీసుకుంటుంది. అంతేకాదు మరికొన్ని విశ్లేషణలు కూడా ఆ రిపోర్ట్‌లో ఉన్నాయి. పహెల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ఎదురుదాడి వల్ల వచ్చిన ఒక అవగాహనతో భారత్ ముందడగు వేస్తున్నది. ముందు ముందు ఎదుర్కోవాల్సిన చైనాప్రభావం అధిగమించడానికీ, ప్రపంచాధిపత్యం సాధించడానికీ, త్వరితగతిన డిఫెన్స్ సహచరత్వం పొరుగు దేశాలతో పటిష్టంగా ఏర్పరుచుకొనే ప్రయత్నంలో పడింది. అందుకనే ట్రయినింగ్, ఆయుధాల అమ్మకాలు, సమాచారాన్ని పంచుకోవటంతోపాటు డిఫెన్స్ ఎక్సర్‌సైజులు కూడా హిందూ మహాసముద్ర ప్రాంతాలలో విరివిగా చేస్తున్నది. ఆర్మీపరంగా బలపడాల్సిన అవసరం, ప్రాముఖ్యత ఇప్పుడు భారత్ పూర్తిగా గుర్తించటం వల్లనే ఆ దిశగా ఫలితాలు సాధించడానికి ప్రయత్నలోపం లేకుండా కృషి చేస్తున్నది. వివిధ దేశాల బలాబలాలను అంచనా వేసుకొని అందుకు అనుగుణంగా ఏ విధంగా లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలనే ఆలోచనతోపాటు కృషి కూడా భారత్ చేస్తున్న మాట నిజం. ఇండియా సౌత్ ఈస్ట్ ఏషియన్ రాజ్యాలతో మరింతగా సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి అంటే బ్రిక్స్, షాంగై కోపరేషన్ ఆర్గనైజేషన్‌లతో పరిస్థితులను బాగా మెరుగుపర్చుకొనే దిశగా నడుస్తున్నది. రష్యా వల్ల భారత్ 2024లో మిలటరీని ఆధునికరించుకోగలిగింది.




2025 సంవత్సరంలో కూడా రష్యాతో సంబంధాలు బాగానే ఉంచుకోటానికి కారణం రష్యాతో ముడిపడిన బంధం వల్ల ఆర్థికంగా, డిఫెన్స్‌పరంగా, లాభపడటంతోపాటురష్యా, చైనాల మధ్య బంధం బలపడకుండా ఉండటానికే. అయితే ప్రధాని మోడీ క్రమక్రమంగా రష్యా నుంచి మిలటరీ పరికరాలు సరఫరా చేసుకోవడం తగ్గించుకుంది. అయినప్పటికీ రష్యన్ స్పేర్‌పార్ట్స్ కొన్న రష్యన్ టాంక్స్, ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్స్ నిమిత్తం కొనుగోలు చేస్తూనే ఉంది. భారత్ మిలటరీ సామర్థ్యానికి ఈ ఆయుధ సంపత్తి వెన్నుముకలాంటిది. చైనాతో పాకిస్థాన్ బెదరింపులను తట్టుకోటానికి ఈ ఆయుధాలు అవసరం కూడా. ప్రధాని మోడీ 'మేడ్ ఇన్ ఇండియా' పాలసీని బహుళార్థ సాధనలో వినియోగిస్తూనే ఉన్నారు. డొమెస్టిక్ డిఫెన్స్ ఇండస్ట్రీ సప్లయి విధానంలో మిలటరీ ఆధునీకరణలో భారత్‌లో తయారు చేసిన, చేస్తున్న వాటినే వాడుతుండటం విశేషం. 2024లో భారత్ మిలటరీని ఆధునీకరించటం మొదలుపెట్టింది. దానివల్ల న్యూక్లియర్ కాపబుల్ డెవలప్‌మెంటల్ అగ్ని -2 ప్రైమ్ మీడియం రేంజీ బాలిస్టిక్ మిసైల్స్ (ఎం.ఆర్.బి.యం), అగ్ని-5, (మల్టిపల్, ఇండిపెండెంట్లీ టార్గెట్‌బుల్ రీ ఎంట్రీ వెహికల్‌తోపాటు సెకండ్ న్యూక్లియర్ పవర్డ్ సబ్ మెరైన్‌ను కూడా కమిషన్ చేయగలిగింది. దీనివల్ల న్యూక్లియర్ ఎబిలిటీ, సంపత్తి, ఒక విధంగా మేడ్ ఇన్ ఇండియా ఆలోచనలతో శత్రువులను ఎదుర్కోటానికి భారత్ తనను తాను సిద్ధపర్చుకోవటం జరుగుతున్నది. పాకిస్థాన్ భారత్‌ను ఎదుర్కోటానికి మిలటరీ ఆధునీకరణతోపాటు, యుద్ధంలో వాడాల్సిన న్యూక్లియర్ ఆయుధ సంపత్తిని మెరుగుపర్చుకుంటున్నది. సాంప్రదాయ మిలటరీ సంపత్తితో యుద్ధాలు జయించే భారత్‌కు దీటుగా జవాబివ్వడానికి ఈ విధమైన ఆధునీకరణ అవసరమని పాకిస్థాన్ భావిస్తున్నది. విదేశాల నుంచి స్నేహ దేశాల నుంచి పాకిస్థాన్ డబ్లుయూ-ఎం-డీ అప్లయి చేసే వస్తువులు కూడా ఇండియాను దెబ్బతీయడానికి తెప్పించుకుంది. (పహెల్గాం ఎటాక్ తర్వాత ఆపరేషన్ సిందూర్‌తో కొత్త తరహా దాడికి దిగినభారత్‌తో అలాంటి పాకిస్థాన్ ఆయుధాలుకూడా పనికిరాలేదని భారత్ యుద్ధనిపుణులు అనుకోవడంలో ఆశ్చర్యం లేదు. రిపోర్టులో ఈ వివరాలు లేవు. కేవలం మన నిపుణుల అంచనా మాత్రమే. ఇండియా, చైనాలమధ్య జరిగిన అక్టోబర్ 2024 ఒడంబడిక (డిప్సాంగ్, డెమ్‌చోక్‌లో ఒకరికొకరు తలపడకుండా ఉండేందు కోసం చేసుకున్న ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ ఈ రిపోర్టు ఎన్నోఏళ్ల నుంచి ఉన్న వైరం ఈ ఒప్పందం వల్ల సమిసిపోలేదు అనికూడా పేర్కొంది. ఇంకా అడపాదడపా ఈగొడవ తాలూకు ఛాయలు (2020 ఘటనలో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ దాటారని ఇరు దేశాల సైన్యాలు గొడవపడి సైనికుల ప్రాణాలు పోగొట్టుకున్నాము) చెదురు మదురు సంఘటనలతో బయటపడ్తూనే ఉన్నాయి అని ఈ రిపోర్టులో పొందుపర్చటం గమనించక తప్పదు. మీడియాలో వచ్చిన యు.యస్.డిఫెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్టులోని విశేషాల వల్ల ఏ విధంగా భారత్ తన ఆయుధ సంపత్తితోపాటు న్యూక్లియర్, కన్వెన్షనల్, అన్ కన్వెషనల్ యుద్ధనైపుణ్యాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో పెంపొందించుకోవాల్సో సంపూర్ణంగా తెలుసుకోవటానికిసహాయపడినట్లుగానే భావించాలి. భారత్ ఆర్థికవ్యవస్థను ఇతరదేశాలకు అందనంతగా పెంచుకొని ప్రపంచంలో నాలుగవస్థానం తెచ్చుకుంది. ఈ పరిణామంవల్ల భారత్ అగ్రదేశంగా ప్రపంచం యావత్తూ లెక్కించే స్థాయికి చేరుకుంది. అందుకనేచైనా, పాకిస్థాన్‌లతోపాటు అమెరికా కూడా దెబ్బతీసే ప్రయత్నాలు ముందు ముందు తలపెట్టే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థ అభివృద్ధేకాదు, రాజకీయంగా కూడా ఈదేశాలతో సమానంగా ఎదిగే దిశగా ఆపరేషన్ సిందూర్‌తో ముందడుగువేసింది. ●

# ప్రపంచ దేశాలను దూరం చేసుకుంటున్న ట్రంప్ విధానాలు

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ పటంలోని స్థానాన్ని గణనీయంగా మార్చింది. అతని విధానాలు, ప్రసంగాలు మిత్రరాజ్యాలను దూరం చేశాయి. ప్రత్యర్థులను ప్రోత్సహించాయి. ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని బలహీనపరిచాయి. అమెరికా దీర్ఘకాలంగా దాని విదేశీ జోక్యాల వల్ల విమర్శలను ఎదుర్కొంటుంది. ఇప్పుడు ట్రంప్ పాలనతో మరింత స్థిరపర్చింది. ఇప్పుడు అమెరికా ను స్వార్థపూరిత దేశంగా చిత్రీకరించబడింది. సహజంగా ప్రపంచంలో అమెరికా పట్ల ఉన్న ద్వేషాన్ని ట్రంప్ పాలన మరింత విశాలం చేసింది. ట్రంప్ అత్యంత హానికరమైన వారసత్వాలలో ఒకట బహుళపక్ష వాదాన్ని తిరస్కరించడం. అతను పారిస్ క్లైమేట్ ఒప్పందం నుండి అమెరికాను వైదొ లిగేలా చేశారు. వాతావరణ మార్పులతో పోరాడే ప్రపంచ ప్రయత్నాలను విస్మరించాడు. అలాగే, ఇరాన్ అణు ఒప్పం దం (జేసీపీఓఏ) నుండి బయటకు వచ్చి, మధ్య ప్రాచ్యంలో అస్థిరతను పెంచారు. ఈ చర్యలు అమెరికా సామూహిక భద్రత కంటే స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందనే అభిప్రాయాన్ని ధృవపరిచాయి. వాణిజ్య యుద్ధాలు కూడా ట్రంప్ మరొక నిదర్శనం. కెనడా, యూరోపియన్ యూనియన్ జపాన్ వంటి మిత్రదేశాలపై సుంకాలు విధించడం ద్వారా, ఈఆర్థిక భాగస్వాములను సహకారులుగా కాకుండా 'పరాన్న జీవులుగా' చిత్రీకరించారు. ట్రంప్ చర్యలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీసాయి. ఎత్తుకు పైఎత్తు వేసే జిత్తుల మారి తనాన్ని పెంచేలా చేశాయి. వాణిజ్యాన్ని 'జీరోసమ్' గేమ్‌గా చూడటం ద్వారా, అమెరికా నాయకత్వంపై నమ్మకాన్ని కోల్పోయింది. ట్రంప్ అధికారవాద నాయకులతో ఉన్న సన్నిహిత సంబంధాలు అమెరికాకు ఉన్న కన్నింగ్ ఇమేజ్‌ను పెంచాయి. వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జాంగ్అన్ వంటినాయకులను మెచ్చుకోవడం, ప్రజాస్వామ్యాలు నియంతృత్వాల మధ్య తేడాలు లేవని సూచించింది. సిరియా నుండి అకస్మాత్తుగా సైనికులను వెనక్కి తీసుకోవడం, ఐఎస్ ఐఎస్‌తో పోరాడిన కుర్దిష్ మిత్రులను ద్రోహం చేయడం వంటివి అమెరికా వాగ్దానాలు నమ్మదగినవి కావని ప్రపంచానికి చాటింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పట్ల అతని వైఖరి కూడా విధ్వంసకరమైనది. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో (డబ్ల్యూహెచ్ఓ)కు నిధులను కత్తిరించడం అమానుషం. ఆరోగ్య విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని విస్మరించడం వంటివి అతని 'అమెరికా ఫస్ట్' విధానం స్వార్థపూరిత ప్రమాదాలను బయట పెట్టాయి. దేశీయంగా, ఆఫ్రికన్ దేశాలను 'చెత్త దేశాలు' అని పిలవడం, వలస దారులపై దాడిచేయడం, జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శనలను విస్మరించడం వంటి ట్రంప్ విభజనకరమైన ప్రసంగాలు అమెరికా ఒక జాత్యాహంకార, విదేశీ విరోధ శక్తిగా భావించబడేలా చేశాయి. ట్రంప్ తర్వాతి నాయకులు మిత్ర రాజ్యాలతో సంబంధాలు మరమ్మత్తు చేయవచ్చు, కానీ నష్టం అలాగే మిగిలిపోయింది. అమెరికా అనూహ్యమైన, స్వార్థ పూరితమైన దేశంగా సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూసింది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూపే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరిం చడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళపక్ష సహకారానికి కట్టుబడటం అవసరం. ●

# రైతులను ముంచుతున్న 'నకిలీ'లు

కామిడి సతీష్ రెడ్డి

వానా కాలం సీజన్ వచ్చిందంటే చాలు రైతులకు నకిలీల బెడద తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి సాగుచేస్తే తీరా చేతికొస్తుందనుకున్న పంట రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మొదట్లోనే నకిలీ విత్తనాల ఆటకట్టిస్తే పంట చేతికొచ్చి, నష్టాల్లేకుండా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. వానాకాలం సీజన్ కంటే ముందే నకిలీ విత్తన ముఠా చేయని ప్రయత్నమంటూ ఉండదు. లూజ్ విత్తనాలను ఆకర్షణీయమైన కవర్లలో ప్యాకింగ్ చేసి రైతులకు తక్కువ ధరలకే అంటగడుతూ నిలువునా మోసం చేయడం దళారులకు అలవాటుగా మారింది. అధికార యంత్రాంగం ఎన్నిచర్యలు తీసుకుంటున్నా, ఏదో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. ప్రతీ వానాకాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం విత్తనాల బెడద రైతాంగానికి పెను సవాల్‌గా మారింది. అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కెట్‌లో ఉండటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. ప్రధానంగా వరి, పత్తి విత్తనాలు నాసిరకం కావడంతో రైతులకు నష్టాలు తప్పడంలేదు. తీరా పత్తి పంటలో దిగుబడి రాక రైతులు ఆర్థికంగా దెబ్బతింటుండగా వరిలో సైతం తెగుళ్లు, తాలు, నాణ్యతలేకపోవడంతో రైతులు పంట చేతికొచ్చే సమయంలో లబోదిబోమంటున్నారు. వరి, పత్తి విత్తనాల విషయంలో దళారులదే పెత్తనమైంది. గ్రామీణ ప్రాంతాల్లో దళారులు రైతులను మచ్చిక చేసుకుని తక్కువ ధర, అధిక దిగుబడులు, తక్కువ సమయంలో పంట చేతికి వస్తుందని నమ్మించి నాసిరకం విత్తనాలు అంటకడుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రత్యేక బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నా దళారుల దందాను నిలువరించలేకపోతున్నారు. గత ఏడాది మేలో అన్నిజిల్లాల్లో వ్యవసాయ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పలు జిల్లాల్లో పలుచోట్ల కేసులను కూడా నమోదు చేసిన సందర్భాలున్నాయి. ఒకానొక దశలో పీడీ యాక్టును కూడా అమలు చేశారు. అయినప్పటికీ విత్తనాల నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతూ వస్తున్నాయి. పెట్టుబడులు చేతిలో లేని రైతులు తక్కువ ధరకు వచ్చే విత్తనాలను తీసుకుని వేసిన సందర్భాలూ ఉన్నాయి. దీంతోనే రైతులు నష్టపోతున్నారు. తాజాగా ఆయా జిల్లాల్లో ఉన్నతాధికారులు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటుచేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ శాఖతోపాటు పోలీసుశాఖ, రెవెన్యూశాఖ సమన్వయంతో పలు టీంలు ఏర్పడి తనిఖీలు విస్తృతంగా చేయాలని నిర్ణయించాయి. అయితే ప్రతీ సంవత్సరం తనిఖీలు చేస్తున్నా, ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల బెడద తప్పడం లేదు. అన్ని జిల్లాల్లో గతంలో లూజు పత్తి విత్తనాలు పెద్దఎత్తున స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నెల నాలుగోవారం నుంచి వ్యవసాయసీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే దుక్కులను దున్నుకునిసిద్ధం చేసుకున్నారు. ఈ నెలాఖరులోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతోపాటు తెలంగాణలో సైతం ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. ఈనేపథ్యంలో అన్ని జిల్లాల్లో వర్షాలు కురిస్తే ముందుగానే విత్తనాలు వేస్తారు. ఈ నెలచివర్లో రోహిణి కార్తె ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా వరితోపాటు పత్తి అంతా కలిపి కోట్లాది హెక్టార్లలో పంటలు సాగుకానున్నాయి. కొందరు డీలర్లది ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు డీలర్లు తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని రాజకీయ పార్టీలతో సంబంధాలున్నాయని బాహాటంగా పేర్కొం



టూ దందాలకు పాల్పడుతున్నట్లు రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. సీజన్‌లో తమ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేయకుండా ఉండేలా తమకు ప్రజాప్రతినిధుల అండ ఉందని చెబుతుండటం గమనార్హం. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్‌లో పోలీస్, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులున్నారు. ప్రతీ సీజన్‌కు ముందు టాస్క్‌ఫోర్స్ అధికారులను తప్పుదోవ పట్టించేవిధంగా పత్తి విత్తనాలు విక్రయించే రంగంలో ముదిరిపోయిన కొందరు డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈసారైనా టాస్క్‌ఫోర్స్ అధికారులు పత్తి విత్తనాలు విక్రయించే డీలర్లపై నిఘా పెట్టి తనిఖీలు చేస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది. ఆంధ్ర నుంచి నిషేధిత బీటీ3 విత్తనాలువస్తున్నాయి అమెరికా దేశంలోని మోనో శాంటోను కంపెనీకి చెంది బీటీ3 రకం విత్తనాలపై దేశవ్యాప్తంగా నిషేధం ఉంది. బీటీ3 విత్తనాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేదు. బీటీ1, బీటీ2 రకాలకు మాత్రమే అనుమతి ఉంది. దాదాపు 20 ప్రధాన కంపెనీలకు చెందిన అనుమతిగల విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఇకపోతే నిషేధిత విత్తనాల వల్ల కాలుష్యంతో ముప్పువాటిల్లే అవకాశంతోపాటు అనేక రకాలుగా నష్టాలున్నాయి. వివిధ జిల్లాల్లో అత్యధికంగా పత్తి జిన్నింగ్ మిల్లులు ఉండటంతో విత్తనోత్పత్తి సులువుగా జరుగుతుంది. అన్నిరకాల విత్తనాలు నష్టం కలిగించనప్పటికీ దళారుల జోక్యంతో బీటీ2 రకం విత్తనాల పేరిట బీటీ3 రకం విత్తనాలను అంటగడుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి సైతం వచ్చినట్లు సమాచారం. దీంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల నుంచి సైతం అన్ని జిల్లాలకు నాసిరకం విత్తనాలతోపాటు బీటీ3 రకం విత్తనాలు కూడా చేరుతున్నట్లు తెలుస్తోంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ సరిహద్దులోనే మాచర్ల ఉండటంతో సులువుగా వివిధ మార్గాల్లో నకిలీ పత్తివిత్తనాలు చేరుతున్నాయి. మహారాష్ట్ర నుండి కూడా వస్తున్నాయి. వాస్తవానికి అయితే చాలామంది డీలర్లు, వ్యాపారులు రైతులు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే వారికి బిల్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ చాలాచోట్ల రశీదు ఇవ్వకుండా రైతులనుమభ్య పెట్టి పంపించి వేస్తున్నా సంఘటనలున్నాయి. పంట దిగుబడులు తక్కువగా వచ్చినప్పుడు రైతులు నిలదీస్తారన్న భయంతో ఏ వ్యాపారి కూడా బిల్లులు ఇవ్వడం లేదు. ఒక ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌ల నుంచి కూడా వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రంలోకి రోడ్డుమార్గం ద్వారా పట్టుబడుతామన్న ఆలోచనతో కొంతమంది దళారులు రైళ్లలో తరలించడం, లేదంటే ట్రాన్స్‌ఫోర్ట్ వాహనంలో జిల్లాలకు చేరవేస్తున్నారు. ఒరిజినల్ కంపెనీలకు చెందిన ప్యాకెట్ల మాదిరిగానే నకిలీ ప్యాకెట్లు తయారుచేసి అందులో నాసిరకమైన పత్తి విత్తనాలను నింపి రైతులకు అంటగట్టే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గత సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు వరితోపాటు పత్తి విత్తనాలకు సంబంధించిన నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. కొంతమంది మధ్య దళారులు పత్తి వేసే రైతులను తీసుకువెళ్లి నాసిరకం విత్తనాలు అంటగట్ట డంతోపాటు వారు డిస్కౌంట్ ఇస్తున్న మాదిరిగా వ్యవహరించి భోజనాల ఖర్చులు ఇవ్వడం, రానుబోను వాహన చార్జీలు ఇచ్చి మభ్యపెట్టి మోసం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతీ రైతు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఇతర ప్రాంతాల నుంచి బీటీ2 విత్తనాల పేరిట బీటీ3 విత్తనాలను అంటగట్టే ప్రమాదం ఉంది. బీటీ3ని కేంద్రం నిషేధించింది. రైతులు పూర్తి స్థాయిలో అనుమతులున్నా డీలర్లు, వ్యాపారుల వద్దే విత్తనాలను కొనుగోలు చేసి రశీదులు తీసుకోవాలి. నాణ్యమైన విత్తనాలకు మాత్రమే అనుమతి ఇవ్వాలి. లైసెన్స్ ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. మధ్య దళారుల వద్ద ఎట్టిపరిస్థితులోను విత్తనాలను కొనుగోలు చేయవద్దు. ●

## డిఐఇఓగా ఆంజనేయులు బాధ్యతలు స్వీకరణ

**ఒంగోలు టౌన్, మే 29, ప్రభాతవార్త**



ఇంటర్ విద్య జిల్లా అధికారిగా తాళ్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండపల్లి ఆంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెపి రంగనాయకులు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ విశ్వనాథ్, వెంకట్రావు, కాంట్రాక్టు లెక్చరర్స్ జెఎసి కె.సురేష్, నాన్ టీచింగ్ సంఘం సురేష్‌బాబు, అనిల్ పుష్పగుచ్చాలతో అభినందించారు.

## శివారు ప్రాంతాల అభివృద్దే లక్ష్యం

### - కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, మే 29, ప్రభాతవార్త**



శివారు ప్రాంతాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు కృషి చేస్తున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. గురువారం మాచవరం, విశ్వబ్రాహ్మణ కాలనీ, కాశిరెడ్డి కాలనీ తదితర శివారు ప్రాంతాల్లో ఆయన మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపార అవకాశాల కల్పనతో పాటు మౌలిక సదుపాయాలైన రహదారులు, నీటి సరఫరా, విద్యుత్ , మురికి నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా శివారు ప్రాంతాల్లో అభివృద్ధిని సాధించగలమని చెప్పారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, మేస్త్రీ రత్తయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఒక ఆయుధం

### - మహిళలకు శక్తిని నూరిపోసే శిక్షణ

**కనిగిరి, మే 29, ప్రభాతవార్త**



స్థానిక వనిత శిక్షణ కేంద్రంలో మహిళలందరికి, ముఖ్యంగా విద్యార్థినుల కోసం నిర్వహిస్తున్న కరాటే శిక్షణ కార్యక్రమం మంచి స్పందనను పొందుతోంది. ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది ఒక శక్తివంతమైన ఆయుధంగా మారుతుందని కరాటే మాస్టర్ సుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల భయాందోళనకు ప్రతిఘటించడానికి కరాటే ముఖ్యమైన పాఠంగా మారింది. ఇది కేవలం శారీరకంగా రక్షణకే కాదు, మానసిక ధైర్యాన్ని కలిగిస్తుందని వివరించారు. సంస్థ డైరక్టర్ బి.సుమ మాట్లాడుతూ చెడుని ఎదుర్కొనే ధైర్యాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, ఆడ పిల్లలు చిన్న నాటి నుండే కరాటే వంటి శిక్షణలో పాల్గొనాలి. నేడు సమాజంలో జరిగే అనేక ఆకృత్యాల నుంచి తమను తాము రక్షించుకోవడం అనివార్యమైంది. అందుకే తల్లిదండ్రులు తమ కుమార్తెలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కరాటే శిక్షణకు ప్రోత్సహించాలని సూచించారు. వనిత శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం నిత్యం కరాటే తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఇందులో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శిక్షణ పొందుతున్న వారు కేవలం శారీరక దృఢతే కాక, మానసిక స్థైర్యాన్ని కూడా సంపాదిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. సమాజంలో మహిళల భద్రతపై అవగాహన పెరుగుతున్న ఈ సందర్భంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఆడ పిల్లలకు అవసరమైన రక్షణ బలం, ఆత్మవిశ్వాసం కలిగించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ బూచేపల్లి

**ముండ్లమూరు, మే29, ప్రభాతవార్త**



మండలంలో గురువారం పలు గ్రామాల్లో పలువురిని పరామర్శించి పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే, వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ముందుగా మండలంలోని పూరిమెట్ల గ్రామంలో కనుక దశరథరామిరెడ్డి వారి నూతన గృహ ప్రవేశ, పంచల ఫంక్షన్లకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ బూచేపల్లి. అనంతరం మండలంలోని ఈదర గ్రామంలో ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న పార్టీ స్టూడెంట్ అధ్యక్షులు మహేంద్రారెడ్డి తండ్రిని పరామర్శించిన డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. అనంతరం పూరిమెట్ల గ్రామంలో ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డిని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. అదే విధంగా ఉల్లడల్లు గ్రామంలో, సింగన్నపాలెం గ్రామంలో పసుపుగల్లు గ్రామాల్లో పలువురిని





పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మనందరెడ్డి, మండల కన్వీనర్ చింత శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి సూదిదేవర అంజయ్య, జడ్పీటీసీ రత్నరాజు, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, సర్పంచ్ కందిమల్ల గీతాంజలి, వైసీపీ నాయకులు గొంది అప్పిరెడ్డి, నరసింహారావు, మేకల వెంకటేశ్వరరెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, పాలడుగు చిరంజీవి, అన్నపురెడ్డి బిక్షాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోవర్టులతో నిండిపోయెనే

**ఒంగోలు టౌన్, మే 29, ప్రభాతవార్త**

కోవర్టులు లేకుండా చేస్తామని మహానాడులో టిడిపి అధినేత చెప్పినప్పటికి కొన్ని చోట్ల కోవర్టులు చెలరేగిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఒంగోలు నగర రాజకీయాలను చూస్తే ఏ స్థాయిలో కోవర్ట్ ఆపరేషన్ జరుగుతున్నదో తెలిసిపోతుంది. పార్టీలో పట్టు కోసం, నగర పాలక ఎన్నికలలో గెలుపు కోసం కోవర్టులనే నమ్ముకున్న పరిస్థితి. సొంత క్యాడర్ కంటే కోవర్టులకే ప్రాధాన్యం. కోవర్ట్ ఆపరేషన్ మీదంటే, మీదంటూ కూటమి నేతలు పరస్పర విమర్శలు. వైసిపికి కోవర్టులు అనడంతో ప్రతిపక్షాన్ని లాగినట్లయింది. ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కోవర్టుల జెఎసిలకే జెఎసి పెడతామన్నట్లుగా చతుర్ముఖ రాజకీయం నగర వాసులకు విందుగా, పసందుగా ఉందనే.

## 31న పెన్షన్‌ల పంపిణీ

**ఒంగోలు టౌన్, మే 29, ప్రభాతవార్త**

జూన్ 1 ఆదివారం కావడం వల్ల మే 31, జూన్ 2న ఎన్‌టిఆర్ భరోసా, పెన్షన్‌ల పంపిణీ జరుగుతుందని నగర పాలక సంస్థ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు సచివాలయ సిబ్బంది, నగర పాలక సంస్థ సిబ్బంది ద్వారా పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందిస్తామని, ఇతర ప్రదేశాలకు వెళ్లిన పెన్సన్ దారులు తేదీల మార్పు గమనించాలని తెలిపారు.

## బలీయంగా బహుజన రాజకీయం

**ఒంగోలు టౌన్, మే 29, ప్రభాతవార్త**

కాన్షీరామ్ పంథాలో బహుజనులను ఏకం చేయడంలో తడబడ్డ నేతలు ఇప్పుడు చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. బిఎస్‌పిలో చేరిన ఇద్దరు ఐపిఎస్‌లు భిన్న కారణాలతో పార్టీని వీడటం చూశాం. ఒకరు బిఆర్ఎస్‌లో చేరి సతమతమవుతుంటే మరొకరు ఎఐబిఎస్‌పి నిర్మాణంలో వున్నారు. అనూహ్య పరిస్థితులలో బిఎస్‌పిని వీడిన రాష్ట్ర అధ్యక్షులు విశ్రాంత ఐపిఎస్‌తో జత కట్టి జన సమీకరణ చేస్తున్నారు. ఎఐబిఎస్‌పి, లిబరేషన్ కాంగ్రెస్ క్యాడర్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలంగా వుండటంతో స్థానిక రాజకీయం వేడెక్కింది. స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు వస్తుండటంతో రెండు క్యాంప్‌ల ఎత్తుగడలు అంచనా వేయలేని స్థితిలో కూటమి నేతలు ఉన్నారు. మాట వినకుంటే ఒడకొడతాం అన్న కాన్షీరామ్ మాటలను నిజం చేస్తారన్న భయం వచ్చేసింది. కోవర్ట్ రాజకీయాలతో పతనం కంటే వీరితో రాజీ మేలు అని భావిస్తున్నట్లు సమాచారం.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు చివరి రోజు వేదికపై ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి, డోలా, ఎమ్మెల్యేలు దామచర్ల, ఏలూరి, ముత్తుముల, సత్య, నూకసాని, ఎరిక్షన్‌బాబు తదితరులు.

# కలెక్టర్‌కే టోకరా వేసిన అధికారులు

- *భూకబ్జా దారులతో కుమ్మక్కు*
- *పరస్పర విరుద్ధమైన నివేదికలు*
- *నివేశన స్థలాలు, కరకట్టల ఆక్రమణలకు ప్రోత్సాహం*
- *వేటపాలెం తహాశీల్దార్, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదులు*

**చీరాల, ప్రభాతవార్త**

వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్ట, సోన పోరంబోకు భూములతో పాటు దత్త క్షేత్రం కాలనీలో రోడ్డు ఆక్రమణలను ప్రోత్సహిస్తూ అవినీతికి పాల్పడి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడంతో పాటు ఆక్రమణలు తొలగించకుండానే తొలగించినట్లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తప్పుదారి పట్టించే విధంగా పరస్పర విరుద్ధమైన ద్వంద్వ ప్రమాణాలతో తప్పుడు నివేదికలతో అధికార దుర్వినియోగం చేస్తున్న వేటపాలెం మండల తహాశీల్దార్ పి.పార్వతి, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి వి.రామమోహన్‌రావు వ్యవహార శైలిపై స్థానిక ప్రజలతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.

**కరకట్ట, సోన పోరంబోకు ఆక్రమణః**

వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్ట, సోన పోరంబోకు భూమి 75 సెంట్లు ఆక్రమించి కల్లూరి నాగరాజు కుటుంబం నిర్మించిన ఇనుప కంచెల ఫెన్సింగ్ తొలగించకుండానే తొలగించినట్లు తప్పుడు నివేదికలతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తప్పుదారి పట్టించి అధికార దుర్వినియోగం చేసి ప్రభుత్వ భూముల కబ్జాలను, ఆక్రమణలను ప్రోత్సహించారు. తహాశీల్దార్ పి.పార్వతి, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి వి.రామమోహన్‌రావు, వేటపాలెం ఎంపీడీఓల వ్యవహారంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు ఫిర్యాదులు నమోదు కావడంతో జిల్లా ఉన్నతాధికారులు అయోమయంలో పడ్డారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదు బీపీటీ 2025022169 విచారణలో భాగంగా వేటపాలెం తహాశీల్దార్ 2024 మే 2 =న చీరాల ఆర్డీఓకు సమర్పించిన నివేదిక ప్రకారం చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రామమోహన్‌రావు స్వయంగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో కలిసి ఏప్రిల్ 25న ఇనుప కంచెలను, ఫెన్సింగ్ ను తొలగించారని వేటపాలెం ఎంపీడీఓ నివేదిక ద్వారా తెలిసినట్లుగా పేర్కొంటూ కరకట్ట ఆక్రమణ ఫెన్సింగ్‌లను తొలగించడం ద్వారా అర్జీ పరిష్కరించబడిందని కలెక్టర్ కార్యాలయాన్ని



తప్పుదారి పట్టించారు. ఇదే విషయమై నమోదైన మరొక ఫిర్యాదు బీపీటీ 20250213270 విచారణ జరిపి చల్లారెడ్డిపాలెం వీఆర్వో రఫీ, విష్ణు ప్రియ, సచివాలయ సర్వేయర్ శివప్రసాద్ తదితరులు 75 సెంట్లు సోన పోరంబోకు భూమి ఆక్రమణ చేసి ఇనుప కంచెలతో ఆక్రమిత భూమికి ఫెన్సింగ్ యధాతదంగా ఉన్న విషయాన్ని వేటపాలెం తహాశీల్దార్‌కు తెలిసినప్పటికి ఇనుప కంచెల ఫెన్సింగ్ తొలగించినట్లుగా తప్పుడు నివేదిక ద్వారా జిల్లా ఉన్నతాధికారులకు తెలిపారు. ఇదే విషయమై నమోదైన మరొక ఫిర్యాదు బీపీటీ 20250508255 నందు పంచాయతీ కార్యదర్శి 2025 మే 21న సమర్పించిన తప్పుడు నివేదికలో ఫిర్యాదు దారుడు ఉద్దేశపూర్వకంగా పదేపదే తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడని ఆరోపించడం ద్వారా రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు వారి అసమర్థత, అవినీతిని కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేశారు. అందుకే ఆక్రమణల విషయమై నోటీసులు అందుకున్న కల్లూరి నాగరాజు కుటుంబంపై భూ ఆక్రమణల 1905 సెక్షన్-6 , సెక్షన్-7 ప్రకారం జీవో ఎంఎస్ నెం.188 పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు 2011 జులై 21న ప్రకారం చేపట్టాల్సిన చట్టపరమైన చర్యలను నివేదికలో ఎక్కడా ప్రస్తావించలేదు.



**నివేశన స్థలం స్వాధీనం, అక్రమ భవన నిర్మాణం తొలగింపుః**



చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని దత్తక్షేత్రం కాలనీలోని 6వ నెంబర్ ప్లాట్ లబ్ధిదారు మన్నేపల్లి రాజేశ్వరి, దుర్గారావు నివేశన స్థలం క్రయ విక్రయాలు జరపడమే కాకుండా, కొనుగోలు దారు సయ్యద్ యూసఫ్ రోడ్డు ఆక్రమించి అక్రమ భవన నిర్మాణం చేసిన విషయమై నమోదైన ఫిర్యాదు బీపీటీ 2024111313 విచారణ అనంతరం గత సంవత్సరం నవంబర్ 30న వేటపాలెం తహాశీల్దార్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించిన నివేదిక ప్రకారం ప్లాట్ నంబర్ 6 నివేశన స్థలం క్రయ విక్రయాలుజరగలేదని కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో అవినీతికి పాల్పడిన వేటపాలెం తహాశీల్దార్ పి.పార్వతి, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు అక్రమ భవన నిర్మాణం నిలిపివేశామని నివేదికలు ఇస్తూనే, భవన నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించినారు. ఇదే అంశంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదు అయిన ఫిర్యాదు విచారణలో భాగంగా వేటపాలెం తహాశీల్దార్ మార్చి 25న చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిక సమర్పించిన నివేదిక నందు ప్లాట్ నంబర్ 6 నందు నివేశన స్థలం క్రయ విక్రయాలు జరిగింది. వాస్తవేమేనని నివేశన స్థలం తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిసినప్పటికి ఈ రోజు వరకు స్వాధీనం చేసుకోలేదు. రోడ్డు మార్జిన్ ఆక్రమించి చేపట్టిన అక్రమ భవన నిర్మాణం పునాదుల నుండి స్లాబ్ నిర్మాణం వరకు పలు మార్లు వివిధ దశలలో ఫిర్యాదులు చేసినప్పటికి పట్టించుకోకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి ఉద్దేశపూర్వకంగా అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను ప్రోత్సహించారు. కల్లూరి నాగరాజు కుటుంబం, ఇతరులు భూ కబ్జాలు, తప్పుడు రెవెన్యూ రికార్డ్స్ సృష్టించడం, అక్రమ పద్దతిలో ప్రభుత్వ భూములు, నివేశన స్థలాలు పొందిన విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు నమోదైన ఫిర్యాదు విచారణ అనంతరం వేటపాలెం తహాశీల్దార్ 2024 ఆగష్టు 8న రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించిన నివేదిక ప్రకారం, సర్వీస్ మెన్ కోటా ముసుగులో అక్రమ పద్ధతిలో కొత్తపేట రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ 381- 1 బీ5 నందు ఎకరం వ్యవసాయ భూమి పొందారని, దత్తక్షేత్రం కాలనీలో అక్రమ పద్ధతుల్లో విచ్చేసిన స్థలాలు ఒకే కుటుంబానికి పొందారని పలు రోడ్డు మార్జిన్‌లు, ఖాళీ స్థలములు ఆక్రమించారని విచారణ పూర్తయిన తదుపరి చట్టపరమైన చర్యలు, అక్రమ పద్ధతులు పొందిన పట్టాలు పొజిషన్‌లు రద్దుకు సిఫార్సు చేశారు.

**ఫిర్యాదుదారుపై అక్రమ కేసులు, వేదింపులుః**

వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్ట ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కోరుకొండ ధనుంజయరావు చేసిన ఫిర్యాదు పరిష్కరించకపోగా కల్లూరి నాగరాజు కుటుంబం కోసం రెవెన్యూ శాఖ పని చేస్తున్నట్లు వ్యవహరించడంపై వేటపాలెం తహాశీల్దార్ అవినీతి వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ధనుంజయరావు మరో ఫిర్యాదు చేయడంతో కక్ష పూరితంగా వ్యవహరించిన వేటపాలెం తహాశీల్దార్ భూ కబ్జాదారుడు కల్లూరి నాగరాజు చేత వేటపాలెం పోలీసు స్టేషన్ నందు తప్పుడు ఫిర్యాదు బైండోవర్ కేసు నమోదు చేయించి ఫిర్యాదుదారు గొంతు నొక్కివేస్తూ కక్షపూరితంగా వేదింపులకు తహాశీల్దార్ పి.పార్వతి శ్రీకారం చుట్టారని బాధితుడు ధనుంజయ్ తెలిపారు.

**- విచారణ జరుపుతున్నాంః చీరాల ఆర్డీఓ**

వేటపాలెం మండలంలో జరుగుతున్న భూ కబ్జాలు ఆక్రమణలు, నివేశన స్థలాల అమ్మకాలు కొనుగోళ్లపై తమకు ఫిర్యాదులు అందాయని, జిల్లా సర్వేయర్స్ టీమ్‌తో విచారణ జరుపుతున్నామని, ఏ అధికారి అయిన అవినీతి అక్రమాలకు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కఠినమైన చర్యలు తీసుకుంటామని, పద్యాలు ఆక్రమణలు వ్యవహారంలో కఠినంగా వ్యవహరిస్తామని చీరాల ఆర్డీఓ టి.చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.

## జూన్ 6న పెన్షనర్ల సదస్సు

**ఒంగోలు టౌన్, మే 29, ప్రభాతవార్త**

పెన్షనర్ల సదస్సు జూన్ 6న సాయంత్రం 4 గంటలకు యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘాల జెఎసి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిపై చర్చ అనంతరం కార్యాచరణ ప్రకటన కావున పెన్షనర్లు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



## పొదిలి ఆర్టీసీ డిపోలో రీజనల్ మేనేజర్ ఆకస్మిక తనిఖీ

**కొనకనమిట్ల, మే29, ప్రభాతవార్త**


పొదిలి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ బుధవారం తనిఖీ నిర్వహించారు. డిపోలో ఉన్న కార్గో సేవల గురించి విచారణ చేశారు. గ్యారేజ్‌ని పరిశీలించారు. గ్యారేజ్ మెకానిక్‌లతో మాట్లాడి రాత్రి వేళ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సామాగ్రి తృప్తికరంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆర్ఎం వెంట సూపరింటెండెంట్ ఫణి కుమార్, డిపో మేనేజర్ శంకర్‌రావులు ఉన్నారు.

# రెవెన్యూలో కుర్చీలాట

### - అక్కడికక్కడే మారుతు ఏళ్లతరబడి కలెక్టరేట్‌లో తిష్ట

**ఒంగోలు, ప్రభాతవార్త**

పరిపాలన సాధారణ బదిలీల్లో ఏటా మాయాజలం కొనసాగుతుంది. రెవెన్యూ శాఖలో పలువురు సంవత్సరాలుగా పాతుకుపోయారు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలకు అమోదం తెలుపుతూ జీవో జారీ చేసింది. ఒకే ప్రాంతంలో కనీసం ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధన ఉంది. రెవెన్యూ శాఖలో ప్రభుత్వ జీవో 23 ప్రకారం ప్రాంతాన్ని యూనిట్‌గా తీసుకుని బదిలీ చేయాలి. ప్రకాశం నగర కేంద్రంగా అనేక రెవెన్యూ కార్యాలయాలు ఉన్నాయి. ఉదాహరణకు కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయం, గుండ్లకమ్మ ప్రాజెక్టు, భూసేకరణ, ఒంగోలు అర్బన్, ఒంగోలు రూరల్, తదితర కార్యాలయాలు ఉండగా వందలాది మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రాంతాన్ని ప్రాదిపదికన తీసుకోకుండా కేవలం కార్యాలయాన్ని పరిగణలోకి తీసుకుంటున్నారు. ఏళ్ల కొద్ది కార్యాలయాలు మారుతారు తప్ప ప్రదేశం మారడం లేదు. ఈ తరహాలో ఒక్క ప్రకాశం జిల్లా కేంద్రంలోనే 20మందికి పైగా ఉండటం గమనార్హం. వీరందరూ అత్యధిక హెచ్‌ఆర్‌ఏ పొందుతున్నారు. పలువురు తహాశీల్దార్లు, వీఆర్వోలు ఇప్పటికే ప్రజా ప్రతినిధుల వద్ద క్యూకడుతున్నారు. కొందరు చోటామోటా నాయకులకు లక్షల ముడుపులు అందజేసి తాము కోరుకున్న మంచి డిమాండ్ ఉన్న స్థానాల కోసం ప్రజాప్రతినిధుల వద్ద పైరవీలు చేస్తున్నారు. వైకాపాకు అంటకాగిన కొందరు తహాశీల్దార్‌లు కీలక స్థానాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వారిపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అయిన వారిని మార్చకపోగా జిల్లా కేంద్రంలో కీలకమైన స్థానాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కొందరు వీఆర్వోలు ఏళ్ల తరబడి ఒంగోలు రూరల్, ఒంగోలు అర్బన్, సంతనూతలపాడు, కొత్తపట్నం, టంగుటూరు కార్యాలయాల పరిధిలోనే పని చేస్తున్నారు. ఐదేళ్లకోసారి క్లస్టర్ లేదా, గ్రామం మారుతారు తప్ప దూరంగా ఉన్న మండలాలకు వెళ్లిన దాఖలాలు లేవు. దూర ప్రాంతాల్లో పని చేస్తున్న వీఆర్వోలు దగ్గరకు వచ్చే అవకాశం కల్పించడం లేదు. ఏ శాఖలో లేని విధంగా రెవెన్యూ శాఖలో రికార్డుల్లోనే లేని క్యాడర్‌లు ఉన్నాయి. పౌరసరఫరా శాఖకు చెందిన చెక్‌పోస్టులు మూసేసి చాలా ఏళ్లు అయింది. అయితే పౌరసరఫర చెక్‌పోస్టులకు ఉప తహాశీల్దార్లు ఉన్నారు. ఈ తరహాలో మరిన్ని క్యాడర్‌లు ఉన్నాయి. వీటిలో పని చేసేవారు జిల్లా కేంద్రం సరిహద్దు ప్రాంతాల్లో పోస్టింగ్ తీసుకుంటారు. ఏనాడు అక్కడ పని చేయరు. కలెక్టరేట్, డీఆర్వో, ఆర్డీఓ కార్యాలయాల్లో ఉంటారు. కొందరు రెవెన్యూ సిబ్బంది సరిహద్దు మండలాల్లో పోస్టింగ్ తీసుకుంటున్నారు. కాని ఐదేళ్లు, పదేళ్లు పైగా కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ శాఖలో పని చేస్తున్నారు. కారుణ్య నియామకాల కింద జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఉపతహాశీల్దార్లుగా చేరిన కొందరు కలెక్టరేట్‌లోనే తిష్ట వేశారు. మరి కొందరు బదిలీల సమయంలో ప్రస్తుతం పని చేస్తున్న సీటు నుంచి పక్క సీటుకు మారుతున్నారు తప్ప కలెక్టరేట్‌ను వదిలి వెళ్ళడం లేదు. ప్రస్తుతం సాధారణ బిదిలీల్లో భాగంగా పాతుకుపోయిన రెవెన్యూ సిబ్బందిని బయటకు పంపుతారో లేక దూర ప్రాంతాలకు బదిలీ చేసి డిప్యూటేషన్‌పై కలెక్టరేట్‌లో కూర్చోబెడతారో చూడాల్సి ఉంది. కలెక్టరేట్‌లో పాలన విభాగంలో అన్ని వివరాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కలెక్టరేట్‌లో పాలన అధికారిపైన ఎమ్మెల్యేలంతా మూకుమ్మడిగా అసంతృప్తి వ్యక్తం చేసిన సంఘటనలు ఇటీవల కాలంలోనే చూస్తున్నాము. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏ లేఖ పంపినా వెంటనే సంబంధిత శాఖలకు పంపాలి. అసలు వాటిని పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నట్లు సమాచారం. పలువురు ఉన్నతాధికారుల పేసిలోనూ పైళ్లు ముందుకు కదలడం లేదని, ఎన్ని సార్లు చెప్పినా వాటిని పట్టించుకోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు అంటున్నట్లు సమాచారం. కలెక్టర్ పేసిలో పీఎస్‌తో పాటు సీసీలు కూడా పనితీరుపైన కొందరు ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో అసంపూర్తిగా ఉన్నట్లు సమాచారం. కలెక్టర్, పీఎస్‌తో పాటు సీసీలు, ఏసీసీసీలు, డీఆర్వో సీసీలు ఎప్పట్నించో ఆ స్థానాల్లో నాటుకుపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలెక్టరేట్‌లో ఏ ఫైల్ మూవ్ కావాలన్నా వీరు చెపితేనే కదులుతుందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రజాప్రతినిధుల పీఏలు ఫోన్ చేసి పలాన ఫైల్ ఉందని చెప్పినా ఆ ఫైల్ ముందుకు కలదడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఏదీ ఏమైనా కలెక్టరేట్ కార్యాలయంలోని ఉన్నతాధికారుల సీసీలు, పీఎస్‌లతో పాటు అందరిని బదిలీ చేయాలని పలువురు కోరుతూన్నరు. వీరికి తెలియకుండా ఏ ఫైల్ కదలడం లేదని పలువురు పలువురు రాజకీయ నాయకులు వ్యాఖ్యానిస్తున్నాయి. ఏ జిల్లా స్థాయి అధికారి వచ్చినా ఆ అధికారి వద్ద వీళ్లే కొనసాగుతుండటం పట్ల కొత్త వారికి అవకాశం లేకుండా పోతుందని పలువురు రెవెన్యూ ఉద్యోగులు అంటున్నారు. ఏదీ ఏమైనా ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లోనైనా వీరిని సీట్లు మార్చాలని పలువురు కోరుతున్నారు.



## 'యోగా' సంపూర్ణ ఆరోగ్యం - ఎంపీడీఓ జ్యోతిర్మయి

**- సచివాలయ సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు ప్రారంభం**



**సంతమాగులూరు ,మే 29, ప్రభాతవార్త**

'యోగా' సనాలు వేయడంద్వారా అన్ని వయస్సుల వారికి తగిన ఆసనాలు వేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని సంతమాగులూరు ఎంపీడీఓ జ్యోతిర్మయి పేర్కొన్నారు. యోగా మాస్టర్ శిక్షకుల ద్వారా 29 నుండి 31 వరకు మూడు రోజుల పాటు సచివాలయ సిబ్బంది కి యోగా శిక్షణా తరగతులు గురువారం ఎంపీడీఓ జ్యోతిర్మయి , మండల విద్యాశాఖ అధికారి -2 దినేష్ కుమార్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ జ్యోతిర్మయి మాట్లాడుతూ జూన్ 21 న ప్రంపంచ యోగా నినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాయన్నారు. మోగాదినోత్సవాన్నిరాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణంలో ప్రతిష్టాత్మంగా నిర్వహంచ నుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొననున్నారని తెలిపారు. యోగా చేయడం వల్ల మానవునికి అన్నిరకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని అందుకు సచివాలయ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొంది గ్రామాలలో పర్యటించి అఉత్సాహికులైన వారిని గుర్తించి వారికి సచివాలయాల వద్ద ప్రత్యేక యోగా శిభిరం ఏర్పాటుచేసి ప్రతిరోజూ శిక్షణ ఇవ్వాలన్నారు. అందు కోసం స్థానిక ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి నిర్మల్ కుమార్ సూచన మేరకు మాస్టర్ ట్రైనర్లు ఏల్చూరు - యసచివాలయ కమ్యూనిటీ హెల్త్ అధికారి నాగభూషణం, కామేపల్లి సచివాలయకమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రవీణ్ లతో మూడు రోజుల పాటు ఉదయం 7నుండి 10 గంటల వరకు ప్రత్యేక శిక్షణకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు సంతమాగులూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

**సంతమాగులూరు ,మే 29, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు ఎనుబర్ల యల్లమంద అధ్యక్షతన జరుగతుందని ఎంపీడీఓ జ్యోతిర్మయి తెలిపారు. ఈ సమావేశంలో గత సమావేశాలలో తీర్మానాలపై సమీక్ష , మండల పరిషత్ ఆర్థిక నివేదికలు సభముందుఉంచడం జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలు తదితర అంచాలను సభ్యులు ప్రతిపాదిత అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ ప్రభుత్వ అనుబంధ సంఘాల ప్రతినిదులు హాజరుకావాలని తెలిపారు.

## బల్లికురవలో కరణం వెంకటేష్‌బాబు పర్యటన



**బల్లికురవ, మే29, ప్రభాతవార్త**

మండలంలోని వైదన, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో గురువారం చీరాల వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్‌బాబు పర్యటించారు. గ్రామ సర్పంచ్ మేడ జయలక్ష్మీ మనుమడు శివ దుర్గ వివాహం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి సర్పంచ్‌ని పరామర్శించి నూతన వధూవరులకు ఆశీర్వాదం అందజేశారు. అదే విధంగా కరణం బలరాం వీరాభిమాని షేక్ చాంద్ అనారోగ్యంతో బాధపడుతున్నారన్న సమాచారం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కొమ్మినేని వారి పాలెం గ్రామంలో వెంకటరావు వెంకటరమణల కుమారుడు కిషోర్‌బాబు, త్రివేణిల వివాహం ఇటీవల జరిగింది. వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, చింతల సుబ్బారావు, సహకార సంఘం మాజీ అధ్యక్షులు దర్శి రామకృష్ణ, పలువురు కరణం అభిమానులు పాల్గొన్నారు.

## నీటితీరువా బకాయిలు చెల్లించండి

**- తహశీల్దార్ రవి నాయక్**



**బల్లికురవ, మే29, ప్రభాతవార్త**

నీటి తీరువా బకాయిలు సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని తహశీల్దార్ రవినాయక్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లలతో మాట్లాడారు. మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలో రూ.52 లక్షల బకాయిలు పేరుకుపోయి ఉన్నాయని, ఒక్క వైదన గ్రామంలోనే 20 లక్షల బకాయి ఉందన్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా తిరిగి ఆ నిధులు గ్రామాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం కేటాయిస్తుందని, తద్వారా తమ గ్రామాల అభివృద్ధికి తమ వంతు చేయూతనిచ్చిన వారవుతారని అన్నారు. ఇప్పటి వరకు ఆరు లక్షల మేర బకాయిలు వసూళ్లు చేయడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో సంబంధిత డిప్యూటీ తహశీల్దార్, వీఆర్వోల పర్యవేక్షణలో బకాయిల వసూళ్లు కొనసాగుతున్నాయన్నారు.

## మహానాడులో మండల నేతల సందడి




**బల్లికురవ, మే29, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కడప గడపలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న మహానాడు పసుపు పండుగకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నేతలు తరలి వెళ్లారు. బల్లికురవ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మల్లినీడి గోవిందరావు, తెలుగు యువత అధ్యక్షుడు దూళిపాళ్ల హనుమంతరావు, అద్దంకి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు కోయి పేరయ్య, నక్కబొక్కలపాడు నీటి సంఘం అధ్యక్షుడు దర్శి రామస్వామి, అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వేదిక నుండి వారు తమ ఆనందాన్ని పంచుకున్నారు. మహానేత జన్మదినం ఉత్సవాలలో పాల్గొనడం మహా ఆనందాన్ని కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులకు కరణం ఆశీర్వాదం

**బల్లికురవ, మే29, ప్రభాతవార్త**

ఎల్బీఎస్ నగర్‌లో శ్రీ చిన్ని కృష్ణ ఫంక్షన్ హాల్లో గురువారం యండ్రపాటి శ్రీనివాసరావు, రత్న కుమారిల కుమార్తె శ్రావణి, హర్షల వివాహ వేడుక జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట స్థానిక పార్టీ నేతలు ఉన్నారు.



## "ఆయా"జ్యోతి మృతి బాధాకరం : సిడిపిఓ జ్యోతి



**రాచర్ల, మే 29 ,ప్రభాతవార్త**

అంగన్‌వాడీ "ఆయా" జ్యోతి (49) మృతి బాధాకరమని గిద్దలూరు సిడిపిఓ బూదాల జ్యోతి అన్నారు. మండలంలోని అనుములవీడు -1, అంగన్ వాడీ కేంద్రంలో ఆయా (ఏడబ్ల్యుహెచ్)గా పనిచేస్తున్న జ్యోతి గత కొన్ని నెలల నుండి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ గురువారం గుంటూరు వైద్యశాలలో మృతిచెందింది. జ్యోతి మృతివార్త తెలుసుకున్న సిడిపిఓ గురువారం అనుములవీడు గ్రామానికి చేరుకొని జ్యోతి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జ్యోతి మంచి మనసున్న మనిషి అని విధులు నిర్వహించే విషయంలో ఎంతో బాధ్యతతో నిర్వహించేదని అన్నారు. అలాంటి వ్యక్తి అనారోగ్యానికి గురై చిన్న వయసులో ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమని ఆమె అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. జ్యోతి కుమారుడు ఇమ్మానుయేల్, కుమార్తె సుందరమ్మ, కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. జ్యోతి అంత్యక్రియలకు సంబంధించి మట్టిఖర్చుల నిమిత్తం రూ.15వేలను ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. జ్యోతి మృతి చెందిన విషయం తెలుసుకున్న మండలంలోని పలు అంగన్ వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు సంతాపం వ్యక్తం చేస్తూ తమ సానుభూతిని కుటుంబ సభ్యలకు తెలియజేశారు.

## మహానాడుకు భారీగా బయల్దేరిన మండల టిడిపి శ్రేణులు



**రాచర్ల, మే 29, ప్రభాతవార్త**

కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం ప్రత్యేక వాహనాల్లో భారీగా బయల్దేరి వెళ్ళారు. మహానాడు మూడవ రోజు ముగింపు సందర్భంగా కార్యక్రమానికి తమ సంఘీభావం తెలిపేందుకు మహానాడు పండుగలో వారు కూడా భాగస్వాములు అయ్యేందుకు టిడిపి శ్రేణులు అత్యంత ఆనందోత్సాహాలతో అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. ఆకవీడు నుండి యాసం లక్ష్మిరెడ్డి, సూర ఆదినారాయణ రెడ్డి, చోళ్ల వీడు నుండి బత్తిని వెంకటేశ్వరరావు, బత్తిని రామకృష్ణ, చిన్నగానిపల్లె నుండి కరిపిరెడ్డి శివారెడ్డి, కంబాలరమణ, జేపిచెరువు నుండి కన్నసాని గోపాలరావు, బొల్లవరపు ఆదినారాయణ, సిద్దం నరసింహులు,అనుములవీడు నుండి టిడిపి యువనాయకుడు అంబవరం శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో దొనపాటి రమణారెడ్డి, వేమిరెడ్డి శివరామిరెడ్డి, సోమిదేవిపల్లి నుండి బుడమ నాగేశ్వరరెడ్డి, రెడగాని రమణ, కప్పెట వెంకటేశ్వరరెడ్డి, ఓబులరెడ్డిపల్లె నుండి సూర బాలరంగారెడ్డి, గుడిమెట్ట నుండి రెడ్డి కాశిరెడ్డి, మరియు ముఖ్య నాయకుల ఆధ్వరనయంలో తమతమ గ్రామాల నుండి గిద్దలూరు చేరుకుని అక్కడ గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ఆశీస్సులు అందుకుని ఆయన వాహనాలకు పచ్చజెండా ఊపి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అక్కడి నుండి తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు.



**మహానాడు సభకు గిద్దలూరు నుండి భారీగా తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు**



**గిద్దలూరు, మే 29, ప్రభాతవార్త**

కడపలో జరుగుతున్న మహానాడు సభకు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు మేరకు ఆయన సోదరుడు, యువతలో ఆదర్శంగా నిలుస్తున్న ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశంపార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు, టిడిపి కార్యకర్తల గుండె చప్పుడు అని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపమని అన్నారు. ఇలాంటి విశిష్ట సందర్భానికి గిద్దలూరు నియోజకవర్గం నుంచి వచ్చిన భారీ కాన్వాయ్ ఆకర్షణీయ అంశమైందని అన్నారు. తెలుగుదేశంపార్టీ, చంద్రాబు నాయుడు నాయకత్వం అవసరం ప్రజలకు స్పష్టమైందని, ఈ మహానాడు సభలో పాల్గొనడం ద్వారా మనం పార్టీకి మద్దతు చూపడమే కాకుండా ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తున్నాయని, పార్టీ కోసం ప్రతి కార్యకర్త పోరాట యోధుడిగా మారారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, అభిప్రాయ స్వేచ్ఛ, ప్రజా సంక్షేమమే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మహానాడు సభకు కార్యకర్తలు వెళ్తున్న 50బస్సులు, 150కార్లు, ఇతర వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించగా వందలాది కార్యకర్తల కేరింతలు, టిడిపి నినాదాలతో మార్మోగాయి. గిద్దలూరు నియోజకవర్గం నుండి వచ్చిన ప్రతీ కార్యకర్త ముఖంలో ఆత్మవిశాస్వసం, పార్టీ పట్ల నిబద్ధత వెల్లివిరిసింది. వీరి సంకల్పం తారస్థాయికి చేరిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల నాయకులు, కార్పోరేటర్లు, సర్పంచ్‌లు, యువనాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## గిద్దలూరు నగర పంచాయితీకి రెండవ స్థాయి మున్సిపాలిటీ హోదా

**- గిద్దలూరు ప్రజలకు ఇది గర్వించదగిన విషయం - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు, మే 29, ప్రభాతవార్త**

గిద్దలూరు నగర పంచాయితీకి రెండవ స్థాయి మున్సిపాలిటీ హోదా రావడం మంచి శుభపరిణామమని, ఎన్నో పర్యాయాలు వేదికలపై నిలబడి హామీ ఇచ్చిన రెండవ స్థాయి మున్సిపాలిటీ (గ్రేడ్-2 మున్సిపాలిటీ) హోదా ఇప్పుడు సాకారమైందని, గిద్దలూరు ప్రజలకు ఇది గర్వించదగిన విషయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిద్దలూరు నగర పంచాయితీని గ్రేడ్-2గా చేస్తూ గురువారం జీవోద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని గత రెండేళ్ళుగా గిద్దలూరు నగర పంచాయితీ ఆదాయ, వ్యయం వివరాలను సమీక్షించిన అనంతరం మున్సిపల్ పరిపాలన శాఖ ఈ నిర్ణయం తీసుకుందని ఇది మన అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ అని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

**గ్రేడ్ -2 మున్సిపాలిటీ హోదాతో వచ్చే ప్రయోచనాలు చాలా ఉన్నాయి :**

గిద్దలూరు నగర పంచాయితీని గ్రేడ్ -2 మున్సిపాలిటీ హోదాగా చేయడం ద్వారా ప్రయోజనాలు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి నిధుల పెంపు, మెరుగైన మౌళిక వసతులు (రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు), మున్సిపల్ సిబ్బంది నియామకం, పారిశుద్య నిర్వహణలో మెరుగుదల, గృహనిర్మాణ పథకాలకు ప్రాధాన్యం, పట్టణ ప్రణాళికలో సమగ్రత ఉంటాయని తెలిపారు. ఇది కేవలం ఒక హోదా మార్పు కాదని, ఇది మన పట్టణం అభివృద్ధి దిశగా వేసిన మైలురాయి అని, గిద్దలూరును ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఇది ఒక శుభారంభం అని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణకు, అదికారులకు హదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. మీరు నమ్మిన నాయకుడిగా, గిద్దలూరు నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషిచేస్తానని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలియజేశారు.

## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన సివిల్ సప్లై డిప్యూటీ తహాశీల్దార్ రామ్ నారాయణ రెడ్డి



**గిద్దలూరు, మే 29, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను గురువారం సివిల్ సప్లై డిప్యూటీ తహశిల్దార్ రామ్ నారాయణ రెడ్డి తినిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ సరుకులను స్థానిక రేషనన షాపుల వద్ద పంపిణీ చేయాలని ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తహశిల్దార్ ఆంజనేయరెడ్డి పట్టణంలో 15ప్రాంతాలకు గాను 15రేషన్ దుకాణాలు ఉన్నాయని లబ్దిదారులు తమ తమ పరిధిలో ఉన్న రేషన్ దుకాణాలకు వెళ్ళి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో రంగయ్య, ఖాశింవలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి రుణపడి ఉంటా

**- డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి**



**వెలిగండ్ల, మే29, ప్రభాతవార్త**

గతంలో జరిగిన ఎన్నో మహానాడు కార్యక్రమాల్లో స్టేజి ఎదురుగా కూర్చుని మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన తనకు డీసీఎంఎస్ చైర్మన్ పదవికి రెకమెండ్ చేసి ఆ పదవి తనకు వచ్చేలా కృషిచేసి ప్రస్తుతం కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన పలువురు అతిరథ మహారథులతో పాటు స్టేజి పైన కూర్చునే అవకావం నాకు కల్పించి నందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు మూడో రోజు కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు, నందమూరి తారక రామారావు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



## నేటి నుండి పోలేరమ్మ తిరునాళ్ల

**సీఎస్‌పురం, మే29, ప్రభాతవార్త**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో నేడు శుక్రవారం నుండి ఆదివారం వరకు 3 రోజుల పాటు శ్రీ పోలేరమ్మ తిరునాళ్ల జరుగుతుందని నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డిలు తెలిపారు. మొదటి రోజు శుక్రవారం ఆదిత్యాది నవగ్రహ మండపారాధన, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం అమ్మవారి మూల విగ్రహామూర్తికి 101 బిందెలతో జాలాభిషేకం, సాయంత్రం సామూహిక కుంకుమార్చన ఆదివారం మహాపూర్ణాహుతి, పొంగళ్లు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## రేషన్ దుకాణాల వద్దే సరుకుల పంపిణీ

**- డీలర్లకు తహశీల్దార్ సంజీవరావు సూచన**




**తాళ్లూరు, మే29, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్1వ తేదీ నుంచి రేషన్ సరుకులు రేషన్ షాపుల వద్దనే పంపిణీ చేయాలని తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు డీలర్లకు సూచించారు. గురువారం తహశీల్దార్ సంజీవరావు డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వాలని పేర్కొన్నారు. తూకాలు తక్కువ ఇచ్చినా, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూళ్లు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జే.ఇమ్మానియేలు రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.చంద్రశేఖరరావు, వీఆర్వో పి.నాగూర్ బి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ కార్యాలయంలో యోగా కార్యక్రమం

**మార్టూరు, మే29, ప్రభాతవార్త**

మార్టూరు మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఆంజనేయులు, కోటేశ్వరరావు, సీఆర్పీలు రమేష్,రామారావు, శ్రీనివాసరావు, తిరుపతమ్మ, హేమలత, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## యోగ వల్ల మానసిక, శారీరక, ఆరోగ్య సంరక్షణ



**సంతనూతలపాడు, మే29, ప్రభాతవార్త**
యోగా ద్వారా మానసిక, శారీరక ఆరోగ్య సంరక్షణ కలదని డిప్యూటీ ఎంపీడీఓ ఎం.రమణమ్మ, రిసోర్స్ పర్సన్ మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకర్, రిసోర్స్ పర్సన్ చిలకపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు పీఎంకే ఆత్రేయలు తమ తమప్రసంగాల్లో పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం మూడో రోజు జరుగుతున్న మండల స్థాయి యోగా శిక్షణ తరగతుల్లో వారు ఈ సందర్భంగా శిక్షకులకు వివరించారు.ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులు 31వ తేదీ వరకు జరగనున్నవి.ఈ శిక్షణ తరగతులను సంతనూతలపాడు మండల డిప్యూటీ ఎంపీడీఓ ఎం.రమణమ్మ పర్యవేక్షిస్తున్నారు. యోగా ద్వారా వ్యక్తిగత జీవితం దేశ అభివృద్ధికి దోహదపడగలదని రిసోర్స్ పర్సన్ ఆత్రేయ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఉద్యోగులు ప్రజలకు యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు ఆత్రేయ వెల్లడించారు. యోగా ద్వారా సత్ఫలితాలు లభిస్తాయన్నారు. మండల స్థాయిలో కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు యోగా శిక్షణా తరగతుల్లో పాల్గొని వివిధ యోగా ప్రదర్శనలు చేశారు. శిక్షకులు తదుపరి వారి గ్రామ కేంద్రాల్లో ప్రజలను యోగా ద్వారా చైతన్య పరచాలని మండల డిప్యూటీ ఎంపీడీఓ రమణమ్మ ఈ సందర్భంగా కోరారు.

### ఈ నెల 31న సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా పెన్షన్లు పంపిణీ



**సంతనూతలపాడు, మే29, ప్రభాతవార్త**
జూన్ నెల ఒకటో తేదీ ఆదివారం పురష్కరించుకుని ఈ నెల 31వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుండి సంతనూతలపాడు మండలంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను పంపిణీ చేయనున్నట్లు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా 30వ తేదీని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని ఆయా బ్యాంకుల్లో నగదును డ్రా చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు వారిని ఆదేశించారు. సంతనూతలపాడు మండలంలో 6643 ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లకు గాను రెండు కోట్ల 85 లక్షల 91వేల 500 రూపాయలను ఈ మేరకు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొనానరు. జూన్1వ తేదీ ఆదివారం సెలవు కాబట్టి 2వ తేదీ సాయంత్రం వరకు ఈ పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. లబ్దిదారులు ఈనెల 31వ తేదీ ఉదయం నుండి వారి గృహముల వద్ద సచివాలయం సిబ్బందికి అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

### ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీఓ సురేష్‌బాబు సమీక్ష



**సంతనూతలపాడు, మే29, ప్రభాతవార్త**
మండలపరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు అధ్యక్షతన మండల స్థాయి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టార్గెట్ ప్రకారం కూలీలందరూ పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందిని ఎంపీడీఓ సురేష్‌బాబు ఆదేశించారు. ఫారంపండ్స్ వర్క్స్ వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పండ్ల తోటలు పెంపకంపై రైతులను ప్రోత్సహించి పనులను గుర్తించాలన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం వచ్చేలా కొలతలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఎన్ఆర్ఈజీఎస్, హార్టికల్చర్ వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహశీల్దార్



**మద్దిపాడు, మే29, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పలు రేషన్ దుకాణాలను తహశీల్దార్ ఎస్.నారాయణ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. గురువారం తహశీల్దార్ తన సిబ్బందితో కలిసి ఏడుగుండ్లపాడు, నేలటూరు గ్రామాల్లో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లతో ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీల్లో ఎటువంటి అవకతవకలు పాల్పడరాదని, ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి బియ్యం ఖచ్చితంగా ఇవ్వాలని, తూకంలో ఎటువంటి అవకతవకలు పాల్పడరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ఐ రమణయ్య, వీఆర్వోలు కృష్ణవేణి, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

### మహానాడు సభకు భారీగా తరలి వెళ్ళిన బేస్తవారిపేట టిడిపి శ్రేణులు



**బేస్తవారిపేట, మే 29, ప్రభాతవార్త**
గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశంపార్టీ మహానాడు సభకు బేస్తవారిపేట పట్టణం నుండి తెలుగుదేశంపార్టీ శ్రేణులు గురువారం భారీగా తరలివెళ్లారు. బేస్తవారిపేట తెలుగుదేశంపార్టీ జెండా వద్ద నుండి బేస్తవారిపేట పట్టణ అద్యక్షులు దూదేకుల ఖాశింపీరా ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు కేరింతలు, టిడిపి నినాదాలు చేసుకుంటూ ప్రత్యేక వాహనాల్లో బయల్దేరి వెళ్ళారు.

### ఎంపిడిఓ కార్యాలయంలో మూడవరోజు యోగాంధ్ర కార్యక్రమం



**బేస్తవారిపేట, మే 29 ,ప్రభాతవార్త**
బేస్తవారిపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు గురువారం శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక సమావేశ హాలులో యోగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగాశిక్షకులుగా మధుసూధన్ చారి పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ యోగా శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఓ ఏవి రంగనాయకులు, తహశిల్దార్ జితేంద్ర కుమార్, ఏపిఓ గురు వరకుమార్, ఉపాధిహామీ టిఏలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఎంప్లాయిస్ ఆసక్తి కలిగిన ప్రజలు పాల్గొన్నారు.



## మహానాడులో ప్రకాశం నేతలు



**అద్దంకి ,మే 29 ,ప్రభాతవార్త**
కడపలో మూడు రోజులుగా జరుగుతున్న మహానాడు చివరి రోజు గురువారం జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్,సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, దామచర్ల జనార్ధన్, ఎలూరి సాంబశివరావు, ముత్తుమల ఆశోక్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, కార్పోరేషన్ చైర్మన్‌లు నూకసాని బాలాజీ, దామచర్ల సత్య, ఎరిక్షన్‌బాబుతోపాటు పలువురు వున్నారు.

## రాజారెడ్డి 100వ జయంతి



**అద్దంకి , మే 29, ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి, మాజీముఖ్యమంత్రి వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాత వైఎస్ రాజా రెడ్డి 100వ జయంతి కార్యక్రమం గురువారం విజయవాడలో ఘనంగా జరిగింది. విజయవాడలోని నిర్మల శిశుభవన్‌లో పిల్లల మధ్య రాజారెడ్డి 100వ జయంతి వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతితోపాటు శిశుభవన్ నిర్వహుకులు పాల్గొన్నారు.

## కడప గడపలో మహానాడు విజయవంతం

### - హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు - మంత్రి గొట్టిపాటి



**అద్దంకి ,మే 29 ప్రభాతవార్త**
కడపలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడుకు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చి కనీవిని ఎరుగని రీతిలో విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు పై నమ్మకం,భవిష్యత్ యువ నాయకులు నారా లోకేష్‌పై ఉన్న విశ్వాసం ప్రతి ఒక్క కార్యకర్త ముఖంలో స్పష్టంగా కనిపించిందని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి నిజమైన బలంగా నిలిచి మహానాడును విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మహానాడు వంటి మహా సంబరాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా,కార్యకర్తలకు అసౌకర్యం కలుగకుండా నిర్వహించిన మహానాడు కమిటీలకు, యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మంత్రి గొట్టిపాటి ఓ ప్రకటనలో విడుదల చేశారు.

## పి.ఎం. సూర్యఘర్, యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమం



**జె.పంగులూరు , మే 29,ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు మండల పరిధిలోని కోటపాడు, కొండమూరు,కొండమంజులూరు, మరియు రామకూరు గ్రామ పంచాయతీల కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం గురించి పి.ఎం.సూర్య ఘర్, యోగ ఆంధ్ర గురించి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కోటపాడు, కొండమూరు నందు జరిగిన గ్రామ సభలలో గ్రామ సర్పంచ్‌తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి, కొండమంజులూరు, రామకూరు నందు జరిగిన గ్రామ సభలలో డిప్యూటీ యం.పి.డి.ఒ. కె.సుమంత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హాయ్ ఆ గ్రామాల సర్పంచ్‌లతోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక వికాసం



**మద్దిపాడు, మే29, ప్రభాతవార్త**
యోగాతో మానసిక వికాసం కలుగుతుందని ఎంపీడీఓ డీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేసి మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరు అరెస్టు

**బల్లికురవ, మే29, ప్రభాతవార్త**
మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామం శివారులో ఉన్న విద్యుత్ ఉప కేంద్రం వద్ద గత ఏడాది అక్టోబర్ 4వ తేదీన ఆస్తుల పంపకం విషయమై బూజు నూరి బాలకృష్ణారెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో ముద్దాయి అయిన ముసునూరి నారాయణరెడ్డిని 28వ తేదీ రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు. ముద్దాయిని అద్దంకి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలియజేశారు.

### విశ్వకర్మ పధకం క్రింద లబ్దిదారులకు మిషన్ కిట్స్ పనిముట్లు అందజేత



**మార్కాపురం రూరల్, మే 29, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని స్థానిక పోస్టఆఫీస్ మార్కాపురం సర్కిల్ కార్యాలయం నందు గురువారం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బిసిల అభివృద్ధికోసం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పధకం క్రింద శిక్షణ పూర్తి చేసిన లబ్దిదారులకు పోస్ట్ ఆఫీస్ ద్వారా వచ్చిన డ్రిల్లింగ్ మిషన్లు,కోతమిషన్లు, కటింగ్‌మిషన్లు, తదితర పనిముట్లను హెడ్ పోస్టమాస్టర్ ఇందిరా, ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు మేనేజర్ సాయిరామ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## యోగ మానసిక ఒత్తిడి తగ్గిస్తుంది

### - ఎంపీడీఓ డాక్టర్ సుజాత



**పొన్నలూరు, మే29, ప్రభాతవార్త**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం యోగాంధ్ర కార్యక్రమం మూడవ రోజు ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యోగా సాధన చేయటం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా యోగా మనకు మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. యోగ ఆసనాలు చేయటం వల్ల కండరాల బలంగా మారుతాయి శరీరానికి వశ్యత పెరుగుతుందని, సమతుల్యత కూడా మెరుగుపడుతుందని, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ శ్రీదేవి శిక్షణ తీసుకునే ఆయా శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే యోగా అలవర్చుకోవాలి



**సీఎస్‌పురం, మే29, ప్రభాతవార్త**
పిల్లలు విద్యార్థి దశ నుండే యోగా అలవర్చుకోవాలని స్థానిక శాఖా గ్రంధాలయ పాలకుడు ఆళ్ల భాస్కరరావు అన్నారు. సీఎస్‌పురం శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో చిన్న పిల్లల కోసం నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులు, యోగా మాసంలో భాగంగా గురువారం విద్యార్థులకు అధ్యాపకుడు ఎన్.వెంకటరామయ్య, గ్రంధపాలకుడు ఆళ్ల భాస్కరరావులు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత యోగా ఆసనాలు చేయించారు. అదే విధంగా తరగతులకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు మెలుకువలు వివరించారు. వేసవి సెలవుల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు గ్రంధాలయాల ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి విజ్ఞాన తరగతులకు పంపాలని సూచించారు.

### రజ్జబ్ భాషా ఆధ్వర్యంలో మహానాడుకు తరలిన నేతలు



**సీఎస్‌పురం, మే29, ప్రభాతవార్త**
కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీ నుండి గురువారం ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌భాషా ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పలు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రజ్జబ్‌భాషా మాట్లాడుతూ నాడు పేదల కష్టం తెలిసిన వ్యక్తిగా మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ కిలో బియ్యం రూ.2లకే ఇచ్చి పేదల ఆకలి తీర్చారన్నారు. అదే విధంగా మండల వ్యవస్థకు శ్రీకారం చుట్టి పాలనను ప్రజల వద్దకే తెచ్చిన మహోన్నతుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. నేడు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా అన్న ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పేదల ప్రభుత్వంగా ప్రజా మన్ననలను పొందుతుందన్నారు. మహానాడు విజయవంతం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో టీడీపీ పార్టీపై ఉన్న కొండంత అభిమానానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నాయబ్ రసూల్, ఖాజావలి, పెద్ద ఖాజావలి, షేక్ ఖలీల్ పలువురు పాల్గొన్నారు.

## ఈ కాలనీ రూపురేఖలు మారెదెన్నడు.. చిల్లచెట్లు తొలగేదెప్పుడు..

### - ఆశలు చిగురించేనా.. మహర్ధశ పట్టేనా..

**మార్కాపురం రూరల్, మే 29 ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణ శివారులోగల ఇందిరమ్మ ఫేజ్ -2 కాలనీ గత ప్రభుత్వాల నిర్లక్ష ధోరణి వలన ఎటువంటి మౌళిక వసతులకు నోచుకోక, గుంతల రోడ్డు, చిల్లచెట్లతో ఒక అందమైన విశాలమైన సుందరకాలనీగా ఉండవలసిన కాలనీ దీనచూపుతో దుర్శనమిస్తుంది. 2007లో పట్టణంలోని నిరుపేదల స్వంతింటి కలను నెరవేర్చటానికి అప్పటి ప్రభుత్వం సుమారు 2వేలకు పైగా ఇళ్లను కేటాయించింది. కానీ నివాసాలకు అవసరమైన మౌళిక వసతులు అయిన చెన్నరాయునిపల్లి నుంచి కాలనీకి ప్రధాన రహదారి, నీళ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవటం, నిర్మాణ వ్యయం అమాంతంగా పెరగటం కారణాల వలన నేటికీ 19సంవత్సరాలయినప్పటకీ స్వంత ఇంటి కల కలగానే ఉందని లబ్దిదారులు వాపోయ్యారు. ఎన్నో ఏళ్లుగా జిల్లా అధికారుల చుట్టూ రాజకీయ పెద్దల చుట్టూ తిరుగుతున్నామని మా మొర ఆలకించే వారు లేరని పలువురు చెప్పటం గమనార్హం. ఇటీవల లబ్దిదారుల మొరను ఆలకించిన శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కాలనీని పలుమార్లు సందర్శించి క్షేత్రస్థాయి సమస్యలను గమనించి, సమావేశపరచి లబ్దిదారులతో నేరుగా మాట్లాడి లబ్దిదారులకు దేవుడయ్యారు.

### రెండు వేల కుటుంబాలు అక్కడ నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు :

ఆ కాలనీలో రెండు వేల కుటుంబాలు అక్కడ నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని, గృహనిర్మాణ శాఖ జిల్లా, డివిజన్ అధికారులను తగు నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశించారు. ఆ నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రధాన రహదారి, లింక్ రోడ్లు, ఇంటింటికి నీటి సౌకర్యం, కాల్వలు, కాలనీ సుందరంగా ఉండేలా ప్రణాళికలు సిద్దం చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. నిధులు విడుదల చేస్తే ఈ కాలనీ రూపురేఖలు మారిపోతాయని, విశాలమైన రోడ్లు, మౌళిక వసతుల కల్పనతో కాలనీకి మహర్ధశ పట్టబోతుందని గంపెడు ఆశతో, వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామని లబ్దిదారులు దాసు, కళ్యాణ్, మస్తాన్ వలి,సుబ్బులు, కడియాల వెంకటేశ్వర్లు, కల్లూరి బాష తదితరులు తమ ఆవేదనను వెళ్లగక్కారు. శాసనసభ్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో కాలనీవాసులకు ఆశలు చిగురించాయని పలువురు పేర్కొన్నారు. కనీసం కూటమి ప్రభుత్వం అయిన 20ఏళ్ళుగా స్వంత ఇళ్ళు లేక అద్దె ఇళ్లలో మగ్గుతున్న ఇదిరమ్మ కాలనీ పేజ్ -2 లబ్దిదారుల కలను నెరవేరుస్తుందని ఆశిద్దాం. అలసిన బతుకులకు దీపం కావాలని కోరుకుందాం..













# అమ్మో జూన్.. పేద తల్లిదండ్రుల్లో ఫీజుల టెన్షన్..!

- భారీగా పెంచేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు
- పుట్టగొడుగుల్లా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు
- ఇళ్లు, అపార్టుమెంట్లలో నిర్వహణ
- ముడుపులు ఇస్తే అనుమతులు
- క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా బోధన
- రూ.20వేల నుంచి రూ.1.50లక్షల వరకు ఫీజులు



**ఒంగోలు, ప్రభాతవార్త**

పిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రాధాన్యం ఇస్తున్నారు. తమకన్న వారు బాగుండాలన్న ఆలోచనతో ఆర్థికంగా భారమైన భరిస్తున్నారు. రెక్కల కష్టంతో చదివిస్తున్నారు. పేదలు అవసరమైతే అప్పులు చేసేందుకు వెనుకాడటం లేదు. అందుకే జూన్ వస్తుందంటే వారిలో టెన్షన్ మొదలవుతుంది. సాధారణంగా ఒకటో తారీకు అంటే ప్రతి నెల ప్రత్యేకమే. జూన్ నెల అంటే ఇంకాస్త ప్రత్యేకం. సాధారణ జీవితానికి సరిపోయే ఖర్చులు చేతిలో ఉండాలి. పిల్లల ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, తదితర వాటి కోసం రూ.50వేల నుంచి లక్ష వరకు చేతిలో ఉంచుకోవాలి. గత ఏడాది ఓ మోస్తారు ప్రైవేటు పాఠశాలలో 6వ తరగతి విద్యార్థి ఫీజు రూ.15వేలు ఉండేది. ఈ ఏడాది రూ.20వేలకు చేయాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చెప్తున్నాయి. చిన్నపాటి ప్రైవేటు పాఠశాలలో ప్రాథమిక తరగతులకు రూ.10వేలు లోపే ఫీజుగా ఉండేది. కానీ కార్పొరేట్ సంస్థల ఫీజులు చూసిన వారు సైతం పెంచేస్తున్నారు. ఇప్పటికే కార్పొరేట్ విద్యాసంస్థలు, అడ్మిషన్ల కోసం పీఆర్వోలను రంగంలోకి దించాయి. మరి కొన్ని యాజమాన్యాలు నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులకే ఫోన్లు చేస్తున్నారు. ముందస్తుగా ఫీజు కట్టాలని, అడ్మిషన్ రాయించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ఆలస్యం చేస్తే అడ్మిషన్లు ఉండవని తేల్చిచెప్తున్నాయి. దీంతో ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు ఫీజు కట్టి అడ్మిషన్ రాయించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.6వేలు, మండల కేంద్రాల్లో రూ.7500లు, పట్టణాల్లో రూ.8500లుగా నిర్ధారించారు. 4,5 తరగతులకు గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ.9వేలు, పట్టణాల్లో రూ.10,500లు, జిల్లా కేంద్రాల్లో రూ.12వేలు, 6వ తరగతికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.9వేలు, మండల కేంద్రాల్లో రూ.9,500, జిల్లా కేంద్రాల్లో రూ.11,100లు ఫీజులుగా నిర్ధారించారు. అయితే అంతకు మించి యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. గత ఏడాది రూ.60ల నోట్‌పుస్తకం ధర ఈ ఏడాది రూ.75ల పైమాటే. గత ఏడాది ఆరో తరగతి విద్యార్థులకు వెయ్యి రూపాయల వరకు నోట్ పుస్తకాలకే ఖర్చు అయ్యేది. ఇప్పుడు పెరిగిన ధరతో రూ.1500ల పైమాటే. ఇది ఒక నోట్ పుస్తకాలకే. ఇంకా పెన్నులు, పెన్సిళ్లు, ఇతరత్ర వస్తువుల కొనుగోలు అదనం. గత ఏడాది స్కూల్ బ్యాగ్ రూ.300లకు దొరికేది. ఈ ఏడాది రూ.500ల వరకు కట్టాల్సి వస్తుంది. జిల్లా కేంద్రంతో పాటు పట్టణ, మండల కేంద్రాల్లో అపార్టుమెంట్, ఇళ్లను కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలుగా మార్చేస్తున్నారు. జిల్లాలో ఈ తరహాలో 1200లకు పైగా పాఠశాలలు ఉన్నాయి. ప్రధానంగా నాలుగైదు పాఠశాలల యాజమాన్యాలు పదుల సంఖ్యలో బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే విద్యార్థులకు సరైన గాలి, వెలుతూరు లేకుండా చీకటిలోనే చదువు చెప్తున్న పరిస్థితి ఉంది. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే పిల్లలు ప్రమాదం భారిన పడాల్సిందే. పాఠశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పలు నిబందనలు జారీ చేసింది. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్ అనుమతికి ఎంఈఓ, హైస్కూల్ అనుమతికి డిప్యూటీ డీఈఓ క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి అనుమతులు జారీ చేయాల్సి ఉంది. నిబందనల ప్రకారం తరగతి గది 15 20 సైజులో ఉండాలి, విద్యార్థి విద్యార్థికి మధ్య 15 7 అడుగుల దూరం ఉండాలి. పాఠశాలకు కనీసం మూడు ఎకరాలు మైదానం ఉండాలి. శానిటరి అగ్నిమాపక శాఖ నుండి ఫైర్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి ఉంది. తరగతి గదులతో పాటు గ్రంధాలయం, ల్యాబ్, ఆట పరికరాలు, ప్రిన్సిపాల్, స్టాఫ్‌కు వేరుగా గదులు ఉండాలి. గాలి వెలుతురు ఉండేలా తరగతి గదులు ఉండాలి. అయితే క్షేత్ర స్థాయిలో తూతూ మంత్రంగా పరిశీలించి వెంటనే అనుమతులు జారీ చేస్తున్నారనే దానికి జిల్లాలోని అనేక పాఠశాలల భవనాలే నిదర్శనంగా ఉన్నాయి. స్కూల్ కమిటీ, పేరెంట్స్ కమిటీ తదితర వాటిని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేకున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు. పాఠశాలలను బట్టి లక్ష నుంచి రూ.2లక్షల వరకు అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఎంఈఓ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి వరకు వాటాలుగా పంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని తెలిసిన అటు వైపు కన్నెత్తి చూడరన్న విమర్శలు ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని అంటున్నారు. పాఠశాల నిర్వహణ, అధిక ఫీజుల వసూళ్లు, రకకాల పేర్లతో దోపిడి, తదితర వాటిపై ఇటీవల రాష్ట్ర పేరెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘాల నాయకులు విద్యాశాఖాధికారి, జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎలాంటి స్పందన లేదని వారు అంటున్నారు. జిల్లాలో అధిక సంఖ్యలో అపార్టుమెంట్లు, జిల్లా కేంద్రమైన ఒంగోలులో సందుల్లో, గొందుల్లో, అపార్టుమెంట్లలో పాఠశాల నిర్వహిస్తూ అక్కడ నివసించే వారికి ఇబ్బందులు కలుగజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నా దానిపై పలువురు ఫిర్యాదులు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం అవినీతి మయంగా మారిందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు పర్మిషన్ ఇవ్వాలంటే అన్ని సర్టిఫికేట్లు వచ్చిన తరువాతనే ఇవ్వాల్సి ఉండగా అక్కడ డబ్బులు ముట్టచెప్తే అన్ని రైట్ అని పర్మిషన్ వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏ పాఠశాలకు మైదానం లేని పరిస్థితి ఉంది. లైబ్రరీ ఉన్నా అందులో పుస్తకాలు ఉండవు. కొన్ని పాఠశాలలో పేరుకే ల్యాబ్ ఉంటుంది. అక్కడ రసాయనాలు ఉండవు. పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు ఉండవు. ప్రతి పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లు ఉండరు. విద్యాశాఖ అధికారులకు చూపించే రిజిస్టర్‌లో మాత్రం క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు. కాని సదరు వ్యక్తులు మాత్రం ఉండరు. వారి స్థానంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న వ్యక్తులతో బోధన సాగిస్తుంటారు. పాఠశాలకు రకరకాల పేర్లు పెట్టి రూ.20వేల నుంచి రూ.1.50లక్షల వరకు ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ప్రతి ఏటా 15శాతం ఫీజులు పెంచుకుంటూ పాఠశాలలో దోపిడికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫీజుల నియంత్రణ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కౌలు కార్డుల జారీపై గ్రామ స్థాయి సిబ్బందికి సమావేశం

**దర్శి, మే 29, ప్రభాతవార్త**



2025-26 సంవత్సరానికి సంబంధించి కౌలు కార్డుల జారీపై గ్రామ స్థాయి సిబ్బంది అయిన వీఆర్వోలకు, ఆర్ఎస్‌కే సిబ్బందికి ఎమ్మార్వో కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మండల తహశీల్దార్ ఏ.లక్ష్మీ నారాయణ, మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్‌లు మాట్లాడుతూ కౌలు కార్డులు జారీ చేసే అంశంపై విధి విధానాలను తెలియజేశారు. జూన్ నెల చివరి వారం లోపు గ్రామంలోని ప్రతి కౌలుదారుని పంట సాగుదారు హక్కు పత్రం జారీ చేయాలని ఆదేశించారు.

## కడప జిల్లా పర్యటనలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్

**దర్శి, మే 29, ప్రభాతవార్త**



కడపలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తొలి గడపలో దేవాలయంలో దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం అందుకున్న దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు.



అనం తరం కడప జిల్లాలోని ఒంటిమిట్ట దేవస్థానంలో శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించే స్వామి వారి ఆశీస్సులు అందుకున్న దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్. అదే విధంగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డులో భూమి కోల్పోయిన రైతు

- ఎక్కంటి లింగారెడ్డికి అందని నష్టపరిహారం
- లబోదిబో అంటూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- న్యాయం చేయండో మహాప్రభూ..!

**పెద్దదోర్నాల, మే 29, ప్రభాతవార్త**



కర్నూలు- గుంటూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి నష్టపరిహారం అందక పెద్దదోర్నాల మండలం అయినముక్కల గ్రామానికి చెందిన ఎక్కంటి లింగారెడ్డి అధికారుల చుట్టు ప్రదక్షిణలు చేస్తూ తన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మేరకు పెద్ద దోర్నాల మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ కిన్నెర శాంతికి వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 319/3లో 2 ఎకరాల 14 సెంట్లు భూమి ఉంది. ఇందులో 42 సెంట్లు నేషనల్ హైవే 765 నిర్మాణ పనుల కోసం అధికారులు లింగారెడ్డి భూమిని సేకరించారు. నేషనల్ హైవే రోడ్డు నోటిఫికేషన్ రాకముందే వ్యవసాయ భూమిగా ఉన్న ఈ భూమిని ఎక్కంటి లింగారెడ్డి ల్యాండ్ కన్వర్షన్ చేయించానని అయితే ఈ భూమికి సంబంధించి ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 21 జూలై 2022న మార్కాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆ భూమిని ల్యాండ్ కన్వర్జేషన్ చేయించానని సంబంధిత ఆధారిత రికార్డులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో ఉంటాయని, వాటిని అధికారులు పరిశీలించవచ్చని నష్టపరిహారం మంజూరు చేయుటకు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. హైవే రోడ్డు నోటిఫికేషన్ వేయకమునిపే నాలుగు నెలల ముందు తన భూమి కన్వర్షన్ చేయటం జరిగిందని, తన కన్వర్షన్ పత్రాలనుఅధికారులు పరిగణలోకి తీసుకోలేదని, అధికారులకు అనేక సార్లు వినతిపత్రాలు అందజేసిన స్పందన లేకపోవడం బాధాకరమని ఎక్కంటి లింగారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు న్యాయ న్యాయాలు విచారణ చేసి రికార్డులు పత్రాలు పరిశీలించి తనకు న్యాయం జరిగేలా నష్టపరిహారం మంజూరు చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను వేడుకుంటూ గురువారం తహశీల్దార్ కిన్నెర శాంతికి వినతిపత్రం అందజేశారు.

## వైఎస్సార్‌సీపీ కార్యకర్తని పరామర్శించిన ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, మే29, ప్రభాతవార్త**



పీసీపల్లి మండలం పెద్ద ఇర్లపాడు పంచాయతీ వైసీపీ కార్యకర్త రమేష్ ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడిన విషయం గురువారం వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఒకే రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, సీనియర్ నాయకులు యేరువ నరసింహ, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్, భూమిరెడ్డి కొండారెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, పాలగిరి బాలిరెడ్డి, పులి రవి, అంద్రా వెంకట్రావు, వెంకటేశ్వర్లు, పోలిశెట్టి రాజా, దుంపా మల్లిఖార్జున, అత్యాల ఇస్సార్, సారెడ్డి నాగార్జున, గుడిమెట్ల నాగార్జున, గోపిరెడ్డి నరసింహారెడ్డి, అంద్రా రవి, ద్వారశిల జయరామిరెడ్డి, ముప్పూరి వెంకటేశ్వర్లు, ముప్పూరి శ్రీను, రెబ్బా మాల్యాద్రి, దేశిరెడ్డి బ్రహ్మారెడ్డి, గోబ్బిళ్ళ శ్రీను, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దర్శిలో బాలోత్సవంలో పాల్గొనండి

- దర్శి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహణ

**దర్శి, మే 29, ప్రభాతవార్త**

బాల , బాలికలకు విజ్ఞానం, వినోదం, మానసిక వికాసమే లక్ష్యంగా దర్శి సుందరయ్య భవన్ మే 30,31, జూన్ 1వ తేదీలలో దర్శి బాలోత్సవం నిర్వహిస్తున్నామని చిల్డ్రన్స్ క్లబ్ నాయకులు కేవీ పిచ్చయ్య, కంత ఆదినారాయణ, ఉప్పుటూరి నాగరాజు తెలిపారు. ఈ క్యాంపులో 6 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలలకు శారీరక ధృఢత్వం మానసిక వికాసం, సైన్స్ పట్ల అవగాహన, వినోదం, దేశభక్తి కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బాలోత్సవం నిర్వహించడం జరుగుతుందని, నిపుణులైన చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు రిసోర్స్ పర్సన్స్‌చే శిక్షణ ఇస్తున్నామని, ప్రవేశం అందరికి ఉచితమే అని ట్రైనింగ్‌లో పేపర్ క్రాఫ్టింగ్స్, దేశభక్తి గీతాలు, డ్రాయింగ్, పన్ని గేమ్స్, పన్ని మ్యాథ్స్, మ్యాథ్స్ ఫన్డ మెట్టల్స్, నీతి కథలు, ఆటలు, సైన్స్ మ్యాజిక్ షోలు, డ్యాన్ తదితర అంశాలు నేర్పించడం చేయించడం జరుగుతుందని తెలిపారు. దర్శి ప్రాంతాలలో ఉన్న 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాల, బాలికలు హాజరు కావాలని, వివరాలకు 9494020936, 9490300391, 9705620277, 9848981820 నంబర్లను సంప్రదించాలన్నారు.

## సెయింట్ ఆన్స్‌కు ఎన్‌బీఏ గుర్తింపు

**వేటపాలెం, మే 29, ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల కళాశాలకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలకు ఎన్‌బీఏ వారి గుర్తింపు పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, శ్రీమంతుల లక్ష్మణరావులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ గుర్తింపు రాబోయే మూడు సంవత్సరాలు (2028) వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఇటీవల నేషనల్ బోర్డు ఆఫ్ ఎక్రిడిటేషన్, న్యూఢిల్లీ వారు నియమించిన కమిటీ కళాశాల విచ్చేసి కళాశాలలోని మౌలిక సదుపాయాలు, ల్యాబరేటరీ సదుపాయాలు, విద్యాబోధన పద్దతులు మొదలగు వాటిని పరిశీలించి ఈ గుర్తింపును మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో కళాశాలలోని బీటెక్ బ్రాంచిలైన సీఎస్ఈ, ఈసీఈ బ్రాంచీలతో పాటు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలకు నేషనల్ బోర్డు ఆఫ్ ఎక్రిడిటేషన్ వారి గుర్తింపు లభించడంతో ఇప్పుడు కళాశాలలో ఎలిజిబిలిటి ఉన్న అన్ని బ్రాంచీలకు వారి గుర్తింపు ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలకు నేషనల్ బోర్డు ఆఫ్ ఎక్రిడిటేషన్ వారి గుర్తింపు లభించిన సందర్భంగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

## అమిగోస్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం అభినందనీయమం

**కనిగిరి, మే 29, ప్రభాతవార్త**



అమిగోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణ గ్రంధాలయానిక వైట్ బోర్డు, గ్రీన్ బోర్డు, స్టాండ్ విరాళంగా అందజేయడం అభినందనీయమని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. ఈ సేవా కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతుల నిర్వహణకు ఈ బోర్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అమిగోస్ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేవీవీ జాతీయ ఉపాధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ అమిగోస్ ఫౌండేషన్ చేస్తున్న ఈ తరహా సేవా కార్యక్రమాలు అభినందనీయం. కనిగిరి గ్రంధాలయ అభివృద్ధికి కావాల్సిన వినతులను అందించేందుకు మరింత మందిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్ గ్రంధాలయానికి అవసరమైన వసతులను విరాళాల రూపంలో సమకూర్చ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నందుకు ఆయనకు హర్షాభినందనలు వ్యక్తమయ్యాయి. అనంతరం అమిగోస్ ఫౌండేషన్ తరుపున వచ్చి పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పల నారాయణ గుప్తా, నూకతోటి ఆదినారాయణ, తిప్పులూరి శ్రీను, గంట ప్రతాప్ కుమార్, ఉపాధ్యాయులు బోయర్ల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన దద్దాల

**కనిగిరి, మే29, ప్రభాతవార్త**



పీసీపల్లి మండలం పెద్దఇర్ల పాడు పంచాయతీ వైసీపీ నాయ కులు ముప్పూరి అంకయ్య సతీమణి ముప్పూరి సాయమ్మ మరణించిన విషయం తెలుసుకొని గ ం ం ఎా ం ం భౌతికకాయాన్ని సందర్శించి ని వా ళు ల ర్పిం చి న వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సాయమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నానని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించినట్లు ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఒకే రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, సీనియర్ నాయకులు యేరువ నరసింహ, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్, భూమిరెడ్డి కొండారెడ్డి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, పాలగిరి బాలిరెడ్డి, పులి రవి, అంద్రా వెంకట్రావు, వెంకటేశ్వర్లు, పోలిశెట్టి రాజా, దుంపా మల్లిఖార్జున, అత్యాల ఇస్సాక్, సారెడ్డి నాగార్జున, గుడిమెట్ల నాగార్జున, గోపిరెడ్డి నరసింహారెడ్డి, అంద్రా రవి, ద్వారశిల జయరామిరెడ్డి, ముప్పూరి వెంకటేశ్వర్లు, ముప్పూరి శ్రీను, రెబ్బా మాల్యాద్రి, దేశిరెడ్డి బ్రహ్మారెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మహానాడులో వేముల టీడీపీ నాయకులు

**ముండ్లమూరు, మే 29, ప్రభాతవార్త**



కడపలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం మూడు రోజులు జరుగుతుండగా మూడో రోజు వేముల గ్రామం నుండి టీడీపీ నాయకులు మహానాడులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ పర్యవేక్షణ చేస్తున్న రక్తదానానికి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి, నాయకులు బేతా కోటిరెడ్డి, గజ్జల అంకిరెడ్డి, నాగినేని నాగేశ్వరరావు, బచ్చు బాల గురవారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలైన వారందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

- ఎం.రమేష్

**దర్శి, మే 29, ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల స్థలం ఇల్లు మంజూరు చేయాలని సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు కోరారు. జూన్ 2న సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబోతున్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను గురువారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాన్ని ఇంటిని ప్రభుత్వమే మంజూరు చేసి నిర్మాణానికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు హనుమంతరావు, కరుణానిధి, రామాంజి, పెద్ద ఆంజనేయులు, సింగరకొండ శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేవీకేలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్, ఫ్రీ ఖరీఫ్ కార్యక్రమం

**దర్శి, మే 29, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ - ఫ్రీ ఖరీఫ్ కార్యక్రమాన్ని కేవీకే కార్యక్రమ సమన్వయ కర్త కేంద్ర, రాష్ట్ర శాస్త్రవేత్తలు, జిల్లా అనుబంధ శాఖ అధికారులు, కేవీకే సభ్యుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. కేవీకే దర్శి నుండి మూడు బృందాలుగా కురిచేడు మండలంలోని పొట్లపాడు, కురిచేడు గ్రామాలు, దొనకొండ మండలంలోని ఆరవళ్ళిపాడు, తెల్లపాడు గ్రామాలు, పొదిలి మండలంలోని ఆముదాలపల్లి, పొదిలి-3 గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ - ఫ్రి ఖరీఫ్ నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో ప్రత్యక్షంగా కేంద్ర రాష్ట్ర నుండి అన్ని విభాగాల శాస్త్రవేత్తలు, జిల్లా నుండి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు స్వయంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ రోజు నుండి జూన్ 12వరకు జిల్లాలో వివిధ మండలాలలో పర్యటిస్తారని తెలియజేశారు.

## వచ్చే నెల ఒకటి నుంచి చౌక దుకాణాల వద్దే నిత్యవసర సరుకులు పంపిణీ

**కొనకనమిట్ల, మే 29, ప్రభాతవార్త**



ఒకటో తేదీ నుంచి చౌక ధరల దుకాణాల నుంచే బియ్యం, చక్కెర ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని చౌక ధరల డీలర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దుకాణాలను ప్రజా ప్రతినిధులతో ఘనంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని, సమయపాలన విధిగా పాటించాలని సూచించారు. నిత్యవసర వస్తువులు పక్కదారి పట్టిస్తే 6ఏ కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. వివిధ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ అరుణ, ఆర్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత చౌక దుకాణాలను తహశీల్దార్ తనిఖీలు నిర్వహించారు.

30-5Pg5.qxd:30-5Pg5.qxd 01/01/01 8:55 AM Page 1



# సంక్షోభాలతో బెంగాల్ సతమతం





## 'నిర్మమత' ప్రభుత్వం నడుస్తోంది..

### ముఖ్యమంత్రి మమతపై ప్రధాని మోడీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, మే 29:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని అన్నారు. ముర్షిదాబాద్, మాల్డాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత' ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్‌చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తి చూపింది. ఈ వ్యవహారం బిజెపి చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోడీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే అది ఎంతటి భయానక పరిస్థితో అర్థం చేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా? ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీపరిష్కారం కాదుఅని మోడీ దుయ్యబట్టారు. ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదు, బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడు సార్లు దాడులు చేశామని పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి అని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోడీ పరోక్షంగా ప్రస్తావించారు.



# ట్రంప్‌నకు న్యూయార్క్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, మే 29:** పరస్పర సుంకాల అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. అత్యవసర అధికారాల చట్టం కింద దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలను విధించకుండా ఫెడరల్ ట్రేడ్ కోర్టు అడ్డుకుంది. ట్రంప్ తన అధికారాన్ని అతిక్రమించారని, అమెరికా వాణిజ్య విధానాన్ని తన ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంచి ఆర్థిక గందరగోళానికి దారితీశారని వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన న్యూయార్క్‌లోని కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్, అత్యవసర అధికారాల చట్టం కింద దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలను విధించకుండా తీర్పు ఇచ్చింది. సుంకాల ద్వారా దిగుమతిని నియంత్రించడానికి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం (ఐఇఇపిఎ) చట్టం అధ్యక్షుడికి ఇచ్చిన అధికారం మించి పోయిందని కోర్టు వ్యాఖ్యానించింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ చట్టం కింద ప్రపంచ దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం అధ్యక్షుడికి ఉంటుందని ఫెడరల్ కోర్టు తేల్చి చెప్పింది. దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించేందుకు కాంగ్రెస్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాన్ని కల్పించిందని, దీన్ని అధ్యక్షుడి అత్యవసర అధికారాలతో అధిగమించలేరని తెలిపింది. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని తీర్పును వెలువరించింది. దీనిపై వెంటనే ట్రంప్ సర్కారు అప్పీల్ దాఖలు చేసింది. ఇక సుంకాలకు సంబంధించి ప్రస్తుతం అనేక దేశాలతో చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ సర్కార్ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు జులై 7 వరకు గడువు ఉందని, అప్పటివరకు దీన్ని చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని కోరింది. అయితే ఆ వాదనలను కోర్టు తిరస్కరించింది.

ట్రంప్ వాణిజ్య విధానంలో కేంద్ర బిందువు అయిన టారిఫ్‌లను సవాలు చేస్తూ ఇంతకు ముందు ఏడు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఇక కోర్టు తీర్పుతో వైట్‌హౌస్ శ్వేతసౌధం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై స్పష్టత లేదు. ఎమర్జెన్సీ పవర్ టారిఫ్‌ను నిలిపివేయనుందా? లేదా కొత్త సుంకాలు విధిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఈ సుంకాలను నిలిపివేస్తే ట్రంప్‌నకు ఉన్న అధికారాల ప్రకారం ద్రవ్యలోటు ఉన్న దేశాలతో తాత్కాలికంగా 150 రోజుల వరకు 15శాతం దిగుమతిపన్ను విధించే అవకాశాలున్నాయి. ఇక ఒక దశలో ప్రపంచంలోని చాలా దేశాలపై ఆయన సుంకాలను విధించడం వల్ల మార్కెట్లు కుదేలయ్యాయి.



## పాక్‌కు రహస్యాలుచేరవేస్తున్న రాజస్థాన్ ఉద్యోగి అరెస్టు!

**జైపూర్, మే 29:** పాకిస్థాన్‌కు దేశ రహస్యాలు చేరవేస్తున్నాడన్న అభియోగాలపై రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగి ఒకరిని ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. షాకూర్‌ఖాన్ అనే ఈ ఉద్యోగి ప్రభుత్వ భద్రత సంబంధిత సమాచారాన్ని పాకిస్థాన్ వేగులకు చేరవేస్తున్నాడని గుర్తించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో పనిచేస్తున్న ఖాన్ పాకిస్తాన్ దేశ కోడ్‌తో ఉన్న నంబర్లు అనేకం ఆతని ఫోన్‌లో స్టోర్‌చేసి ఉన్నట్లు నిఘా అధికారులు తెలిపారు. పాకిస్తాన్‌కోసం షాకూర్ ఖాన్ పనిచేస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, దీనితో ఆతనిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఆతని ఫోన్‌లోనే అనేక పాకిస్థానీ ఫోన్ నంబర్లు ఉన్నాయని, వాటిని ఎందుకు భద్రపరుచుకున్నారన్నదానిపై ఖాన్ జవాబివ్వడంలేదని కూడా అధికారులు చెప్పారు., ఇటీవలికాలంలో కనీసం ఏడుపర్యాయాలు పాకిస్థాన్‌లో పర్యటించినట్లు తెలిపారు. షాకూర్‌ఖాన్ అంతకుముందు గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వంలో మంత్రిగాపని చేసిన షేల్ మహమ్మద్‌కు వ్యక్తిగత సహాయకునిగా కూడా పనిచేసారు. ఆ మంత్రి స్వస్థలానికి చెందినవాడే కావడంతో ఆయన షాకూర్‌ను తన పిఎగా నియమించుకన్నాడు.

# సంతకాలుజరిగినా డెలివరీలు కనిపించవు!

## రక్షణరంగ కాంట్రాక్టులపై ఎయిర్‌మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్

**న్యూఢిల్లీ, మే 29:** రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టుల ఆలస్యంపై వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై సంతకాలు జరుగుతాయి కానీ, డెలివరీలు మాత్రం మొదలుకావని అన్నారు. సిఐఐ వార్షిక సమావేశంలో పాల్గొన్న ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈవ్యాఖ్యలుచేశారు. చాలాసార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి. కానీ, ఆయుధాలు మాత్రం అందవు. ఇందులో టైమ్‌లైన్ అనేది ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావట్లేదు. మనం చేయలేని పనికి వాగ్దానాలు చేయడం దేనికని అన్నారు. తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటివరకు ప్రొటోటైప్ కూడా రాలేదు. మన దళాలు పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం ఉంటుంది. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే దానిని అందించి తీరాల్సిందే. మేకిన్



ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా పని చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే భవిష్యత్తుకు రెడీ కాగలము. రానున్న పదేళ్లలో మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తామని ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్‌పేర్కొన్నారు. యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఎపి సింగ్ సలహా ఇచ్చారు. మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో మనం ఎక్కడ ఉన్నాం, భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ రేంజ్‌లో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుందని చెప్పారు. అంతకుముందు ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగుపరచాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకిఎగిరింది. కానీ, 2016 నుంచి ఇప్పటివరకు తొలి 40 విమానాల డెలివరీకూడా పూర్తికాలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# ధరూర్‌జీ మీతో ఏకీభవిస్తున్నా


## -పవన్ ఖేడా



**న్యూఢిల్లీ, మే 29:** మోడీ సర్కార్‌కు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్. దీనిపై తాజాగా స్పందించిన మరో సీనియర్ నేత పవన్ ఖేడా గతంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ శశిథరూర్ రాసిన పుస్తకంలోని ఒక పేరాను ఎక్స్‌లో షేర్ చేశారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్‌పై థరూర్ తన పుస్తకంలో తెలిపిన ఉద్దేశంతో తానూ ఏకీభవిస్తున్నట్లు పోస్టు చేశారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్‌ను రాజకీయ మైలేజీ కోసం వినియోగించుకున్నారు. మయన్మార్‌లో తిరుగుబాటుదారులను ఎదుర్కోవడంలో భాగంగా జరిగిన సైనిక దాడినికూడా ఎన్నికల ప్రచారంలో వాడుకున్నారు. అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఇలాంటి పని ఎన్నడూ చేయలేదు అని శశిథరూర్ విమర్శించారు. ఇందుకు సంబంధించిన పేరా ఫొటోను పవన్‌ఖేడా ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పుస్తకాన్ని నేను చదువుతున్నాను. శశిథరూర్ మీరు చేసిన వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నాఅని పోస్టు చేశారు. ఇటీవల పనామాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన శశిథరూర్ ఎన్డీయే సర్కార్‌ను కొనియాడారు. 2016లో నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్ సందర్భంగా పాకిస్తాన్ భూభాగంలోకి తొలిసారిగా భారత్ చొచ్చుకుపోయిందని ఆయన అన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ ఆయనపై మండిపడింది. తాను ప్రస్తుతం జరిగిన ఉగ్రదాడుల గురించి మాత్రమే మాట్లాడానని, గత యుద్ధాల గురించి ప్రస్తావించలేదంటూ శశిథరూర్ వివరణ ఇచ్చారు. తాజాగా దీనిపై స్పందించిన పవన్ ఖేడా గతంలో థరూర్ చేసిన వ్యాఖ్యలను తన పోస్టు ద్వారా గుర్తు చేశారు.

# పిఒకె ప్రజలు మనవాళ్లే

## గ్రేట్ ఇండియా మా సంకల్పం : రాజ్‌నాథ్‌సింగ్



**శ్రీనగర్, మే 29:** పిఒకె ప్రజలు మన వాళ్లేనని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడున్న వారికి భారత్‌తో దృఢమైన సంబంధాలున్నాయని అన్నారు. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. 'భౌగోళికంగా విడిపోయినా పిఒకె ప్రజలు రాజకీయంగా ఏదో ఒకరోజు భారత్‌లో ఏకమవుతారు. ఆ రోజు ఎంతో దూరం లేదు. పిఒకె దానంతట అదే తిరిగి వస్తుంది. అక్కడున్న వారికి భారత్‌తో దృఢమైన సంబంధాలున్నాయి. గ్రేట్ ఇండియా మా సంకల్పం. అక్కడ కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏమైనా చేయగలిగేవాళ్లం. అయితే శక్తితోపాటు సంయమనం కూడా ముఖ్యం.

ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశభద్రతకు మేకిన్ ఇండియా ముఖ్యమని ప్రూవ్ అయింది. మనం ఇప్పుడు ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలను నిర్మించడంతోపాటు.. కొత్తతరం యుద్ధ సాంకేతికతల పైనా దృష్టి పెట్టాం' అని మంత్రి వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన దేశీయంగా అభివృద్ధి చెందిన వ్యవస్థలు ప్రపంచం మొత్తాన్ని షాక్‌కు గురిచేశాయి. శత్రుకవచాన్ని దాటుకొని వెళ్లగలమని నిరూపించాం. ఉగ్రస్థావరాలు, తర్వాత శత్రువుకు చెందిన మిలిటరీ స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరు చూశారు. ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చూపాం' అని చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్ద ఖర్చేం కాదు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అదే ఇప్పుడు పాక్‌కు అర్థమైందన్నారు.

పాకిస్థాన్ ఎన్నో యేళ్లుగా పెంచి.. పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని ఇటీవల రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తున్నదని.. తేడా వస్తే మరింత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై గురువారం ప్రధాని మోడీ కూడా మాట్లాడారు. భారత్‌లో ఉగ్రవాదం వ్యాప్తి చేసేవారికి సరైన సమాధానం ఈ ఆపరేషన్ అని వ్యాఖ్యానించారు. పహల్గాంలో ఉగ్రమూక చేసింది మానవత్వంపై దాడి అని, ఇప్పుడు మనం టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఏకమయ్యామన్నారు.



## చిక్కుల్లో కమల్ హాసన్

### బెంగళూరులో కేసు నమోదు

**చెన్నై, మే 29:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది అని ప్రముఖ నటుడు కమల్ హాసన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో దుమారం రేపుతున్నాయి. తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్ ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు కన్నడిగుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో కర్ణాటకలోని పలు ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ క్రమంలో కమల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కర్ణాటక రక్షణ వేదిక రంగంలోకి దిగింది. బెంగళూరులోని ఆర్‌టి నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేసింది.

కమల్ వ్యాఖ్యలు కన్నడిగుల మనోభావాలను దెబ్బతీశాయని, కన్నడిగులు, తమిళుల మధ్య విద్వేషాలను సృష్టించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొంది. ఆయనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెఆర్‌వి డిమాండ్ చేసింది. దీంతో కమల్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే తన వ్యాఖ్యలపై కమల్ హాసన్ స్పందిస్తూ ఇప్పటికే సారీ చెప్పారు. తాను ప్రేమతో ఆ వ్యాఖ్యలు చేశానని, ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశం తనకు లేదని అన్నారు. భాషల చరిత్ర గురించి మాట్లాడే అర్హత రాజకీయ నాయకులకు లేదని పేర్కొన్నారు.

ఈ చర్చను చరిత్రకారులు, భాషా నిపుణులకు వదిలేయాలని అన్నారు. ఈ వివాదంపై కర్ణాటక రాజకీయ నేతలు కూడా స్పందించారు. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కమల్‌కు కన్నడ భాష చరిత్రపై సరైన అవగాహన లేదన్నారు.

ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని పేర్కొన్నారు. కర్ణాటక బిజెపి చీఫ్ బివై విజయేంద్ర కూడా కమల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు కమల్ హాసన్ సినిమాలను కర్ణాటకలో నిషేధించాలని కోరారు.

# గాజాలో ఆహార సంక్షోభం తీవ్రతరం

## గోదాములపై దాడులు

**టెల్‌అవీవ్, మే 29:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య పోరు తీవ్రతరమైంది. ఈ పోరులో గాజాలో అనేకమంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ ప్రాంతంలో ఆకలి సంక్షోభం నెలకొంది. అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి సరిగా అందక ప్రజలు అల్లాడుతున్నారు. ఈ క్రమంలో ఆకలి తీర్చుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గిడ్డంగుల పైనే ఏకంగా దాడులకు పాల్పడుతున్నారు. దీనిని సంబంధించిన విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాజా ప్రజలకు అందించే మానవతా సాయం తరలింపునకు టెల్‌అవీవ్ పరిమితంగానే అనుమతించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే డీర్ అల్ బలాహ్‌లోని ఆహార పదార్థాల గిడ్డండిపై ప్రజలు దాడి చేశారని గిడ్డంగి అధికారులు తెలిపారు. గోధుమపిండి, ఇతర ఆహార పదార్థాలు కలిగి ఉన్న పెట్టెలను లూటీ చేసినట్లు వెల్లడించారు. గాజాలో మానవతా అవసరాలు అదుపుతప్పాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందే సాయాన్ని తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి నెట్టింట వైరల్ అవుతున్న విడియోలో గన్ పేలుడు శబ్దాలు కూడా వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితితో పాటు అంతర్జాతీయ సంస్థలకు చెందిన 121 ట్రక్కుల మానవతా సాయం బుధవారం గాజాలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. అయితే, ఇది అక్కడి ప్రజలు అవసరానికి అందుబాటులో లేదని ఐక్యరాజ్య సమితి అధికారులు పేర్కొంటున్నారు. ఈ సాయం మరింత పెరగాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐరాస మానవతా కార్యాలయం అధికారి జొనాథన్ విటల్‌మాట్లాడుతూ.. గాజాకు అందించే సాయాన్ని హమాస్ మళ్లిస్తోందనే ఆరోపణలను ఖండించారు. ఇజ్రాయెల్‌లోని కెరెమ్ షాలోమ్ సరి హద్దులుదాటే సమయంలో ఒక క్రిమినల్ గ్యాంగ్ ఈసాయాన్ని లూటీచేస్తోందని ఆరోపించారు.

2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరులో 54 వేల మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. అయితే, ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం సరిపోదనే ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా.. గాజాలో మానవతాసాయాన్ని ఇప్పటిరకు ఐరాస సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు పర్యవేక్షించేవి. అయితే ఆ సాయం హమాస్‌కు చేరుతోందని, దాన్ని తప్పించేందుకు గాజా హ్యుమానిటేరియన్ ఫౌండేషన్‌ను ఇజ్రాయెల్ ఏర్పాటు చేసింది.

# ఇజ్రాయెల్‌లో చేతిలో శక్తిమంతమైన లేజర్ వెపన్

**జెరూసలేం, మే 29:** ఇజ్రాయెల్ తమ అమ్ముల పొదిలోని కాంతి ఖడ్గం శక్తిని యుద్ధంలో పరీక్షించింది. డజన్లకొద్దీ ప్రత్యర్థి డ్రోన్లను కూల్చింది. తాము లేజర్ ఆయుధమైన ఐరన్ బీమ్ వ్యవస్థలో తక్కువ శక్తిమంతమైన ఆయుధం వాడినట్లు బుధవారం ఆ దేశ రక్షణ శాఖ, ఐడిఎఫ్ ప్రకటించాయి. ఈ సరికొత్త సిస్టమ్‌లో తక్కువ శక్తి లేజర్ బీమ్‌ను తాము ఇంటర్‌సెప్టర్‌గా యుద్ధంలో వాడినట్లు పేర్కొన్నాయి. దీనిని ఈ యేడాది ద్వితీయార్థంలో పూర్తిస్థాయిలో సైన్యానికి అందించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థను ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ అభివృద్ధి చేసింది. హెజ్‌బొల్లా నుంచి డ్రోన్ల ముప్పు పెరగడంతో అనుకున్న సమయం కంటే వేగంగా దీనిని రూపొందించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది.

'ప్రస్తుత యుద్ధంలో మా వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా.. లేజర్ వ్యవస్థలను కూడా మోహరించాము. అవి చాలా అద్భుతంగా పనిచేశాయి. శత్రువులు ప్రయోగించిన ఆయుధాలను అద్భుతంగా అడ్డుకొని పౌరుల ప్రాణాలు కాపాడటంతోపాటు.. దేశ ఆస్తులను రక్షించాయి' అని ఐడిఎఫ్, ఇజ్రాయెల్ రక్షణ శాఖ వెల్లడించాయి. ఈ మేరకు ఐరన్ బీమ్ వ్యవస్థ విజయవంతంగా డ్రోన్లను కూల్చివేసిన దృశ్యాలను విడుదల చేసింది.

మరోవైపు రఫేల్ సంస్థ ఛైర్మన్ యువల్ స్టెయింట్జ్ స్పందిస్తూ.. 'ప్రపంచంలోనే తొలిసారి అత్యంత శక్తిమంతమైన లేజర్‌ను పూర్తిగా వినియోగించి.. యుద్ధాల్లో ఇంటర్ సెప్టర్ వాడిన దేశంగా ఇజ్రాయెల్ నిలిచింది' అని పేర్కొన్నారు.

**మూడు శ్రేణుల్లో లేజర్ల అభివృద్ధి..**

ఇజ్రాయెల్ ఇప్పటివరకు మూడు శ్రేణుల్లో లేజర్ ఆయుధాలను అభివృద్ధి చేసింది. వీటిల్లో ఐరన్ బీమ్-ఎం అనేది భారీ వాహనాలపై అమర్చే శక్తిమంతమైన ఆయుధం. ఇది 50 కిలోవాట్ల శ్రేణి లేజర్‌తో ప్రత్యర్థి ఆయుధాలను కూల్చేస్తుంది. వివిధ లేయర్లు ఉండే రక్షణ వ్యవస్థల్లో భాగంగా దీనిని వాడొచ్చు. ఐరన్ బీమ్‌లోనే తేలికపాటి తేలికపాటి వెర్షన్ భావించి లైట్ బీమ్‌ను కూడా అభివృద్ధి చేసింది. దీనిని చిన్న వాహనాలపై అమర్చి ఉపయోగించవచ్చు. ఇది 10 కిలోవాట్ల శ్రేణి హైఎనర్జీ లేజర్ ఆయుధం. యుఎవిలు, డ్రోన్ల దండుపై ప్రభావంతంగా పనిచేస్తోంది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. ఏకకాలంలో కొన్ని కిలోమీటర్ల దూరంలోని 10 లక్ష్యాలను ఇది కూల్చగలదు.

ఇక యుద్ధనౌకల పైనుంచి వినియోగించే నేవల్ ఐరన్‌బీమ్‌ను కూడా అభివృద్ధి చేసింది. ఇది 100 కిలోవాట్ల హైఎనర్జీ లేజర్‌ను వాడి యుద్ధ నౌకలను రక్షిస్తుంది. యుద్ధ నౌకలపై ఉన్న రక్షణ వ్యవస్థలు పెద్ద సంఖ్యలో దూసుకొస్తున్న ముప్పుతో (సాచురేటెడ్ అటాక్) బిజీగా మారినప్పుడు ఇది శక్తిమంతంగా పనిచేస్తుంది. కొన్ని వందల మీటర్ల నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలోని ముప్పును ఇది అడ్డుకొంటుంది. ఇంటర్‌సెప్షన్‌కు అయ్యే ఖర్చు కూడా చాలా నామమాత్రమని కంపెనీ పేర్కొంటోంది.

# అణు క్షిపణులపై ఇరాన్ దృష్టి

## ఆస్ట్రియా నిఘా సంస్థలు

**వియన్నా, మే 29:** ఇరాన్ దీర్ఘశ్రేణి అణు క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని ఆస్ట్రియాకు చెందిన నిఘా సంస్థలు నివేదికలు ఇచ్చాయి. 'ప్రాంతీయంగా ఉన్న రాజకీయ లక్ష్యాలను బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఇస్లామిక్ రిపబ్లిక్ పునర్ వ్యవస్థీకరణకు ఇరాన్ తీవ్రంగాయత్నిస్తోంది.

అణ్వాయుధాలతో బయటదాడుల నుంచి రక్షణపొందుతూ.. పశ్చిమాసియా చుట్టుపక్కల ఆధిపత్యాన్ని పెంచుకోవడం ప్రయత్నిస్తోంది. ఇరాన్ అణుకార్య క్రమం చాలా పురోగతి సాధించింది. దీంతో పాటు దానిఅమ్ములపొదిలో సుదూర ప్రాంతాల్లో అణు వాంహెడ్‌లను ప్రయోగించగల సామర్థ్యం కూడా పెరుగుతోంది' అని పేర్కొన్నారు.

# బిష్ణోయ్‌గ్యాంగ్ షార్ప్‌షూటర్ ఎన్‌కౌంటర్‌లో హతం

**హాపూర్, మే 29:** యూపి టాస్క్‌ఫోర్స్, ఢిల్లీపోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన షార్ప్‌షూటర్‌ను మట్టుపెట్టారు. కొత్వాలి ప్రాంతంలోని హాపూర్‌వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈ షార్ప్‌షూటర్ చనిపోయినట్లు తేలింది. మృతుడు నవీన్‌కుమార్‌గా గుర్తించారు. అనేక కేసుల్లో వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్నాడు. ఎంకోకా చట్టం కింద నమోదయిన హత్యకేసులో కూడా నిందితుడుగా ఉన్నట్లు సీనియర్‌పోలీసు అధికారులు తెలిపారు. ఎస్‌టిఎఫ్ ఎడిజిపి అమితాబ్ యాష్ మాట్లాడుతూ నిందతుడి ఆచూకీ తెలియడంతో వెంటనే చుట్టుముట్టామని, హాపూర్‌కొత్వాలిలో ఉన్న ఆప్రాంతంలో తమపై కాల్పులు ప్రారంభించడంతో జరిగిన ఎదురు కాల్పుల్లో కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయన్నారు. స్థానిక ఆసుపత్రికి తరలించామని, అక్కడే వైద్యులు ఆతడు మృతిచెందినట్లు నిర్ధారించారన్నారు.

ఘజియాబాద్ జిల్లాలోనిలోని గ్రామానికిచెందిన కుమార్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్‌గా నిలిచాడు. గ్యాంగ్ సభ్యుడు హాషీమ్ బాబాతో సన్నిహితంగా నిలిచాడు. సుమారు 20 కేసుల వరకూ ఆతనిపై నమోదయ్యాయి. ఒకటి హత్యాయత్నం, కిడ్నాప్, రాబరి, మహారాష్ట్ర కోకా చట్టం కింద హత్యకేసులు నమోదయినట్లు తేలిపారు. ఢిల్లీ, యూపిల్లోనే ఈకేసులున్నాయి. ఆయుధచట్టం కింద 2008లో మొట్ట మొదటి కేసు ఢిల్లీలోని సీమాపురి స్టేషన్‌లో నమోదయింది. 2009లో ఆతడు సహిబాబాద్ స్టేషన్ ప్రాంతంలో ఒకరిని హత్యచేసినట్లు తేలింది. దీనితో ఆతడిపై గ్యాంగ్‌స్టర్ చట్టంకింద 2010లో ఉత్తర ప్రదేశ్‌పోలీసులు కేసులు నమోదుచేసారు.

30-5Pg6exHMNWJQE.qxd:30-5Pg6exHMNWJQE.qxd 01/01/01 10:03 AM Page 1



# రైతు అవసరాలకు తగ్గట్లు పరిశోధనలు చేపట్టాలి

## - వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ,మూ29,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ శాస్త్ర వేత్తలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతు అవసరాలను కేంద్రీకృతం చేసుకుని ,వాటికి తగ్గట్టు పరిశోధనలను చేబట్టాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు శాస్త్రవేత్తలను కోరారు .ఎన్టీఆర్ జిల్లాలలోని గరికపాడు కె వి కె నందు ఈ రోజు జరిగిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఈ రోజు 29 నుండి వచ్చే నెల జూన్ 12 వరకు వ్యవసాయం మరియు అనుబంధ రంగములైన పశుసంవర్ధక ,మత్స్య ,పౌల్ట్రీ రైతులకు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు ,కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థలలోని శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలోనే రైతుల పొలాల వద్దకు అందుబాటులో ఉండి ,తగు సాంకేతిక సూచనలను అందిస్తారని తెలిపారు/ఈ కార్యక్రమంలో రైతులు పూర్తి స్థాయిలో పాల్గొని వారి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ఆకాంక్ష మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారి ప్రోద్బలంతో రైతులు వారి పంట ఉత్పత్తులను పెంచే దిశగా ఈ పథకం రూపొందించడం జరిగిందని తెలిపారు.శాస్త్రవేత్తలు సాగు రైతులకు వారి పరిశోధనస్థానాలలోని నూతన సాంకేతిక ఆవిష్కరణలను పంట పొలాలవరకు ( పరిశోధన ల నుండి పంట పొలాల వరకు ) ఈ కార్యక్రమము ద్వారా తీసుకెళ్లాలని కోరారు .రైతులు ఆర్థికంగా బలోపేతానికి అయ్యే ప్రక్రియ కు అదనంగా జ్ఞానసముపార్జన చేయడం ద్వారా సంపూర్ణ సంపన్న రైతులుగా ఎదగ వచ్చని ,అటువంటి వారు దేశానికి గర్వకారణం అని తెలిపారు.

శాస్త్రవేత్తలు ఈ వేదికల ద్వారా రైతులకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంను అవగాహన కల్పించి రైతులను సాధికారం సాధించి సంపన్నులుగా మార్చే దిశగా

ఈ కార్యక్రమము ఉండాలని కోరారు . క్షేత్ర సందర్శనలో భాగముగా అనుమంచిపల్లి గ్రామంలో జరిగిన డ్రోన్ వినియోగం సాంకేతిక పరిజ్ఞానం పై క్షేత్ర ప్రదర్శన , పరిశీలనలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కె వి కె కోఆర్డినేటర్ అచ్యుత రాజు , శాస్త్ర వేత్తలు శివప్రసాద్ ,వెంకట్ రెడ్డి,రాజశేఖర్ ,లక్ష్మీకళ ,జస్వంత్ రెడ్డి ,ప్రభావతి ,యన్ టి ఆర్ జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి ,రైతులు ,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు



# జనసంద్రమైన కడప

### లక్ష్యలాదిగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు

### ఆకట్టుకున్న చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలు

**కడప, మే 29, ప్రభాతవార్త బ్యూరో** చరిత్రలో నిలిచి పోయేలా తెలుగుదేశం మహానాడు కడప నగరమంతా పసుపు మయం తరలివచ్చిన కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు నేతలు ప్రముఖులు అభిమానులు కార్యకర్తలు ఘనంగా ప్రారంభమై చివర రోజు భారీ బహిరంగ సభతో ముగిసిన మహానాడు మూడు రోజులు పండగ చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలుగుదేశం పార్టీ కడపలో మహానాడు నిర్వహించింది ఈనెల 27 28 29 తేదీల్లో నిర్వహించిన పసుపు పండగ ఘనంగా జరిగింది. గురువారం సాయంత్రం సుమారు ఐదు లక్షల మంది అభిమానులు కార్యకర్తలు నేతలతో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభతో మూడు రోజులు పండగ ముగిసింది. ఈ నెల 27 28 29 తేదీల్లో మహానాడు కడప నగర సమీపంలోని సీకేతిని మండలం పబ్బాపురం సమీపంలో సుమారు 150ఎకరాలలో ఎకరాలు లో మహానాడు వేడుక నిర్వహించారు ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ పాలన ఘనతలు తెలియజేసే విధంగా డిజిటల్ ఫోటో ఎగ్జిబిషన్ ఈ ఏడాది కోటను విజయనికి సంబంధించి సమాచారం కోటమే పాలన అభివృద్ధి సంక్షేమం లోకేష్ పాదయాత్ర సంబంధించి ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ ప్రాంగణంలో ముఖ్యమంత్రి కి తాత్కాలిక కార్యాలయం 25వేల మంది ప్రతినిధులు కూర్చునే విధముగా సభా ప్రాంగాన్ని ఏర్పాటు చేశారు 400 మంది వరకు కూర్చునే విధంగా ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు చివరి రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రసంగించారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ అవసరాలు ఆలోచన తగినట్టుగా మారుదాం పార్టీ పరిష్టానికి ఆరు సూత్రాలను శాసనాలుగా పాటిద్దాం పాటిద్దాం అంటూ నా తెలుగుదేశం కుటుంబం అన్న కాన్సెప్ట్ తో ఆరు సంవత్సరాల ఆయన మహానాడు వేదికపై ప్రకటించారు పార్టీకి శాసనాలుగా 6 సూత్రాల పేర్కొన్నారు తెలుగుజాతి విశ్వ ఖ్యాతి ఇవ్వగలం స్త్రీ శక్తి పేదల సేవలో సోషల్ రీ ఇంజనీరింగ్ అన్నదాత పండగ కార్యకర్త అధినేత అన్న ఈ ఆరు అంశాలను లోబడి పార్టీ ఇకపై పని చేయాలని నారా లోకేష్ స్పష్టం చేశారు మధ్యాహ్నం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేశారు రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించడం జరిగింది . రెండవ రోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు వివిధ అంశాలపై చర్చించారు సాయంత్రం ఏడు గంటలకు పార్టీ జాతి అధ్యక్షుడిగా ఎన్నిక ప్రకటన ప్రమాణం ప్రసంగం నారా చంద్రబాబునాయుడు చేశారు తిరిగి ఆయన జాతీయ అధ్యక్షుడుగా ఎన్నిక కావడంతో కేంద్ర మంత్రులు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మూడవరోజు గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి భారీ బహిరంగ సభ ప్రారంభమైంది ఈ బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది పైబడి కార్యకర్తలు అభిమానులు వచ్చారు కడప నగరంతో పాటు సభా ప్రాంగణమంతా ఉదయం ఐదు గంటల నుంచి సందడి మొదలైంది వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనం రావడంతో కడప నగరం కిక్కిరిచ్చిపోయింది ఉదయం ఐదు గంటల నుంచి అభిమానులు కార్యకర్తలు సభా పరంగానికి రావడం మొదలైంది కడప చరిత్రలో ఎన్నడు లేని విధంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు మూడు రోజులు పండగ జరిగింది.

# వైద్య కళాశాలలను ప్రైవేట్ విద్యా సంస్థలకు కట్టబెట్టే యత్నాలను చేస్తున్న ప్రభుత్వం : మాజీ మంత్రి విడదల రజని

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే గొప్ప సంకల్పంతో గత ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ తీసుకువచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ దుర్మార్గంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెటుతోందని మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ లీజు ముసుగులో దాదాపు రూ.8500 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.5వేలకే ప్రైవేటు వ్యక్తులక దారాదత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీజు ముసుగులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 66 ఏళ్ళ పాటు ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించి, పేద విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా గత వైయస్ జగన్ పాలనలో ఐదేళ్లలోనే 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి, వేగంగా పనులు మొదలుపెట్టారు. నాడు నేడు ద్వారా ప్రపంచశ్రేణి వసతులతో అపోలో, ఏఐజీ వంటి కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులకు దీటుగా కాలేజీల నిర్మాణంను పరుగులు పెట్టించారు. మూడు విడతల్లో సుమారుగా రూ. 8500 కోట్లతో కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వైద్య విద్యను అభ్యసించాలని కలలు కనే పేదింటి బిడ్డల ఆశలను నెరవేర్చాలనే గొప్ప ఆశయంతో వైయస్ జగన్ ముందడుగు వేశారు. ప్రతి జిల్లా ప్రజలకు స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందించాలని వినూత్నమైన ఆలోచనలను ఆచరణలో పెట్టారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఆయా ఆస్పత్రుల నిర్మాణం కోసం అతి కష్టం మీద ప్రైమ్ ఏరియాల్లోనే 50 ఎకరాల చొప్పున భూములు సేకరించారు. మొదటి దశలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించారు. రెండో దశలో పాడేరు, పులివెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లె మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని నిర్ణయించాం. పాడేరు కాలేజీకి 50 సీట్లు కూడా మంజూరయ్యాయి. పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ సీట్లు కేటాయించినా వద్దని వెనక్కి ఇచ్చేసిన నీచ చరిత్ర చంద్రబాబుది. రెండో దశలో పూర్తి కావాల్సి న మెడికల్ కాలేజీల నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మూలన పడేసింది.

ప్లగ్ అండ్ ప్లే తరహాలో ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించేందుకు సకల సౌకర్యాలతో తీర్చిదిద్దిన కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టి ఏకంగా 66 ఏళ్ల పాటు హక్కులు కల్పించబోతోంది. గత ప్రభుత్వంలో దాదాపుగా పూర్తయిన 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ఓ కన్సల్టెన్సీ ని తెరపైకి తెచ్చి కథ నడిపిస్తున్నారు. అధ్యయనం చేసి ప్రైవేటు వ్యక్తులకు ఏవిధంగా ఇస్తే బాగుంటుందో చెప్పే బాధ్యతను కేపీఎంజీ అనే ఒక కన్సల్టెన్సీకి అప్పగించారు.

# ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా వెళ్లే విద్యార్థుల వీసాలు తాత్కాలికంగా నిలిపేయడం, సోషల్ మీడియా అకౌంట్ల తనిఖీపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేసి నిబంధనలు తొలగించేందుకు కృషిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం లేఖ రాశారు. భారతదేశం నుండి ఏటా మూడు లక్షల మంది చదువుకునేందుకు అమెరికా వెళుతున్నారని తెలిపారు. అందులో ఎపి నుండి వెళ్లేవారు గణనీయంగా ఉన్నారని, ఇప్పుడు అమెరికా అధ్యక్షులు ట్రంప్ నిర్ణయం వల్ల అనేక మంది విద్యార్థులకు వీసాలు రాకుండా నిలిపేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఎకౌంట్లను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతనే అనుమతిస్తున్నారని వివరించారు. ఈ సంవత్సరం సుమారు 38 శాతం మందికి తిరస్కరించారని, ఈ నిర్ణయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని వివరించారు. భారతదేశంలో వివిధ యూనివర్శిటీల్లో వివిధ అభిప్రాయాలు కలిగిన విద్యార్థులుంటారని, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా సోషల్ మీడియాలో తెలుపుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అమెరికా గురించి దానికి వ్యతిరేకంగా ఉండే దేశాల గురించి భారత్లో ఉండే విద్యార్థులు తమ అభిప్రాయాలు పోస్ట్ చేయకుండా ఉండాలనడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ పేరుతో విద్యార్థుల వీసాలు తిరస్కరించడం సరైంది కాదని తెలిపారు. అంతర్జాతీయ సహజ న్యాయ సూత్రాలకు, ప్రోటోకాల్స్కి ఇది విరుద్ధమని వివరించారు. అమెరికా నుండి వచ్చే వారికి మన ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించడం లేదని పేర్కొన్నారు. అప్పులు చేసి మరీ విద్యార్థుల తల్లిదండ్రులు వీసాలకు దరఖాస్తు చేసి ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా విదేశీ విద్యకు సహాయమందిస్తోందని, ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియా పోస్టుల పరిశీలన చేసి, దాని ఆధారంగా వీసాలివ్వడం అంటే భారతదేశం పట్ల వివక్షతను చూపడమే అవుతుందని వివరించారు. ఈ పక్షపాత ధోరణి వల్ల విద్యార్థులు తీవ్ర వివక్షకు గురైన నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా అమెరికా కొత్తగా పెట్టిన నిబంధనలు ఉపసంహరించుకునేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో అమెరికాతో పోటీపడగలిగిన నాణ్యత కలిగిన విద్యను దేశంలో ప్రభుత్వ రంగంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**విజయవాడ,మే 28,**ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

# రైలు ప్రయాణికుల భద్రతే ధ్యేయం

## - డిఆర్ఎం గుప్తా ఉద్ఘాటన

**గుంతకల్లు రైల్వే,మే 29,ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా ప్రతిఒక్కరు నిబద్ధతలతో పనిచేయాలని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఉద్ఘాటించారు. అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిఇఎన్(సమన్వయం) జీబీఎస్ శ్రీనివాస్లతో కలిసి గురువారం రైల్వే డివిజన్ పరిధిలోని ఇంజనీరింగ్ అధికారులు, సీనియర్ సబార్డినేట్లతో సమీక్షా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కాలవ్యవధి దాటిన స్టేషన్ భవనాలు,ప్లాట్ ఫాంలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు,షెల్టర్లు,ప్రయాణికులు అధికంగా ఉండే ఇంటర్ ఫేస్ జోన్లపై దృష్టి సారించి శిధిలావస్థలో ఉన్న భవనాలను, కనిపించే పగుళ్లను,గోడలను,పైకప్పు నీటి లీకేజీలను, లోపాక్షాయాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సి న చర్యలు చేపట్టడంతో పాటు తక్షణమే మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు పి. సింగ్,కె శ్రీనివాస్,ఇ సుదర్శన్రెడ్డి,సుబ్బారావు, నందగోపాల్,సబ్ డివిజన్కు చెందిన అధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మనక్మంథన్

## - బిఐఎస్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం

**విజయవాడ, మే 29, ప్రభాతవార్త :** బిఐఎస్ నేతృత్వంలో విజయవాడలో గురువారం మనక్మంథన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ డైరెక్టర్ మరియు హెడ్ ప్రేమ్ సంజాని పి, మరియు విజయవాడ హెడ్ డా చింతా శేఖర్ లు ఆహుతులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ యొక్క వస్తువుల ప్రామాణీకరణ, మార్కింగ్, నాణ్యత ధృవీకరణ (ఐఎస్ఐ), నిర్వహణ వ్యవస్థ ధృవీకరణ, సిస్టం సర్టిఫికేషన్, దానికి సంబంధంచిన విషయాలకోసం బిఐఎస్ సురక్షితమైన నమ్మదిన నాణ్యమైన వస్తువులనందించడం అంశాలపై తమ ప్రసంగంలో వివరించారు. వినియోగదారులకు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడం, ఎగుమతులు, దిగుమతుల ప్రత్యామ్నాయంను ప్రోత్సహించడం, హాల్మార్కింగ్, ప్రామాణీకరణ, సర్టిఫికేషన్, పరీక్షల ద్వారా క్వాలిటీ నిర్ణయం అంశాలను సోదాహరణంగా వివరించారు. విజయవాడ బిఐఎస్ సైంటిస్ట్ డి అండ్ జాయింట్ డైరెక్టర్ కె సాయి కౌశిక్ ఈ భారతీయ ప్రమాణాలపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రయోగశాలల అధికారులు, తయారీదారులు, విజయవాడలోని సిపిఇటి నుండి ఇంటర్న్లు సలహాదారులు దాదాపు 40 మంది పాల్గొన్నారు. వారు కొత్తగా ప్రచురించిన ప్రమాణంపై చర్చల్లో పాల్గొన్నారు. వారికి బిఐఎస్ అమలు చేస్తున్న హాల్మార్క్, ఐఎస్ఐ మార్క్, రిజిస్ట్రేషన్ మార్క్ వంటి నాణ్యతా ప్రమాణీకతను ఎలా ధృవీకరించాలో మార్గనిర్దేశనాని న్న బిఐఎస్ అధికారులు తెలిపారు. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా ప్రమాణాలను తెలుసుకోవడం, ఫిర్యాదు చేయడం వంటి వివరాలందించారు. కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ /డిప్యూటి డైరెక్టర్ వివేక్ వర్ధన్ రెడ్డి, బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ కార్యాలయం ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్ వర్మ , బిఐఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మనక్మంథన్ లో పాల్గొన్నవారికి అవగాహన కల్పిస్తున్న బిఐఎస్ అధికారులు

# మాధవమాల హస్తకళల హబ్కు మంచిరోజులు: కలెక్టర్

**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని హస్తకళలకు కొత్త ప్రోత్సాహం ఇస్తామని,కలంకారి కళాకారులను ఆదుకుంటామని ఏర్పేడు మండలం మాధవమాల హస్తకళల అభివృద్ధికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. గురువారం ఆయన శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని మాధవ మాల హస్తకళల హబ్ను ప్రత్యేకంగా పరిశీలించారు. హస్తకళలను ప్రోత్సహించుటకు కళాకారులను ఆదుకొనుటకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. హస్తకళల ఉత్పత్తులకు,దారు శిల్పాలను లేపాక్షి ద్వారా విక్రయించే అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. కలంకారి క్లస్టర్లో కళాకారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. మాధవమాల క్లస్టర్లో కళాకారుల నైపుణ్యాన్ని తిలకించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ వారిని అభినందించారు. ఎంతో చాతుర్యం, కళానైపుణ్యం ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తే వారిలోని ప్రతిభ ఇంకా ఇనుమడిస్తుందన్నారు. కళాకారులతో కలెక్టర్ మాట్లాడుతూ మీకు ఏ సదుపాయం కావాలని ప్రశ్నించినపుడు వారు. తమకు మార్కెటింగ్ సదుపాయం ఎంతో ముఖ్యమన్నారు. పోటీ ప్రపంచంలో భారీ పరిశ్రమల దాటికి తట్టుకోలేకపోతున్నామని కళాకారులు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారికి భరోసా ఇస్తూ 'తాను శ్రీబాలాజి వుడ్ కార్వింగ్ ఆర్టిజన్మ్యూచువల్ ఏయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి ద్వారా కళాకారులకు కావాల్సి న సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అంతేకాక ప్రభుత్వం పరంగా ఏ సదుపాయం కావాలన్నా ఏర్పాటు చేయిస్తామని వివరించారు. తిరుపతి జిల్లాలో హ్యాండీ క్రాఫ్ట్ హబ్గా మాధవమాలలోని కళా ఖండాలకు దేశ,విదేశాల్లో ఎంతో గుర్తింపు ఉందని వివరించారు. నేటి టెక్నాలజీని ఉపయోగించి యంత్రాల ద్వారా బొమ్మలు తయారు చేస్తే కోర్ స్కిల్ పోతుందని కలెక్టర్కు కళాకారులు వివరించారు. అయితే పని చేస్తున్న వారికి టూల్ కిట్స్ను అందిస్తామని కలెక్టర్ వివరించారు.



కలంకారి కళాఖండాన్ని చూపుతున్న పద్మావతి

# విఆర్ఓ బదిలీలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి: ఏపి విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, మే 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విఆర్ఓలకు బదిలీలకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. బదిలీలకు సంబంధించి ఈనెల 15న జిఓ.నెం.23ను ప్రభుత్వం జారీ చేసిందని, ఈ మేరకు సిసిఎల్ఎ ఈనెల 15న గైడ్లైన్స్ ఇచ్చారన్నారు. ఆ మేరకు బదిలీలు జరుగుతాయని తామంతా అనుకుంటున్న తరుణంలో మంత్రి డోల వీరాంజనేయులు ఈనెల 21న మాట్లాడుతు సచివాలయాల రేషనలైజేషన్ జరుగుతున్నందన సచివాలయ సిబ్బందికి బదిలీలు జరగవని మీడియాకు చెప్పారన్నారు. కానీ ఇప్పటివరకు గ్రామ, వార్డు, సచివాలయాల శాఖద్వారా ఎటువంటి ఆదేశాలు అధికారికంగ రాలేదన్నారు. ఇప్పటికే బదిలీల ప్రక్రియలో ఆలస్యం జరిగినందున వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని బదిలీలపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.



# సాంఘిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ సుజాత

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్లోగల సాంఘిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్గా కొండపల్లి లక్ష్మీ మ్మ సుజాత పదోన్నతి పొంది గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కామర్స్ లెక్చరర్గా, పాఠశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్గా బాధ్యతలు నిర్వర్తించిన లక్ష్మీ మ్మ సుజాత గత నెల మార్చిలో పదోన్నతి పొందారు. అలాగే పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు ప్రధానోపాధ్యాయునిగా పారేపల్లి నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించగా, బదిలీల్లో భాగంగా పోచంపల్లి ఉన్నత పాఠశాల నుండి జగ్గయ్యపేట బాలికల జెడ్పి హైస్కూలు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయురాలిగా కె హేమ మాధవి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# 'చిరుత'పట్టివేతకు సెర్చ్ఆపరేషన్ !

## -టెక్నాలజీతో వేట మొదలుపెట్టిన టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దట్టమైన శేషాచలంఅటవీప్రాంతంలో ఏడుకొండలకు ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో చిరుతల సంచారం మొదలవడంతో ,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పట్టివేతకు టిటిడి సెర్చ్ఆపరేషన్ మొదలుపెట్టింది. అలిపిరి మెట్లమార్గంలో 2.5కిలోమీటర్లు ఏడవమైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇరువైపులా గుబురుగా అడవి ఉండటంతో చిరుతల కదలికలపై నిఘాకు నడకదారిలో స్టాటిక్ కెమెరాలు, మోషన్సెన్సార్ కెమెరాలతో పటిష్టభద్రత, నిఘాపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే ఒంటరి చిరుతపులి కాలినడకమార్గంతోబాటు మొదటిఘాట్లో వినాయకుడిగుడి వద్ద రైలింగ్పిట్టగోడపై కూర్చుని ఉండటం, వాహనాల ఫోకస్‌య వెలుతురుకు, శబ్ధాలకు పరుగులుతీయడం తెలిసిందే. వేసవిలోనే చిరుతలు భక్తులపై దాడిచేస్తుండటం గతంలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు చిరుతను బంధించేందుకు టిటిడి, అటవీశాఖ, ప్రభుత్వ అటవీశాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టింది.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజిలెన్స్,అటవీశాఖ అదికారులతో కలసి స్వయంగా అడవిలో నడకదారులు, స్టాటిక్ కెమెరాలను గమనించారు. కాలినడక మార్గాల్లో "గోవిందా...గోవింద"నామస్మరణలతో భక్తివిశ్వాసాలతో వస్తున్న భక్తులకు పూర్తిరక్షణ కల్పించడమే లక్ష్యంగా చర్యలకు ఉపక్రమించారు. ప్రస్తుతం అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపులుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. అడవిలో ,కాలినడక మార్గాల్లో చిరుత కదలికలను గమనిస్తూ సిసికెమెరాల ట్రాఫ్ చేస్తున్నారు. గత ఏడాదిన్నర క్రిందట కాలినడక మార్గాల్లోని అడవిలో నాలుగు చిరుతపులులను బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు.

# ఎమ్మెల్సీ కవిత మాట్లాడింది నిజమే!

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్(గన్ఫౌండ్రి), మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వాడి వేడిగా కొన సాగుతున్న రాజకీయ వేడిపై గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యుడు టి.రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్లో వాడి, వేడి రాజకీ యాలు చోటు చేసుకుంటున్న సమ యంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడినది నిజమే అని పెద్ద ప్యాకేజీ దొరికితే కలి పోతా రని వ్యాఖ్యలు చేశారు. ప్యాకేజీ వచ్చిందంటే మా వాళ్లు కూడా బిఆర్ఎస్కి వెళ్లి పోతారని రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేయడం పట్ల బిజెపి పార్టీలో చర్చ కొనసాగుతుంది. కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బిఆర్ఎస్ను బిజెపిలో కలిపేందుకుగాను ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని కవిత ఆరోపిం చారు. అయితే కవిత కామెంట్లపై ఆఫ్ ది రికార్డు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలి పారు. ముఖ్యంగా బిజెపికి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బిఆర్ఎస్లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యలు చేయడం పట్ల బిజెపి పార్టీలో ఎవరు ఆ పెద్ద నాయకులు వారని చర్చిం చుకుం టున్నారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్ముకైపోతారు.

# జూన్ 3 నుండి నవగ్రహ మండపం పునప్రతిష్ట

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో జూన్ 3 నుండి 5 వరకు నవగ్రహ మండపం పున:ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని ఇఓ వికే శీనా నాయక్ తెలిపారు. ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు జరిగే ఈ కార్యక్రమాలు జూన్ 3న ఉదయం 7.30లకు విఘ్నేశ్వర పూజ, ఋుత్విక్ వరుణ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధివాసం, ఉదయం 8.30 గంటలకు మంటప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన, అధివాసములు, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. 4వ తేదీ ఉదయం మంటప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, మంటప పూజలు, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ, 5వ తేదీ ఉదయం 7.52లకు నవగ్రహ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణ, కార్యక్రమ స్వస్థి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బి పూర్ణచంద్రరావు రు.1లక్ష, 116లు విరాళం, హైదరాబాద్కు చెందిన తాతినేని శేషగిరి రావు రు.1,01,116ల విరాళాన్ని ఆలయాధికారులకు గురువారం అందించారు.



విరాళమందించిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# నెల్లూరులో ఆటోను ఢీకొన్న బస్సు

## - భర్త మృతి, భార్యకు గాయాలు

**నెల్లూరు క్రైమ్, మే 29, ప్రభాతవార్త :** మితిమీరిన వేగంతో వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు వెనక నుండి ఢీకొనడంతో ఆటో ముందున్న కంటైనర్ కిందకు దూసుకెల్లడంతో నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న భర్త మృతిచెందగా, బయటకు దూకి భార్య ప్రాణాలు దక్కించుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు స్థానిక ప్రగతి నగర్కు చెందిన హబీబ్ (46), ఆలియా దంపతులు జిల్లా కోర్టు ప్రాంగణం ఎదురుగా బిర్యానీ హోటల్ నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి హబీబ్, ఆలియాలు దుకాణం మూసుకొని వస్తువులన్నింటినీ తమ ఆటోలో వేసుకుని ఇంటికి బయలుదేరారు. కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ కూడలి వద్దకు చేరుకునేసరికి ఓ భారీ కంటైనర్ మాగుంట లేఅవుట్ వైపు వెళ్తూ కూడలి వద్ద కాస్త స్లో అయింది. ఇది గమనించిన హబీబ్ ఆటోను నిలిపాడు. ఇదే సమయంలో ఆర్టిసి బస్టాండ్ వైపు నుండి మితిమీరిన వేగంతో వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆటోను వెనక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటో కంటైనర్ కిందకు దూసుకెళ్లి నుజ్జునుజ్జయింది. ఆటో నడుపుతున్న హబీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆలియా ఆటోలో నుండి దూకడంతో స్వల్ప గాయాలతో తప్పించుకుంది. సంఘటన విషయం తెలుసుకున్న నగర డిఎస్పి సింధుప్రియ, సౌత్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి, రోశయ్య ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ ప్రసాద్‌కుమార్

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధతపై ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో మంత్రి శీధర్‌బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసంగిలో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్ లో ఇబ్బందులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తూ అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రాజు యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రములకు గురైతే అటు విలువైన భూములను కాపాడాలని మంత్రి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 17,440 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా అందులో 16,617 ఇండ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 4 వేల 84 ఇండ్ల గ్రౌండింగ్ ఇప్పటికే పూర్తయిందని వచ్చే వారంలో పదివేల ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కాల యాదయ్య ఆర్కెపూడి గాంధీ కసిరెడ్డి నారాయణరెడ్డి వీలపల్లి శంకర్ మనోహర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత కుటుంబసభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారు

## కవిత తీరుపై ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెర తీశారంటూ మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్ తెలంగాణను ఎలా పాలిస్తారా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రజలకు కొత్త సినిమా చూపిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

# బిజెపి స్ట్రీట్ ఫైట్ చేయదు

## పది నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రజలను నిండా ముంచింది: ఎంపి ఈటల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడారు. బిజెపి స్టేట్ ఫైట్ చేస్తుందే తప్ప స్ట్రీట్ ఫైట్ చేయదన్నారు. తాము నేరుగా ఫైట్ చేస్తామే తప్ప కుట్రలు కుతంత్రాలు చేయమన్నారు. ఎవరో బయటి వాళ్లు ఏదేదో మాట్లాడితే మమ్ముల్ని నిజమా అబద్ధమా అని అడగడం మంచిది కాదన్నారు. ఒక్కటి సత్యం ఏంటంటే తెలంగాణ సమాజంలో వచ్చిన పెను మార్పు వచ్చింది. అది ఏమిటంటే కెసిఆర్‌కు ఓటు వేసిన ఖర్మానికి పదేళ్లలో నట్టేట ముంచాడన్నారు. పది నెలలకే రేవంత్ రెడ్డి సర్కారు నిండా ముంచిందన్నారు. ఇక బిజెపికే ఓటు వేయాలని ప్రజలు డిసైడ్ అయ్యారని అన్నారు. మోడీ సహకారంతో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎలా దూసుకుపోతుందో చూస్తున్నామన్నారు. కానీ తెలంగాణ వెలవెలబోతుంది అని బాధపడుతున్నారు. అప్పుల ఊబి నుండి బయటపడాలంటే అభివృద్ధి జరగాలంటే బిజెపి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గాలి వార్తల గురించి నేను మాట్లాడను. నాయకుల ఫోన్లు కుటుంబసభ్యుల ఫోన్లు టాప్ చేయడం నాయకుల మధ్య మనసంబంధాలు లేకుండా చేసింది కెసిఆర్ అని అన్నారు. దానిని కొనసాగిస్తుంది రేవంత్ సర్కార్ అన్నారు. నాయకులు కనిపించినప్పుడు నమస్కారం చేసుకోవడం సంస్కారం అన్నారు. కాళేశ్వరంపై విచారణకు వెళతానన్నారు. బిజెపి చట్టాన్ని గౌరవించే పార్టీ అన్నారు. బిఆర్ఎస్, భాజపాలో ఎందుకు విలీనమవుతుంది? మేమెందుకు వారిని చేర్చుకుంటాం? ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు? కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? అంటూ ప్రశ్నించారు. మావోయిస్టుల అంశంపై కెసిఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారని అన్నారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి కూర రాజన్నను కలిశారన్నారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చిందన్నారు. ఇటీవల నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

# వెటర్నరీ కోర్సుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల పెంపు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ పశువైద్య విశ్వవిద్యా లయంలో వివిధ కోర్సులకు సంబంధించిన సీట్ల సంఖ్యను పెంచుతూ యూనివర్సిటీ నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ (బీవీఎస్సీ) డిగ్రీ కోర్సుల్లో సెల్ఫ్ ఫైనాన్స్ (ఎన్ఆర్ఐ) కోటా సీట్లను 15కు పెంచాలని విశ్వవిద్యాలయ పాలకమండలి తీర్మానం చేసింది. రాజేంద్రనగర్, కోరుట్లలో ఒక్కో దానిలో 5 సీట్ల చొప్పున 10 ఉన్నాయి. కొత్తగా వరంగల్ జిల్లా మాములూరు కళాశాలకు జాతీయ వైద్య మండలి విసిఐ గుర్తింపు లభించినందున దానిలోను మరో ఐదు సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ కింద భర్తీ చేసేందుకు పాలకమండలి అనుమతి ఇచ్చిందని వీసీ జ్ఞాన ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజకీయాల్లో ప్రకంపనలు సహజం

## కవితకు షోకాజ్ నోటీసు..అదంతా ప్రచారమే

## త్వరలోనే ఆమెను కలుస్తా: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 29:** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అగ్రనేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే కవిత వ్యాఖ్యలకు గానూ షోకాజ్ నోటీసులు ఇచ్చారనే ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంపై మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన విషయంలో కవితకు షోకాజ్ నోటీసు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కవితలో ఇంత ఆవేదన ఉంది అనే విషయం ఈ రోజే తెలిసిందని, కవిత వ్యాఖ్యలపై పార్టీలో చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

కవితతో మాట్లాడే ప్రయత్నం చేస్తా, కవిత సమస్యపై పార్టీలో తొందరలోనే కొలిక్కి వస్తుందని అనుకుం టున్నానని పేర్కొన్నారు. టిడిపి, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పనిచేశాం. ఒక్క బిజెపితోనే మేము కలిసి పని చేయలేదని పేర్కొన్నారు.

రాజకీయాల్లో ప్రకంపనలు సహజం, చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశాం, మా పార్టీ మొదటి కాదు,చివరిది కాదు, పార్లమెంట్‌లో కరుణానిధి, అళగిరి, కనిమొళి ఫ్యామిలీ రాజకీయాలు చూశాం అని చెప్పారు. సమస్యలు త్వరలోనే కచ్చితంగా సద్దుమణుగుతాయని పేర్కొన్నారు. ఒక్క బిజెపితో మాత్రమే పని చేయలేదని, బిజెపితో కలిసి పనిచేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునేవాళ్లమని వ్యాఖ్యానించారు.

# ముగిసిన సరస్వతి పుష్కరాలు

## కాళేశ్వరం హుండీకి భారీగా ఆదాయం

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణలోని కాళేశ్వర క్షేత్రం వద్ద జరిగిన సరస్వతి పుష్కరాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పన్నెండు రోజుల వేడుకకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. పుష్కరాల సందర్భంగా ఆలయానికి రూ.2.83 కోట్ల ఆదాయం వచ్చింది. ఆర్టీసీకి కూడా సుమారు రూ.8 కోట్ల ఆదాయం లభించింది. సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. బంగారం, వెండి కానుకలు కూడా లభించాయి. అంతర్వాహిని అయిన సరస్వతి నది తెలంగాణలో త్రివేణి సంగమం వద్ద కలుస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం ఉన్న త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు జరిగాయి. పుష్కరాల నేపథ్యంలో ఆచరించేందుకు తెలంగాణ నుంచే కాక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక ప్రాంతాల నుంచి భారీ ఎత్తున జనాలు తరలి వచ్చి.. పుష్కర స్నానం ఆచరించారు. దీంతో పుష్కరాల వేళ కాళేశ్వరం హుండీకి భారీగా ఆదాయం వచ్చింది. 12 రోజుల పాటు సాగిన సరస్వతి పుష్కరాలు.. మే 15న ప్రారంభం అయ్యి.. మే, 26న ముగిశాయి. పుష్కర స్నానం ఆచరించేందుకు ఈ 12 రోజుల పాటు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. పుష్కరాల వేళ ప్రతి రోజు వేలాది మంది భక్తులు కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామి వారికి భారీగా కానుకలు సమర్పించుకున్నారు. పుష్కరాలు ముగిసిన సందర్భంగా కాళేశ్వరం ఆలయంలోని హుండీని లెక్కించారు ఆలయ సిబ్బంది. వరంగల్ సహాయ కమిషనర్ సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది.

సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మొత్తం 12 రోజులతో పాటుగా అంతకు ముందు రెండు నెలలకు గాను కాళేశ్వరం ఆలయానికి రూ.2.83 కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డబ్బుతో పాటు బంగారం 15 గ్రాములు, 750 గ్రాముల వెండి కూడా వచ్చినట్లు తెలిపారు. అలానే పుష్కరాల వేళ ఆర్టీసీకి కూడా భారీగా ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ 12 రోజుల్లోనే ఆర్టీసీకి సుమారు రూ.8 కోట్ల ఆదాయం లభించింది అన్నారు. సరస్వతి పుష్కరాల నేపథ్యంలో ఈ 12 రోజుల పాటు భక్తుల పుణ్యస్నానాలు, దర్శనాలతో త్రివేణి సంగమం పులకించిపోయింది. కాళేశ్వరం ముక్తీశ్వరుడిని దర్శించుకునేందుకు నిత్యం భారీ ఎత్తున భక్తులు ఆలయాన్ని సందర్శించారు. పుష్కరాల నేపథ్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సామాన్య భక్తులతో పాటుగా, వీఐపీలు, స్వాములు, పీఠాధిపతులతో రాకతో త్రివేణి సంగమంలో ఈ 12 రోజులు సందడి నెలకొంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవే తొలి పుష్కరాలు కావడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వీటిని నిర్వహించింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంది.

# సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తగా ఉండాలి

## మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా రాకుండా చూసుకోవాలి

## పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావారణ శాఖ హెచ్చరికలతో వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది అందరికీ అందుబాటులో ఉండాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. వర్షాల నేపథ్యంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు రావచ్చుని.. వాటి నుండి రక్షణ పొందడానికి, వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి చిట్కాలు పాటించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యాలను ఎదుర్కోవడానికి దోమల ముప్పును ఎదుర్కోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా కూడా నీరు నిలిచిపోకుండా చూసుకోవాలని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ఇంటి చుట్టూ నిలిచి ఉన్న నీటిని తొలగించడానికి ప్రతి వారంలో శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. నీటి ద్వారా సంక్రమించే కామెర్లు, టైఫాయిడ్ రోగాలు రాకుండా ఫిల్టర్ చేసిన, వేడిచేసిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. ప్రధానంగా భోజనానికి ముందు, తరువాత కూడా చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. బయటి ఆహారాన్ని తినకుండా ఉండాలని, గాలి ద్వారా సంక్రమించే ఇన్ఫెక్షన్ల నుండి జాగ్రత్త వహించాలన్నారు. వైరల్ జ్వరాలు, ఇనుఫ్లూయెంజా అనారోగ్యంతో ఉన్న వారితో కలవకూడదన్నారు. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండటానికి తరచుగా హ్యాండ్ శానిటైజర్లను ఉపయోగించాలని.. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ఉపయోగించాలన్నారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, శరీర నొప్పులతో కూడిన దగ్గు వంటి ఫ్లూ లక్షణాలు కనిపిస్తే, సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవలని డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ప్రభుత్వం అన్ని ప్రజారోగ్య కేంద్రాలలో ప్రత్యేక పడకలు, ఐవి ద్రవాలు, అవసరమైన మందులను అందించడం ద్వారా విస్తృతమైన ఏర్పాట్లను చేసిందన్నారు. ఏవైనా అత్యవసర పరిస్థితులను తీర్చడానికి ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద మందులు, ఓఆర్ఎస్ సాచెట్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

# విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోం

## యుపి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకిస్తూ ఆందోళన

## తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జెఎసి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ తెలిపింది. నేషనల్‌కోఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజినీర్స్ పిలుపుమేరకు గురువారం జేఏసీ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్‌లోని టిజిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా




టిజిఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న జెఎసి నేతలు

జేఏసీ చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ 184 రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న యూపీ విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి సర్వీస్ రెగ్యులేషన్లను మార్చి రిమూవల్ చేసేందుకు అక్కడి యాజమాన్యం ప్రయత్నించిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని నిర్ణయించామన్నారు. క న్వీనర్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యోగులు నిరసన చేస్తుంటే వారిని భయభ్రాంతులకు గురిచేసి విధంగా అక్కడి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అలా చేయాలని చూస్తే యపి విద్యుత్ ఉద్యోగులకు అన్ని రాష్ట్రాల ఉద్యోగులు యుపి ఉద్యోగులకు అండగా ఉంటామని ,దేశవ్యాప్త ఆందోళనకు వెనకడుగు వెయ్యమని తెలిపారు.జేపీసీ నాయకులు బి సి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, మోసెస్, శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ కానివ్వకుండా చూస్తామని దానికోసం ఎంతవరకైనా వెళ్లడానికి సిద్దం అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని విద్యుత్ కార్మికులను వేదిస్తే దేశంలోని 27 లక్షల మంది విద్యుత్ కార్మికులు మౌనంగా ప్రేక్షకులుగా ఉండరని, రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తారని దీనికి యుపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గురువారం ప్రధానంగా హైదరాబాద్, త్రివేంద్రం, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై, నాగ్‌పూర్, రాయ్‌పూర్, భోపాల్, జబల్‌పూర్, వడోదర, రాజ్‌కోట్, గౌహతి, షిల్లాంగ్, కోల్‌కతా, భువనేశ్వర్, పాట్నా, రాంచీ, శ్రీనగర్, జమ్మూ, సిమ్లా, డెహ్రాడూన్, పాటియాలా, జైపూర్, కోట, హిసార్ మరియు లక్నోలలో పెద్ద ప్రదర్శనలు జరిగాయని తెలంగాణాలో హైదరాబాద్, వరంగల్‌తోపాటు అన్ని జెనరేటింగ్ స్టేషన్ లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

మింట్ కాంపౌండ్‌లో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో బి సి రెడ్డి, సదానందం, భూపాల్ రెడ్డి, తాజుద్దీన్, వరప్రసాద్, వేణు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రావు, విద్యాసాగర్, కిరణ్, బుచ్చయ్య, వెంకటేష్, ప్రశాంత్, అనిల్, కైలాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యానికి రూ.400 కోట్లు

## కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా రూ.400 కోట్లను ఖర్చు చేస్తోందని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. సింగరేణి ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ కరోనా విషయంలో అప్రమత్తంగా ఉండాలని సింగరేణి వైద్య అధికారులకు సూచించారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదదని నిలదీశారు. ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సత్య నారాయణరావు, సూర్యనారాయణరావు, వేంకటేశ్వర్లు, ఇడి ఎస్.డి.ఎం.సుభానీ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# ఇంధన రంగంలో స్వయం సమృద్ధి

## బొగ్గులో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు కీలకంగా వ్యవహరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేయాలన్నారు. ఢిల్లీ నుంచి గురువారం కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్‌దత్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ప్రధానంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షలో హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి ఆ సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పాల్గొన్నారు. దీన్ని పురస్కరించుకుని బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి దేవ్‌దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చన్నారు. దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అధికారులతో పాటు, సింగరేణి డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఐఐఐటి మంజూరుపై ఉమ్మడి పాలమూరు జిల్లా నేతల హర్షం

## ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నా లజీ, ట్రిపుల్ ఐటీ కళాశాలను మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉమ్మడి జిల్లా నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యా లయం(ఆర్జీయూకేటీ) బాసర, మహబూబ్ నగర్(కొత్తగా ఏర్పాటైన)లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని అధికారులు వెల్లడించారు. మొత్తం 1,680 సీట్లకు అభ్యర్థులు మే 31 నుంచి జూన్ 21 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి సబ్జెక్టులో వచ్చిన మార్కులను పరిశీలిస్తారు. వచ్చిన మార్కులకు జిల్లా పరిషత్తు, ఆదర్శ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండకుండా బయట చదువుకున్న విద్యార్థులకు వెనుకబాటు సూచీ కింద 4 శాతం మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు.



జూరాల నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

# జూరాలకు పోటెత్తిన వరద

## 10 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 29, ప్రభాతవార్త :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్ట్‌కు క్రమంగా వరద పెరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. దీంతో గురువారం ఇన్ ఫ్లో 40 వేల క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 1,559 క్యూసెక్కులు ఉన్నట్లు తెలుస్తోంది. రేపటి లోపు లక్ష క్యూసెక్కులకు వరద చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516. మీటర్లు ఉండగా ప్రస్తుత నీటిమట్టం..317.360 మీటర్లు ఉంది.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థం 9.657 టీఎంసీలు ఉండగా, ప్రస్తుత నీటి నిల్వ 7.379 టీఎంసీలు ఉంది. ఈ కారణంగా నేడు స్పిల్ వే గేట్స్ తెరిచే అవకాశం కనిపిస్తోంది. జూరాల ప్రాజెక్టు భారీగా వరద చేరడంతో ప్రాజెక్ట్ అధికారులు 10 గేట్లు ఎత్తి 66 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఈ నేపథ్యంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో జాలర్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా, మే నెలలో జూరాల ప్రాజెక్టు గేట్లు ఎత్తడం ఇదే తొలిసారి అని అధికారులు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బోనాల వేడుకల్లో డాన్స్ చేసిన కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 29:** రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత వ్యవహారం చర్చనీయాంశమైన వేళ ఆమె సరదాగా డాన్స్ చేసిన వీడియో వైరలవుతోంది. మేడ్చల్ జిల్లా,శామీర్‌పేట్ మండలం సేవాలాల్ మల్లన్న తండాలో ఆమె గురువారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సరదాగా గడిపారు. భోగ్ బండారా బోనాల వేడుకల్లో తలకు బంజారా టోపీ ధరించి డప్పు చప్పుళ్లకు స్టెప్పులు వేశారు. బిఆర్ఎస్‌లో తనకు కెసిఆర్ తప్ప మరో లీడర్ లేరని కవిత గురువారం ఉదయం చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపిన విసయం తెలిసిందే.

# బిఆర్ఎస్‌లో దయ్యాలు ఎవరో కవిత చిత్తశుద్ధితో చెప్పాలి

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో దయ్యాలు ఎవరో ఎమ్మెల్సీ కవిత చిత్తశుద్ధితో చెప్పాలని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి రాజకీయ నాటకాలకు తెరలేపాయని ఎంపి తెలిపారు. గురువారం ఈ మేరకు ఎంపి ఎమ్మెల్సి కవిత వ్యాఖ్యలపై చామల స్పందించారు. తాము ఊహించినట్లుగా బిజెపితో బిఆర్ఎస్ బేరసారాలు చేసిందని విమర్శించారు. కవిత లిక్కర్ కేసు నుంచి బయటపడేసేందుకు బిజెపికి మద్దతు ఇచ్చారని, ఎమ్మెల్సి ఎన్నికలల్లోనూ బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎంపిగా తనకు తెలిసినంత వరకు తమకు కవిత అవసరం లేదని చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్ ఒక్కరే లీడర్ అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటీ? అని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

30-05pg10exHMNWJQE.qxd:30-05pg10exHMNWJQE.qxd 01/01/01 8:58 AM Page 1



ఆట

### ఆసియా ఇండోర్ రెగట్టాలో భారత్‌కు

# పతకాల పంట

### 9 స్వర్ణాలతో సహా 15 పతకాలు



**న్యూఢిల్లీ:** ఆసియా ఇండోర్ రెగట్టాలో మొదటి రోజు భారత రోవర్లు అదరగొట్టారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయాలో ప్రారంభమైన ఈ మెగా ఈవెంట్‌లో వివిధ విభాగాల్లో తొమ్మిది స్వర్ణాలతో సహా 15 పతకాలను గెలుచుకుని, ఆసియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశం సంచలనాత్మక ఆరంభం చేసింది. హోరాహోరీగా జరిగిన తొలి రోజు పోటీలో భారత్ పతకాల జోరును పెంచింది. టీమ్ ఇండియా తొమ్మిది స్వర్ణాలు, ఐదు రజతాలు, 1 కాంస్య పతకంతో అద్వితీయ విజయాన్ని సాధించింది.

భారత్‌కు బంగారు పతకాలు బాలుర అండర్17లో మాస్టర్ సాక్షం, అండర్ 19 పురుషులలో గుర్సేవక్ సింగ్, మహిళల అండర్19లో గౌరీ నందా, పారా పిఆర్3 పురుషులలో కొంగనపల్లె నారాయణ, పారా పిఆర్3 మహిళలలో అనిత, పారా పిఆర్3 ఐడి పురుషులలో అన్యతం రాజ్ కుమార్, మాస్టర్స్ 30-39 వయస్సు విభాగంలో సిద్ధార్థ్ సునీల్ గెలుచుకున్నారు. మాస్టర్స్ 50-59 లైట్ వెయిట్ పురుషులలో పస్పుల కృష్ణారావు, మాస్టర్స్ 60+ పురుషులలో జేమ్స్ జోసెఫ్ కూడా స్వర్ణం సాధించారు. అలాగే అలాన్ జోషి, ఆదిత్య రవీంద్ర కేదారి, మాస్టర్స్ 30-39 లైట్ వెయిట్ పురుషుల్లో అమిత్ కుమార్, మాస్టర్స్ 40-49 పురుషుల్లో శాంటు గర్రై, మాస్టర్స్ 50-59 మహిళల్లో డాక్టర్ మృదుల కులకర్ణిలకు రజత పతకం, అలాగే మాస్టర్స్ 30-39 లైట్ వెయిట్ ఉమెన్ విభాగంలో హర్‌ప్రీత్ కౌర్‌కు కాంస్య దక్కింది. దీంతో ఛాంపియన్‌షిప్‌లో మొదటి రోజు భారత్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. కాగా దక్షి ణ కొరియా, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, మలేషియా, శ్రీలంక, సింగపూర్, పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆతిథ్య థాయిలాండ్ మరియు భారత్‌తో సహా మొత్తం 11 దేశాలు వారం రోజుల పాటు జరిగే క్రీడా మహోత్సవంలో పాల్గొంటున్నాయి.

### భారత్ జూనియర్

# మహిళల విక్టరీ

### అర్జెంటీనాపై 2-0తో గెలుపు



**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్ షూటౌట్‌లో అర్జెంటీనాపై భారత జూనియర్ మహిళల హాకీ జట్టు 2-0 తేడాతో గెలుపొందింది. 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత తమ మూడో మ్యాచ్‌లో ఈ విక్టరీని సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలో జరిగిన మొదటి క్వార్టర్‌లో మిలాగ్రోస్ డెల్ వల్లే (10వ నిముషంలో) ఆతిథ్య జట్టుకు ఆధిక్యాన్ని అందించడంతో అర్జెంటీనా బలమైన ఆరంభాన్ని ఇచ్చింది. మూడో క్వార్టర్‌లో కనికా 44వ నిమిషంలో గోల్ చేసి తన జట్టును తిరిగి పోటీలోకి తీసుకువచ్చింది. మరో గోల్స్ లేకపోవడంతో మ్యాచ్ పూర్తి సమయంలో టై అయి, పెనాల్టీ షూటౌట్‌కు వెళ్ళింది. గోల్ కీపర్, కెప్టెన్ నిధి వరుసగా నాలుగు సేవ్‌లు చేసి ఆతిథ్య జట్టును ఆదుకుంది. లాల్రిన్‌పుయి మరియు లాల్తాంట్లువాంగి తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భారతదేశానికి మంచి విజయాన్ని అందించారు. కాగా ఈ నెల 25న అర్జెంటీనాలోని రోసారియోలో చిలీపై 2-1 తేడాతో విజయం సాధించి భారత జూనియర్ మహిళలు ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌ను సానుకూలంగా ప్రారంభించారు. భారత్ తరపున సుఖ్‌వీర్ కౌర్ (39వ నిముషం), కనికా సివాచ్ (58వ నిముషం) గోల్స్ సాధించారు. చిలీ తరపున జవేరియా సెంజ్ (20వ నిముషంలో) ఏకైక గోల్ చేసింది. రెండో అర్ధభాగంలోకి అడుగుపెట్టే సమయానికి తన జట్టుకు స్వల్ప ఆధిక్యాన్ని అందించింది. అయితే, భారత్ వెంటనే ప్రతిఘటించి 39వ నిమిషంలో సుఖ్‌వీర్ కౌర్ సౌజన్యంతో మూడవ క్వార్టర్‌లో గోల్‌ను సమం చేసింది.

మ్యాచ్ చివరి నిమిషాల్లో, కనికా సివాచ్ 58వ నిమిషంలో విజయ గోల్ చేసి భారత్ విజయాన్ని నిర్ధారించింది. ఇక ఈ నెల 26న జరిగిన రెండో మ్యాచ్‌లో ఉరుగ్వేపై 3-2 తేడాతో విజయం సాధించింది. మూడో క్వార్టర్ ముగిసే సమయానికి ఆట సమంగానే ఉంది, కానీ చివరి దశలో కనికా సివాచ్ కీలకమైన బ్రేస్ గోల్స్ చేసి భారత్ విజయం సాధించడంలో సహాయపడింది. ఆమె మొదట 46వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసింది, ఆ తర్వాత 50వ నిమిషంలో నిర్ణయాత్మక ఫీల్డ్ గోల్ చేసి అర్థమైన విజయాన్ని నమోదు చేసింది.



# టి20లో పాకిస్థాన్ విజయం

### 37 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ గెలుపొందింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఈ సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యతో నిలిచింది. పాకిస్తాన్ నిర్ధేశించిన 202 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్తాన్ కొత్త వైట్ బాల్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్‌కు హసన్ అలీ విజయవంతమైన ఆరంభాన్ని అందించడంలో సహాయపడ్డాడు. పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘా 34 బంతుల్లో 56 పరుగులు చేసి తన కెరీర్‌లో అత్యుత్తమ స్కోరుతో విజయానికి పునాదులు వేశాడు, ఆ తర్వాత హసన్ బంతితో అద్భుతంగా రాణించాడు. హసన్ తన తొలి ఐదు వికెట్లు పడగొట్టాడు, 5-30 తో ముగించాడు, ఆతిథ్య జట్టు పేలవంగా ఆరంభించింది, ఓపెనర్లు సైమ్ అయూబ్ డకౌట్ గా, ఫఖర్ జమాన్ (ఒకటి) తొలి రెండు ఓవర్లలోనే వికెట్లు కోల్పోవడంతో వారు ప్రారంభంలోనే 5-2తో వెనుకబడ్డారు. ఆల్ రౌండర్ షాదాబ్ ఖాన్ 25 బంతుల్లో 48 పరుగులు చేసి పాకిస్తాన్ చివరి ఐదు ఓవర్లలో 58 పరుగులు జోడించడంలో సహాయపడ్డాడు, బంగ్లాదేశ్ విజయం కోసం మొత్తం 202 పరుగులు నిర్దేశించింది. ఇక లక్ష్య సాధనలో తంజిద్ హస్సాన్ భారీ సిక్స్‌తో బంగ్లాదేశ్ ఖాతాను తెరిచినప్పటికీ, అలీ బౌలింగ్‌లో అలీ బౌలింగ్‌లో అలీ ఔట్ అయ్యాడు. బంగ్లాదేశ్ తరఫున లిట్టన్ దాస్ 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు మరియు జాకర్ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు, కానీ పాకిస్తాన్ సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లకుండా ఆపడానికి అదిసరిపోలేదు. మిగిలినబ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి విఫలం చెందడంతో 19.2 ఓవర్లకు 164 పరుగులకే ఆలౌట్ అయ్యారు.

# సన్‌రైజర్స్ ప్రక్షాళన

### టీమ్ నుండి ఐదుగురు ఔట్.. ఫ్లాప్ అయిన ప్లేయర్లకు ఉద్వాసన



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, సీజను 18పై ఎన్నో ఆశలతో అడుగుపెట్టిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. 6 విజయాలు, 7 ఓటములతో పాయింట్ల పట్టికలో 6వ స్థానంలో నిలిచింది. దీంతో జట్టును ప్రక్షాళన చేయాలని సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం నిర్ణయించింది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అటువంటి వారిలో మొహమ్మద్ షమీ ఒకడు. ఐపీఎల్ 2025 వేలంలో షమీని హైదరాబాద్ రూ.10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో ఈ సీజన్‌లో పేలవమైన ప్రదర్శన చేసి ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా రాయల్ ఛాలెంజర్స్ అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. అలాగే ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను రూ.2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. ఈ సీజనులో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. ఇక నితీష్ కుమార్‌ను హైదరాబాద్ రూ.8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఈ సారి రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఇక వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను సన్‌రైజర్స్ రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, ఈ సీజన్‌లో అతని ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది. కాగా బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను ఈ ఐపీఎల్ 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉనట్లు తెలుస్తోంది.



# క్వార్టర్ ఫైనల్స్‌కు సాత్విక్ జోడీ

### సింధు, ప్రణయ్, ట్రీసా-గాయత్రి నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ అయిన సింగపూర్ ఓపెన్-2025, పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. దక్షిణ కొరియాలోని గుమిలో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండోనేషియాకు చెందిన సబర్ కార్యమాన్ గుటామా-ముహమ్మద్ రెజా పహ్లేవి ఇస్ఫహానీ జోడీని సాత్విక్, చిరాగ్ ద్వయం ఓడించింది. పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్‌ఎస్ ప్రణయ్‌కు అపజయం ఎదురైంది. ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్ చేతిలో అతడు ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్ విభాగంలో పివి సింధు చైనాకు చెందిన చెన్ యు ఫీపై ఓడిపోయింది. కాగా మహిళల డబుల్స్ జట్టు ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో చైనాకు చెందిన జియా యిఫాన్, జాంగ్ షుక్సియన్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మాన్, త్సే యింగ్ సూట్ చేతిలో ఓడిపోయారు. మహిళల డబుల్స్‌లో అమృత ప్రముతేష్-సోనాలిసింగ్ 21-23,7-21 స్కోరుతో ఆస్ట్రేలియాకు చెందిన గ్రోన్యా సోమర్‌విల్లే, ఏంజెలాయు చేతిలో ఓడిపోయారు.

## వాణిజ్యం

# టాటా కెమికల్స్ చైర్మన్‌గా 'ఎస్ పద్మనాభన్'

**ముంబై, మే 29:** దిగ్గజ వ్యాపార సంస్థ టాటా గ్రూప్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. టాటా సన్స్ చైర్మన్ 'ఎన్ చంద్రశేఖరన్' టాటా కెమికల్స్ డైరెక్టర్ అండ్ చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని ఎక్ఛేంజ్ ఫైలింగ్స్‌లో కంపెనీ వెల్లడించింది. నా ప్రస్తుత భవిష్యత్తు నిబద్ధతలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, నేను బోర్డు నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాను. టాటా కెమికల్స్ బోర్డుకు అధ్యక్షత వహించడం గౌరవంగా ఉంది. అంతేకాకుండా నా పదవీకాలంలో నాకు మద్దతు, సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అంటూ టాటా సన్స్ చైర్మన్ కంపెనీ డైరెక్టర్ల బోర్డును ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ చంద్రశేఖరన్ పదవి నుంచి వైదొలిగిన తర్వాత, 2025 మే 30 నుంచి 'ఎస్.పద్మనాభన్' కొత్త చైర్మన్ బాధ్యతలను తీసుకుంటున్నట్లు కంపెనీ వెల్లడించింది. తమిళనాడులోని నామక్కల్‌లోని మోహనూర్‌లోని ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఎన్ చంద్రశేఖరన్, ప్రభుత్వ పాఠశాలలో



ప్రాథమిక విద్యను పూర్తి చేసి, తర్వాత కోయంబత్తూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ సైన్సెస్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత తిరుచిరాపల్లిలోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ డిగ్రీని పూర్తిచేశారు. టాటాగ్రూప్‌తో ఆయన ప్రయాణం 1987లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ఇంటర్న్‌గా చేరడంతో ప్రారంభమైంది. సెప్టెంబర్ 2007లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్థాయికి త్వరగా ఎదిగారు. అక్టోబరు 2009లో, కేవలం 46 సంవత్సరాల వయసులో టిసిఎస్ సిఇఒగా నియమితులయ్యారు.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు



కాసేపు లాభ నష్టాల మధ్య చలించాయి. ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో తిరిగి పుంజుకున్నా యి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 320 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,800 పైన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,591.03 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,312.32) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,106.98 81,816.89 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 320 పాయింట్ల లాభంతో 81,633 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,892.60 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 81 పాయింట్ల లాభంతో 24,833.60 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు 85.50 వద్ద ముగిసింది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, ఎంఅండ్ఎం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయిం ట్స్, టీసీఎస్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.84 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,282 డాలర్ల వద్ద కొనసాగింది.

# మైక్రోసాఫ్ట్, యోటా టైఅప్



**న్యూఢిల్లీ, మే 29:** భారత్‌లో కృత్రిమ మేథని మరింతగా వినియోగంలోకి తెచ్చే దిశగా మైక్రోసాఫ్ట్, యోటా డేటా సర్వీ సెస్ చేతులు కలిపాయి. ఈ ఒప్పందం ప్రకారం యోటా ఎఐ క్లౌడ్ ప్లాట్‌ఫాం అయిన శక్తి క్లౌడ్‌లో మైక్రోసాఫ్ట్ తమ అజూర్ ఎఐ సర్వీసు లను అందుబాటులోకి తెస్తుంది. దీంతో డెవలపర్లు, స్టార్టప్‌లు, కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇండియాఎఐ మిషన్‌లో భాగమైన సంస్థలకు అధునాతన సేవలు అందుబాటులోకి వస్తాయి. దేశీయంగా కృత్రిమ మేథ సామర్థ్యాలను పెంపొం దించడం, నవకల్పనలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలను పటిష్ట పర్చడం ద్వారా ఇండియాఎఐ మిషన్ లక్ష్యాల సాధనకు కూడా మైక్రోసాఫ్ట్-యోటా భాగస్వామ్యం తోడ్పడనుంది. ఇండియాఎఐ మిషన్ అనేది దేశంలోని కృత్రిమ మేధ వ్యవస్థ ను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ చొరవ. ఎఐ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిం చడం, స్వదేశీ ఎఐమోడళ్లను అభివృద్ధిచేయడం, పటిష్టమైన ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సృష్టించడం ఈ మిషన్ లక్ష్యం. దేశీయ ఎఐ మోడల్స్‌ను రూపొందించడానికి సంబంధించి 2025 మే నాటికి ఇండియాఎఐ మిషన్‌కు 500పైగా ప్రతిపాదనలు వచ్చాయి.

# ఐఫోన్ల ఎగుమతుల్లో భారత్ రికార్డ్

**ముంబై, మే 29:** ఐఫోన్ ఎగుమతుల్లో భారతదేశం చైనాను అధిగమించింది. ముఖ్యంగా అమెరికాలో భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఐఫోన్ ప్రొడెక్ట్స్‌కు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని నివేదికల్లో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలో ఐఫోన్ ప్రొడెక్ట్స్ ఎగుమతులు సంవత్సరానికి 76 శాతం వృద్ధిని సాధించాయి. ఈ అభివృద్ధికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఉత్పత్తులపై విధించిన 30 శాతం పరస్పర సుంకం కారణమని నిపుణులు స్పష్టం చేస్తుంది. ట్రంప్ నిర్ణయంతో భారతదేశం నుంచి అమెరికన్ మార్కెట్‌కు ఐఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. భారతదేశం ఏప్రిల్‌లో దాదాపు 3 మిలియన్ ఐఫోన్‌లను (లేదా 30 లక్షల యూనిట్లు) అమెరికాకు ఎగుమతి చేసింది



అయితే చైనా నుంచి ఈ షిప్‌మెంట్‌లు కేవలం 9,00,000 యూనిట్లు మాత్రమే ఉన్నాయి. 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా ఎక్స్‌పోర్ట్ చెయిన్‌లో ఏర్పడిన అంతరాయాల దృష్ట్యా ఆపిల్ చైనా బయటి దేశాల్లో తయారీ కార్యకలాపాలను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న భారత్ దేశంలో ఐఫోన్ ఉత్పత్తుల తయారీకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో చైనా తర్వాత ఐఫోన్ ఉత్పత్తికి దేశాన్ని రెండవ అతిపెద్ద కేంద్రంగా నిలిపింది. అలాగే ఏప్రిల్ 2 నుంచి అమెరికాలో చైనా నుంచి ఐఫోన్‌లపై అమలు చేసిన 30 శాతం సుంకం భారతదేశంతో పాటు ఇతర దేశాల నుండి దిగుమతులపై మరింత అనుకూలమైన 10 శాతం సుంకానికి భిన్నంగా ఉంటుందని నిపునులు చెబుతున్నారు. జూన్ త్రైమాసికం నుంచి భారతదేశంలో తయారైన ఐఫోన్‌లు యూఎస్ మార్కెట్లో అందుబాటులో ఉంటాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల ధ్రువీకరించారు. అయితే ఆశాజనకమైన వృద్ధి ఉన్నప్పటికీ ప్రస్తుత పెరుగుదల స్వల్పకాలికం కావచ్చని పరిశోధన సంస్థలు హెచ్చరిస్తున్నాయి. యూఎస్ ఐఫోన్‌ల డిమాండ్ ప్రతి త్రైమాసికంలో 20 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. కానీ భారతదేశం 2026 వరకు ఈ లక్ష్యాన్ని చేరుకోకపోవచ్చని చెబుతున్నారు. ఆపిల్ భారతదేశంలో దాని తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి కృషి చేస్తుండగా ఉత్పత్తి ఎంత పెరగవచ్చనే దానిపై పలు పరిమితులు ఉండడం గమనార్హం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps